


www.voodayam.com

Estd :1999

# వుదయం

శుక్రవారం, నవంబర్ 21 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 272 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal






## తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం

### వేద ఆశీర్వచనం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేత



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల తిరుపతి తిరుమల పర్యటన సందర్భంగా గురువారం పద్మావతి అమ్మవారి దర్శనం నిమిత్తం సాయంత్రం 4 గంటల 20 నిమిషాలకు తిరుచానూరు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింగల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, సీవీఎస్ ఓ కె.వి.మురలీకృష్ణ, జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్, టిటిడి జెఈఓ వి.వీరబ్రహ్మం, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అడిషనల్ ఎస్ పి రవి మనోహరాచారి, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ తదితరులు భారత రాష్ట్రపతికి స్వాగతం పలికి పలికారు. ఆలయం వద్ద భారత రాష్ట్రపతికి ఆలయం వద్ద వేద పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. పద్మావతి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆలయ మర్యాదలతో రాష్ట్రపతికి వేద ఆశీర్వచనాలు పలికి, తీర్థ ప్రసాదాలు అందించారు. దర్శనానంతరం రాష్ట్రపతి సా.5.25 గం.లకు తిరుమల బయల్దేరి వెళ్లారు. - తిరుపతి/ తిరుచానూరు, వుదయంప్రతినిధి



### ఆధునిక సాంకేతికతతో

## ప్రజా భవిష్యత్‌కు బాటలు వేద్దాం

### ప్రజల విశ్వాసానికి సంరక్షకులుగా కలిసి పనిచేద్దాం

- రాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా
- కాగ్ విశ్వసనీయతను కొనసాగిద్దాం
- ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) శాంతి ప్రియ
- ఘనంగా 5 వ ఆడిట్ దివస్ వేడుకలు ప్రారంభం
- నవంబర్ 20 నుంచి 28 వరకు వేడుకల నిర్వహణ

**విజయవాడ, (వుదయం ప్రతినిధి) :**

ఆధునిక సాంకేతికతతో వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ భవిష్యత్ కు బాటలు వేసేలా మానవవనరులను తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) శాంతి ప్రియ తెలిపారు. గురువారం స్థానిక స్టాలిన్ బిల్డింగ్ 8వ అంతస్తు లోని మల్టీపర్పస్ హాల్ లో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ చేతుల మీదుగా 5 వ ఆడిట్ దివస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ అండ్ ఈ) ఎస్. శాంతి ప్రియ మాట్లాడుతూ అధునాతన సాంకేతికతలైన ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి సేవలను పరిపాలనలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నా రు. ప్రజా విశ్వాసానికి సంరక్షకులుగా ప్రజా వనరులను సక్రమంగా వినియోగిస్తూ పనిచేయాలన్నా రు. సమాజంలో సమున్నత మార్పులకు నాయక త్వం వహించడం, విలువలు పునరుద్ఘాటించడం, విశ్వాసం, ఆవిష్కరణ, సుస్థిరత, జవాబుదారీతనం లక్ష్యంగా పనిచేయాలన్నారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు ప్రారంభించిన తర్వాత పరిపాలన, పారదర్శకత, జవాబుదారీతనంలో కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్) పాత్రను, చేస్తున్న కృషిని వివరించారు. కాగ్ ఆధ్వర్యంలోని ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ డిపార్ట్ మెంట్ ప్రధానమైన ఆడిట్ బాధ్యతతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అకౌంట్స్, ఎన్ టైటిల్ మెంట్స్ విధులను సమర్ధవంగా నిర్వహిస్తోందన్నారు. ఆడిట్ వ్యవస్థ స్వతంత్రతను, విశ్వసనీయతను, అత్యున్నత ప్రమాణాలను కాపాడటంలో అధికారులు, సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి మార్గదర్శకంగా సమిష్టి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. రాజ్యాంగపరమైన విశ్వాసాన్ని నిలబెట్టడంలో అధికారులు, ఉద్యోగుల సమిష్టి కృషి అవసరమని సూచించారు. పనిలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, వినూత్న ఆడిట్ పద్ధతులను అవలంబిస్తూ ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుంటూ కాగ్ నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా సాధించాలని ఉద్యోగులకు ఉద్బోధించారు. క్షుణ్ణమైన ఆడిటింగ్ ద్వారా ప్రజా ధనం సమర్థవంతంగా వినియోగించబడుతుందన్న విషయాన్ని ప్రజలకు, శాసనసభకు, కార్యనిర్వాహక వర్గాలకు వివరించాల్సిన అవసరాన్ని తెలిపారు.

డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఏఎంజీ-3) సుష్మా మాట్లాడుతూ భారత కంప్ట్రోలర్ మరియు ఆడిట్ జనరల్ నాయకత్వంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలు వ్యవస్థ నిర్మాణంలో గణనీయమైన పాత్ర పోషించనున్నాయని తెలిపారు. తమది చారిత్రాత్మకమైన సంస్థగా అభివర్ణించారు. 5 వ ఆడిట్ దివస్ వేడుకల్లో భాగంగా క్విజ్ పోటీలు, ఆర్ అండ్ ఐ వర్క్ షాప్, డ్రాయింగ్ పోటీలు, ఎయిమ్స్ ద్వారా వైద్య ఆరోగ్యంపై చర్చ, స్వయం ఆర్థిక వృద్ధిపై చర్చలు, ఆడిట్ మరియు అకౌంట్స్ వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆడిట్ దివస్ వేడుకలు విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) ఆర్.శ్యామ్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (అడ్మిన్) వి. లలిత్ కుమార్, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశాల్, నాబార్డ్ జీఎం మహేష్ సింగ్, ఆర్బీఐ డీజీఎం అనంతీ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్స్ విజయవాడ డైరెక్టర్ రమేష్ శ్రీకొండా తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరును అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

### దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఆత్మకూరు, (వుదయం ప్రతినిధి):**

అధునాతన హంగులతో నిర్మించనున్న మినీ బైపాస్ రోడ్ పనులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్వయంగా పరిశీలించారు.ఆత్మకూరు కు పూర్వ వైభవం కోసం, యువత కలలను సాకారం చేసే దిశగా నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం రామనారాయణరెడ్డి మున్సిపల్ డ్రింకింగ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై విజ్ఞప్తులను స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారాంత ప్రజా అభ్యర్ధనల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించి, వారికి సంబంధించిన సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో. ఆత్మకూరు ఇన్చార్జి తాళ్ల గిరి నాయుడు, ఆర్డిఓ బీ పావని, నియోజకవర్గ అధికారులు నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అన్న అడిగితే.. 3 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశా

### జగనే.. నన్నే దూరం పెట్టాడు




- ఇంత చేసినా.. నన్ను గుర్తించలేదు
- ప్రశ్నిస్తే.. సోషల్ మీడియాలో ట్రోల్స్
- ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ, (వుదయం ప్రతినిధి) :**

వైసిపి అధినేత జగన్ సోదరి, ప్రస్తుతం ఏపీసీసీ అధ్యక్షురాలిగా ఉన్న వైఎస్ షర్మిల.. మరోసారి తన అన్నను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.తాను జగన్‌కు దూరం కాలేదని.. జగనే తనను, తన తల్లిని కూడా దూరం పెట్టాడని ఆమె అన్నారు. ''ఎవరు చెప్పారు.. జగన్‌కు నేను దూరంగా ఉన్నానని?'' అని ఆమె ప్రశ్నించారు. అంతేకాదు..''జగన్ ఎప్పుడు అడిగినా.. నేను రాజకీయంగానే కాదు.. కుటుంబ పరంగా కూడా అండగా ఉన్నా.'' అని తెలిపారు. కానీ, ఆయనే రాజకీయంగా తనను దూరం పెట్టారని అన్నారు. ఆస్తుల వివాదాల సృష్టి కూడా ఆయన దేనని చెప్పారు.

తాజాగా విజయవాడలో మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్‌పై స్పందించారు. అన్నగా జగన్ అంటే ఇప్పటికీ అభిమానమేనని చెప్పారు. ఆయన అడిగిన వెంటనే 3 వేల కిలోమీటర్ల దూరాన్ని కూడా అలవోకగా పాదయాత్ర చేశానని చెప్పారు. ఈ క్రమంలోనే పార్టీ నిలబడిందన్న విషయం ప్రత్యేకంగా చెప్పాలా? అని ఎదురు ప్రశ్నించారు. ఇంత చేసినా.. తనను ఆయనే గుర్తించలేదన్నారు. తాను స్వయంగా జగన్‌ను వదిలేయలేదని.. జగనే తనను వదిలేశారని.. బంధాన్నికూడా బద్నాం చేశాడని అన్నా రు. దీంతో తన దారి తాను చూసుకున్నానని షర్మిల తెలిపారు.''నేను పార్టీ పెట్టుకున్నా. నీకు (జగన్) ఇబ్బంది లేదు. అయినా.. పార్టీని కూడా వేధించేలా వార్తలు రాయించారు. ఇది తగునా? అని అన్నందుకు సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు. బీఆర్ఎస్‌తో కలిసి.. నన్ను అరెస్టు చేయించారు.'' అని ఆనాటి సంగతులను షర్మిల గుర్తు చేసుకున్నారు. అన్నగా తన పాత్రను జగన్ మరిచిపోయినా.. సోదరిగా తాను మాత్రం ఎప్పుడూ జగన్‌కు అండగా ఉన్నానని చెప్పారు. విశ్వాసం అనేది ఎవరో ఇస్తే వచ్చేది కాదన్న షర్మిల.. అది మనసులో ఉండాలన్నారు. కానీ, అది లేదు కాబట్టే.. నా దారి నేను చూసుకున్నానని వెల్లడించారు.''జగన్ జైల్లో ఉన్నప్పుడు.. ఎలాంటి పరిస్థితి ఉందో తెలుసు కదా?. అప్పట్లో వైసీపీ నాయకులు బయటకు వచ్చే పరిస్థితి లేదు. అయినా.. నేను కాలికి బలపం కట్టుకుని పాదయాత్ర చేశా? నిజంగా నాకు అంత స్టామినా ఉంటుందని అనుకోలేదు. కానీ, అన్నగా ఆయనకు అండగా ఉండాలని భావించినప్పుడు.. నన్ను నేను మలుచుకున్నా. '' అని షర్మిల వివరించారు. ఇక, ఆస్తుల వివాదం కూడా తాను సృష్టించిందని ప్రచారం చేశారని.. కానీ, దీనిలోనూ వాస్తవం లేదని.. ఇంతకన్నా ఏమీ చెప్పలేనని షర్మిల వ్యాఖ్యానించారు.







## జాప్ నూతన అధ్యక్షుడిగా కె.నరసింహారావు

### పశ్చిమగోదావరి జిల్లా జాప్ నూతన కార్యవర్గం ఎన్నిక

**భీమవరం, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి):**

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) పశ్చిమగోదావరి జిల్లా కమిటీని సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ కె.నరసింహారావు ఎన్నికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా జాప్ గౌరవాధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ ముత్యాల పవన్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అట్లూరి సంజయ్ కుమార్, వీవీ ఎల్ నాగరాజు, డి సాయిరామరాజు, జనరల్ సెక్రటరీగా ఆర్ అయ్యప రాజు, జాయింట్ సెక్రటరీలుగా కే రాము, ఎన్.శ్రీనివాసరావు, కోశాధికారిగా ఎం సాయి సుస్మిత, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పి వి ఎల్ ఎం పవన్ కుమార్, పిఎస్ మహీధర్, లు మరో ముగ్గురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గమంతా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘపటిష్టతకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, క్షేత్రస్థాయిలో విలేకరులు పడే ఇబ్బందులు తొలగించడానికి కృషి చేస్తామని, తెలిపారు. అనంతరం సభ్యుల హర్షాతి రేఖాల మధ్య కేకు కట్ చేసి ఒకరికి ఒకరు అభినందనలు తెలియజేశారు. తమ ఎన్నికకు ఆమోదం తెలిపిన, సహకరించిన జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కి, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమాస్తుల కేసు.. సీబీఐ కోర్టులో విచారణకు హాజరైన జగన్

### ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు ఆదేశం

### విచారణ అనంతరం లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయిన మాజీ సీఎం

**హైదరాబాద్ (వుదయం ప్రతినిధి):**

అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు.

ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.



### వివేకా కుమార్తెను పలకరించని జగన్

మాజీ మంత్రి వివేకా కుమార్తె సునీతను వైకాపా అధ్యక్షుడు జగన్ పలకరించలేదు. వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగించే పిటిషన్‌పై వాదనల నేపథ్యంలో నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు సునీత వచ్చారు. అయితే అదే సమయంలో అక్రమాస్తుల కేసు విచారణకు జగన్ కూడా అక్కడికి చేరుకున్నా కోర్టులో సునీతను చూసినా ఆయన పలకరించకుండా వెళ్లిపోయారు. ఒకే కుటుంబానికి చెందిన బాధితులు నిందితులు ఒకేసారి కోర్టుకు హాజరుకావడం గమనార్హం.

## ఎస్ జి ఎఫ్ క్రీడలలో ప్రతిభ కనబరిచిన శ్రీ వైష్ణవి పాఠశాల విద్యార్థులు

♦ అభినందించిన పాఠశాల యాజమాన్యం.



పోరుమామిళ్ల, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): కడప జిల్లా పోరుమామిళ్లలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన వెంకటేష్ ప్రథమ స్థానంలో, సాయి నరసింహ ద్వితీయ స్థానంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో భాగంగా నిర్వహించిన అండర్ - 17 విభాగంలో డిస్కస్ త్రో లలో ప్రథమ,ద్వితీయ స్థానంలో నిలిచారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు తమ విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణం అని పాఠశాల కరెస్పాండెంట్ డా.ఆర్ .వి.రామకృష్ణ తెలిపారు. విద్యార్థులు తరగతి గదిలో మాత్రమే కాకుండా క్రీడారంగంలో కూడా తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు యాజమాన్యం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మరియు స్కూల్ ఇంచార్జ్ కేశవరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలలో కూడా మరింత ఉత్సాహంతో తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.

## మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం సన్నిధి లో తెదేపా కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డ



కర్నూలు నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) :అమావాస్య పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పాలకుర్తి తిక్కారెడ్డి మంత్రాలయం లో వెలసిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో అమావాస్య పర్వదినం సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.వారికి ఆలయ పూజారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం అందజేసి శాలువా పూలమాలతో సన్మానించి ఆశీర్వదించారు అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి అందరు బాగుండాలి అని ఆ భగవంతుని కృప ఎల్లప్పుడు అందరికీ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పన్నాగ వెంకటేశప్ప స్వామి, మాధవరం అమర్నాథ్ రెడ్డి, మాధవరం క్రిష్ణా మోహన్ రెడ్డి, కోసిగి నాడిగేని తాయన్న,నాడిగేని మహాదేవ, మహేష్, వట్టేప్ప నరసింహులు, రామకృష్ణ, హనుమంతు,సంకప్ప, యోబు, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య ప్రైవేటీకరణను సంతకాలతో వ్యతిరేకించాలి



ప్రొద్దుటూరు, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి) వైద్య విద్య ప్రైవేటీకరణను సంతకాలతో వ్యతిరేకించాలని మాజీ ఎమ్మెల్యే, వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పట్టణంలోని న్యూ బస్టాండ్ ఎదురుగా ఉన్న వస్త్రభారతి, న్యూ వస్త్రభారతి క్లాత్ మార్కెట్లలో మరియు పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వివేకానంద క్లాత్ మార్కెట్లలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యంలో మహిళా బోధకురాలు

-నియామకం కోసం వాక్-ఇన్ ఇంటర్వ్యూ

వై. వి. యూ.... పెండ్లిమర్రి, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): యోగి వేమన యూనివర్సిటీ కళాశాల లలిత కళల విభాగంలో కూచిపూడి నృత్యంలో మహిళా బోధకురాలు నియామకం కోసం ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రధానాచార్యులు ప్రొ టి.శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు డిప్లొమా ఇన్ కూచిపూడి డ్యాన్స్/ పి.జి. ఇన్ కూచిపూడి డ్యాన్స్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థుల బయో-డేటా, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు అలానే సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీల సెట్‌తో నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఇంటర్వ్యూలు విశ్వవిద్యాలయం లోని నూతన పరిపాలనా భవనంలో ఉన్న ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ లో ఉంటాయన్నారు. వివరాల కోసం www.yvu.edu.in ని సందర్శించాలని సూచించారు....

## రైతు హాయ్ అంటే చాలు.. ధాన్యం కొనుగోలు చకచకా

♦ రైతన్నలు ధాన్యం విక్రయించుకొనేందుకు వాట్సాప్ సేవలు
♦ 73373-59375 నెంబర్ తో ఇక సేవలు
♦ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి నవంబర్20 (వుదయం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. 73373-59375 నెంబర్ ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులుహాయ్ నెంబర్ కు హాయ్ అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్ తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శ్రీ నాదెండ్ల మనోహర్ తెలియచేశారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత...హాయ్ రైతు పేరును ధృవీకరించాల్సి ఉంటుంది. అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుంది. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి మూడు ఆప్షన్లు ఇస్తారు. దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలి. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారు అన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుంది. అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్ తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే రీతిలో ఇవ్వడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు రైతులు వేచి ఉండటం... ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని కొనుగోలు కేంద్రాల వద్ద బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ ఈ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలో ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ చేస్తోంది మా కూటమి ప్రభుత్వం. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. వారి ఇబ్బందులను గ్రహించి సాంకేతికత వినియోగించి ధాన్యం కొనుగోలు సరళతరం చేశామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ కింద ఈ సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

♦ పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి



పులివెందుల, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): పులివెందుల టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు. ప్రజల నమ్మకానికి నిలబడటం, వారికి అందుబాటులో ఉండి వేగంగా స్పందించడం ప్రజాప్రతినిధిగా నా కర్తవ్యమని భావిస్తూ, ప్రతి పిటిషన్‌ను అత్యంత బాధ్యతతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నమని బిటెక్ రవి తెలిపారు.

## వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ ప్రతిభ

-కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం



వేంపల్లె, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక శ్రీ ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. దీంతో కరెస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో మహమ్మద్ ఇంతియాజ్, వెంకట ఉష, వెంకట లోహిత, పాఠశాల స్థాయిలో గీతిక, హర్షిత, కౌశిక, దివిజ, నీరజ్ కుమార్ రెడ్డి లు ప్రతిభ కనబరిచారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జ్ఞాపిక, ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రానించినప్పుడే భవిష్యత్ కి పునాది వేసినట్లేనని కరస్పాండెంట్ అభిప్రాయపడ్డారు.

## పార్ధివ దేహాలకు నివాళు లర్పించిన టిడిపి నేత రితేష్ రెడ్డి



పోరుమామిళ్ల, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని మహబూబ్ నగర్ కు చెందిన షేక్ పీరావలి అలాగే మండలంలోని అక్కల్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన దాసరి పల్లె సామెలు, మరియు తోకల పల్లె గ్రామానికి చెందిన ఘట్టమనేని వెంకటయ్య లు అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. మరణ వార్త విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు యువనేత రితేష్ కుమార్ రెడ్డి వారి పార్థివదేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వేధిస్తున్న నీటి సమస్య పట్టించుకోని అధికారులు



పులివెందుల, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రాఘవేంద్ర స్వామి గుడి సమీపంలోని కాలనీలో నీరు సక్రమంగా సరఫరా కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గత 20 రోజులుగా నీరు సక్రమంగా సరఫరా కాలేదని, నీ రు ఎప్పుడు విడుదల చేస్తారో తెలియడం లేదన్నారు. నీటి కోసం పనులు మానుకోవాల్సి వస్తోందన్నారు. మూడు నాలుగు రోజులకు ఒకసారి అర్ధరాత్రి వేలల్లో నీరు సరఫరా చేసినా సక్రమంగా నీరు అందడం లేదన్నారు. నీటి కోసం రాత్రులు మేలుకోవాల్సి వస్తుందని, అయినా నీరు అందడం లేదన్నారు. ఈ విషయాన్ని మా వార్డు కౌన్సిలర్ కు, నీటిని సరఫరా చేసే సిబ్బందికి తెలిపినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మా కాలనీకి నీరు సక్రమంగా అందేలా చూడాలన్నారు.

## నేడు పారిశుద్ధ్యం పై ప్రత్యేక కార్యక్రమం

– ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



పోరుమామిళ్ల, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీలో శుక్రవారం పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ విషయమై మండల పరిషత్ సభా భవనంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగసముద్రం పంచాయతీని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి ఎంపిక చేసామని శుక్రవారం ఈ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. పంచాయతీని ఏడు జోన్లుగా విభజించి వాటి పర్యవేక్షణకు సిబ్బందిని నియమించామన్నారు. వీరంతా ఉదయం 5.30 గంటల నుంచి పారిశుధ్య కార్యక్రమం చేపడతారన్నారు. 9 గంటలకు కార్యక్రమం ముగిసిన పిదప శ్రీ శక్తి భవన్లో ప్లాస్టిక్ వ్యర్థాల వివరణ ప్రత్యామ్నాయల వాడకంపై శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన హరిత రాయబారులు, గ్రీన్ గార్డ్స్ శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలన్నారు. శిక్షణ అనంతరం వారు తమ అవగాహన చేసుకునే అంశాలపై పరీక్ష సైతం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి అందరూ తప్పక హాజరుకావాలని ఆయన సూచించారు.

## విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి

♦ కూటమి ప్రభుత్వం నీ విషయంపై పునర్ర ఆలోచించాలి..
♦ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ డిమాండ్



గోపవరం, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి పూర్తిగా వెసులుబాటు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బద్వేలు లోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి టెట్ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలన్నారు. దీని కోసం సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు ప్రకటించిందని, అయితే ఇంతవరకు రివ్యూ పిటిషన్ వేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వెంటనే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంతో కూడా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తగిన విద్యార్హతలతో డిఎస్సీ పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా ఎంపికై దశాబ్దాల తరబడి ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తున్న వారిని ఇప్పుడు మరలా టెట్ పరీక్ష రాయాలనడం సరికాదని ఆయన పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టంలో మార్పులు తెస్తూ అవసరమైతే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్ట సవరణ చేయాలన్నారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యుటిఎఫ్ పోరాట కార్యక్రమాల్ని చేపడుతున్నదన్నారు. ఇందులో భాగంగా ఈనెల 20 నుంచి 27 తేదీ మధ్యలో లోక్ సభ, రాజ్యసభ సభ్యులకు చట్ట సవరణ చేసేలా ప్రయత్నించాలని కోరుతూ వినతి పత్రాలు అందిస్తున్నామన్నారు. డిసెంబరులో డివిజన్, జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాల్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఇప్పటికే యుటిఎఫ్ భాగస్వామ్యంగా ఉన్న అఖిలభారత సంస్థ అయిన ఎస్టీఎఫ్ఐ ద్వారా రివ్యూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పిటిషన్లు వేశాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్లు వేసి లక్షలాదిమంది ఉపాధ్యాయులు ఆందోళన చెందకుండా టెట్ మినహాయింపు పొందేలా చూడాలని కోరారు. జనవరి 29న టెట్ తో పాటు పలు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరదాసరి క్రిస్టఫర్, ఎస్.ఎం.డి.గౌస్ పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన బడే గౌతమ్



అవనిగడ్డ నవంబర్20 (వుదయం ప్రతినిధి):అవనిగడ్డ నియోజకవర్గ వైస్సార్సీపీ యువనాయకుడు బడే గౌతమ్ తాడేపల్లిలోని వైస్సార్సీపీ పార్టీ ఆఫీస్‌లో మాజీ ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, మొంథా తుపాను వల్ల సంభవించిన పంట నష్టం గురించి ఆయనకు వివరించారు. తుఫాను వలన దివిసీమ రైతులు భారీ నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కాలంలో ప్రభుత్వమే స్వయంగా రైతుల పొలాలకు ఇన్సూరెన్స్ ప్రీమియంలు చెల్లించిందని, అందువల్ల పంటలు నష్టపోయినప్పుడు వారికి భరోసా లభించిందని జగన్ కి వివరించారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇన్సూరెన్స్‌లు కట్టకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి నష్టపరిహారం అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు. స్థానిక శాసనసభ్యులు సభలు, సమావేశాలకు పరిమితమయ్యారని పరిపాలన పట్టించుకోవడం లేదన్నారు.అనంతరం బడే గౌతమ్ సజ్జల రామకృష్ణ రెడ్డిని కలసి అవనిగడ్డ నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు, స్థానిక సమస్యలపై వివరించగా, పార్టీని బలోపేతం చేయడంలో మరింత చురుకుగా పాల్గొనంది అని సజ్జల రామకృష్ణ రెడ్డి గౌతమ్ కి సూచించినట్లు తెలిపారు.

## ఈనెల 30లోగా గృహ నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకోండి

-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రకటన




చీరాల నవంబర్ 20 ( వుదయం పత్రిక ప్రతినిధి): నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలాలకు చెందిన ప్రజలు ఈ నెల 30వ తేదీ లోపు నూతన గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య తెలియజేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గురువారం ఒక ప్రకటన జారీ చేసింది. గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ మీ గ్రామం నందు సర్వే నిర్వహించుచున్నారు. పక్కా గృహము లేని ప్రతి ఒక్కరూ ఈ సర్వేలో తమ వివరములు నమోదు చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ సర్వే గడువు నవంబర్ 30 తారీకుతో ముగియచున్నది, కనుక ప్రజలు ఈ విషయాన్ని గమనించవలెను. ఈ విషయమై ప్రజలకు తగు సహాయ సహకారములు , ఇతర సంప్రదింపులు కొరకు గృహ నిర్మాణ సంస్థ ఏఈ వేటపాలెం మరియు చీరాల వారిని సంప్రదించవలెనని తెలియజేశారు. వేటపాలెం ఏ ఈ శ్రీనివాసరావు 7093930877 చీరాల మండల ఏఈ సుబ్బారావు 7093930876 ఫోన్ నంబర్లకు సంప్రదించవలసిందిగా ఆ ప్రకటనలో కోరడమైనది.

# వైయస్ జగన్ కు హైదరాబాదులో ఆహ్వానం పలికిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, అభిమానులు

### - వెల్కమ్ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న అభిమానులు



ప్రొద్దుటూరు, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు రెండు సంవత్సరాల తర్వాత హైదరాబాద్ కు విచ్చేసిన సందర్భంగా...వారికి బేగంపేట విమానాశ్రయం వద్ద పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలతో కలిసి ఘనంగా స్వాగతం పలికిన వైయస్సార్సిపి బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి బీసీ విభాగం తరపున బైక్ ర్యాలీ నిర్వహించి, వెల్కమ్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ....రమేష్ యాదవ్ తో కలిసి బీసీ నాయకులు జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఇందులో వైఎస్ఆర్సిపి బిసి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నౌడు వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మార్త శ్రీనివాస్, పల్నాడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సిద్దాదపు గాంధీ, పలు జిల్లాల బిసి విభాగ అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి బిసి సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు, వరుణ్ యాదవ్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కలిసి భారీ ఎత్తున బేగంపేట విమానాశ్రయం వద్ద మిన్నంటిన జై జగన్ నినాదాలతో అపూర్వ స్వాగతం పలికారు.

# నాగపుట్టలో పాలుపోసి మొక్కుబడులు చెల్లించుకున్న మంత్రివర్యులు



మోపిదేవి నవంబర్20 (వుదయం ప్రతినిధి): మోపిదేవిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గురువారం దర్శించుకున్నారు. దేవస్థానానికి విచ్చేసిన మంత్రివర్యులను ఆలయ డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు మరియు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రివర్యులు ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడులు చెల్లించుకుని, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి సంబంధించిన విశిష్ట అర్చనలు, వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ డిప్యూటీ కమిషనర్ ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు మంత్రివర్యులను ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను మరియు శ్రీ స్వామి వారి చిత్రవటాన్ని బహుకరించారు.

# కారు మినీఆల్విన్ డీ తప్పిన పెను ప్రమాదం

- ఇరువురికి తీవ్ర గాయాలు..
- రహదారి కి అడ్డంగా ఉన్న కారును తొలగించిన హైవే సిబ్బంది..



గోపవరం, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె సమీపంలో కారు టమోటాలోడితో వెళుతున్న ఆల్ న్ ఢీకొనడంతో పలువురికి గాయాలు అయ్యాయి వీరిలో ఇద్దరిది ఇద్దరికీ తీవ్ర గాయాలయని విశ్వనీయ సమాచారం. వివరాల్లోకెళితే బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె సమీపంలోనూతనంగా ఏర్పాటు చేసిన నేషనల్ హైవే 67 బైపాస్ రోడ్డులో గురువారం మైదుకూరు నుంచి రాజమండ్రి కి వెళుతున్న టమోటా ఆల్విన్ కృష్ణపట్నం నుంచి అనంతపురం వెళుతున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయని ప్రమాదం సమయంలో కారు బెలూన్ ఓపెన్ కావడంతో తప్పిన పెను ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్సలు చేయించారు. ప్రమాద విషయం తెలుసుకున్న ఎన్.హెచ్ హైవే సిబ్బంది ప్రధాని రహదారికి అడ్డముగా ఉన్న కారణం జెసిబి సహాయముతో తొలగించి రాకపోకలకు అంతరాయం కలగకుండా క్లియర్ చేశారు.

# మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ



ఆత్మకూరు నవంబరు 20 వుదయం ప్రతినిధిమాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై. యస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఆత్మకూరు మాజీ శాసన సభ్యులు శ్రీ మేకపాటి విక్రమ్ రెడ్డి గారి సూచనలతో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆత్మకూరు మున్సిపాలిటీ 14వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు.మాజీ జడ్పీటీసీ సభ్యులు.ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు.డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య రాష్ట్ర మున్సిపల్ విభాగం జనరల్ సెక్రటరీ..అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి , యువ నాయకుడు నోటి వినయ్ కుమార్ రెడ్డి , బత్తల మాలకొండయ్య, చిల్లూరు వెంకటేశ్వర్లు, చీర్ల మస్తానయ్య, చిల్లూరు వెంకట రాకేష్, ఈదల ముసలయ్య, %ూజ% సెల్ రాష్ట్ర సెక్రటరీ కొండా వెంకటేశ్వర్లు, ఖాజావలి, పర్వీన్, కల్పన, తోడేటి మణి, తాటిబోయిన సురేష్, చీర్ల శ్రీను, పిన్నిబోయిన మస్తానయ్య, బత్తల మనోజ్, సాజిద్, కప్పల పెంచలయ్య, మందాడి రవీంద్ర, గోగుల మాల్యాద్రి, పార్లపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, రహీమ్, పచ్చిపాల సుబ్రమణ్యం, చెరుకూరు అనీల్, ఆది, హర్ష, మహేష్, తదితరులు.

# ఏపిలగుంటలో కోటి సంతకాల సేకరణ



ఆత్మకూర్ రూరల్ మర్రిపాడు మండలం,నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): మర్రిపాడు మండలం ఏపిలగుంట గ్రామంలో మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో ఏపిలగుంట ఎంపీటీసీ నాయుడు హజరత్ రెడ్డి, సర్పంచ్ భూమన నారాయణరెడ్డి, నాయకులు భూమన శ్రీనివాసులరెడ్డి, భూమన ప్రసాద్ రెడ్డి, రాజుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఒక్కరికి మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ వల్ల జరిగే నష్టాన్ని వివరిస్తూ సంతకాల సేకరణను నిర్వహించారు.

# ప్రజల పట్ల సేవాగుణంతో పనిచేయాలి

### -ఆప్ నేత రహంతుల్లా




వేంపల్లె, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి):సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రజల పట్ల సేవగుణం కలిగి పని చేయాలని ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా కోరారు. గురువారం ఆ పార్టీ సభ్యులతో కలిసి ఆధార్ కార్డు డెమో నోటీస్ బోర్డుపై అతికించారు. ప్రజలు కూడా సంబంధిత సేవలపై గల రుసుం లను మాత్రమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ బయోమెట్రిక్ ఉచితంగా చేయాల్సిన సేవలపై రూ.100-150 లు వసూలు చేయడం సరైంది కాదన్నారు. వీటిపై అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పీరుబాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన చల్లపల్లి ఎస్ఐ




అవనిగడ్డ నవంబర్ 20(వుదయం ప్రతినిధి): చల్లపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కే.వై.దాస్ గురువారం సాయంత్రం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందచేసి సత్కరించారు.

# అభాగ్యుల ఆకలి తీర్చిన పోలీస్ లైన్ యువకులు

### -షేక్ .నూర్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



కమలాపురం, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని పోలీస్ లైన్ లో నివాసముంటున్న షేక్ నూర్ 23వ పుట్టినరోజు సందర్భంగా విందులు వినోదాలకు తన సరదాలను తీర్చుకోవడానికి తన సంపాదన వృధా కాకుండా పుట్టినరోజు నాడు సాటి మనిషి ఆకలి తీర్చాలి అని ఒక మంచి సంకల్పంతో తన స్నేహితులు. ఆది. ప్రభురత్నం.ప్రభుకుమార్. నాని. షేక్ జాఫర్. పందులతో కలిసి తన పుట్టినరోజు నాడు అనాధ అభాగ్యుల ఆకలి తీర్చడం గొప్పవిషయం అలాగే సమాజంలో ప్రతి ఒక్కరు విందులు వినోదాలు వ్యసనాలకు మనసరదాలకు ఖర్చు చేయకుండా ఇబ్బందితో బ్రతికే ఇలాంటి వారికి మన వంతు సహాయ సహకారం అందించగలిగితే ప్రతి ఒక్కరూ బాగుంటారని పోలీసుల యువకులు అన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచడమే నా లక్ష్యం- పులిగడ్డ సర్పంచ్




అవనిగడ్డ నవంబర్20 (వుదయం ప్రతినిధి): పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్.జి.ఎన్.ఆర్.జి.ఈ.యస్ గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పులిగడ్డ సర్పంచి దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే విధంగా చూస్తామని సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ తెలిపారు అంతేకాకుండా పులిగడ్డ గ్రామాన్ని అభివృద్ధి పరిచి ముందంజలో ఉంచాలని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. టెక్నికల్ అసిస్టెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం పనులను గుర్తించి వాటిని గ్రామసభలో చదివి వివరించారు. ఇంకా ఏమైనా పనులు ఉంటే చెప్పాలని కోరారు. మండలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాన్ని ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలని దానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వార్డ్ మెంబర్ మండలి విజయలక్ష్మి, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబు జిల్లా పర్యటన వల్ల ఒరిగిందేమీ లేదు

- సీఎం పర్యటన కాదు....చీకటి దొంగ పర్యటనలా ఉంది
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి




కడప, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): స్థానిక కడప పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కామెంట్స్ చంద్రబాబు జిల్లా పర్యటన వల్ల ఒరిగిందేమీ లేదు అన్నారు.సీఎం పర్యటన కాదు.. చీకటి దొంగ పర్యటనలా ఉంది అన్నారు.కొద్ది మంది వ్యక్తులను సెలక్ట్ చేసుకొని సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నారు.రైతులకు ఏమి చేయబోతున్నాడో చెప్పలేదు. మహానాడు నిర్వహించినా కడప జిల్లాకు ఒక్క పని చేసింది లేదు.15 రోజుల్లో ఉక్కు ఫ్యాక్టరీ పనులను ప్రారంభిస్తామని చెప్పి ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.మాటలు తప్ప చేతుల్లో శూన్యమే.7లక్షల మంది రైతులకు తగ్గించి, కౌలు రైతులకు ఇవ్వకుండా ఎగొట్టి అన్నదాత సుఖీభవ అమలు చేశానని చెప్పుకోవడానికి సిగ్గు ఉండాలి.ఒట్టి మాటలు కట్టి పెట్టి చేసే మేలు ఏమిటో చెప్పు.జిల్లాలో తుఫాన్ కారణంగా నష్టపోతే రైతంగాన్ని ఆదుకున్న పాపాన పోలేదు.వ్యవసాయం దండగా అని చెప్పిన వ్యక్తి చంద్రబాబు.జగన్ హయాంలో రబీ, ఖరీఫ్ సీజన్ లో నష్టపోతే అప్పుడే రైతంగాన్ని ఆదుకోవడం జరిగింది.అన్ని నేనే చేశానని నా వల్లే సాధ్యం అయ్యిందని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు.మట్టి ఇసుక మాఫీయాను, కల్తీ మధ్యాన్ని అరికట్టి ఉంటే గొప్పలు చెప్పినా ప్రజలు నమ్ముతారు. 2014లో కూడా ఇవే చెప్పారు అని చేసిందేమి లేదు ఒరిగిందేమి లేదు అని అన్నారు.చంద్రబాబు జీవితంలో ఒక్క ప్రాజెక్ట్ కట్టిన పాపాన పోలేదు.డబల్ ఇంజెన్ సర్కార్ వల్ల రాష్ట్రానికి మేలు జరిగిందేమి లేదు.ఇవిఎం ల ద్వారా గెలవడం తప్ప.ఆదినారాయణ రెడ్డి చెప్పేదే సోది.పూటకో మాట మాట్లాడే ఆదినారాయణ రెడ్డిని ప్రజలు పట్టించుకోరు.

# పటేల్ స్ఫూర్తితోనే మోదీ పరిపాలన

- ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి
- మై భారత్ ఆధ్వర్యంలో కడపలో ర్యాలీ



కడప, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): భారత ప్రభుత్వం కు చెందిన మై భారత్ కడప ఆధ్వర్యంలో సర్దార్ ఏ 150 పాదయాత్ర గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు విచ్చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితోనే కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు దేశ ఐక్యతను సమగ్రతను సామరస్యాన్ని పెంపొందించేలా పాలన చేస్తున్నారన్నారు పటేల్ చొరవతోనే భారతదేశం ఐకమత్యంగా ఉందన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ నేటి యువతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి ప్రధాత అని కొనియాడారు. భారతదేశం ఐక్యమత్తంగా ఉండాలన్నదే పటేల్ స్వప్నం అని వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతేకాకుండా మై భారత్ తరపున గ్రామాల్లో పనిచేసే యువజన సంఘాలకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు.స్థానిక కలెక్టరేట్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు సుమారు 600 మంది యువత అతిథులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. దారి పొడవునా దేశ సమైక్యత ను చాటేలా నినాదాలు చేశారు .ఈ కార్యక్రమానికి మై భారత్ కడప జిల్లా యువజన అధికారి బి. ప్రదీప్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, మై భారత్ గణంకాధికారి ఎం.సి బాబు రెడ్డి, పెయిడ్ అధ్యక్షులు కె.నాగేశ్వర్ రెడ్డి, క్యాట్ టెక్నికల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సి. రవీంద్రా రెడ్డి, యువ చైతన్య యువజన సేవా సంఘం అధ్యక్షులు మన్యం చలపతిరావు, బాలకృష్ణ యాదవ్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

# ఇక నిఘా నీడలో మైదుకూరు

- పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిపై పోలీసుల నిఘా
- పట్టణవ్యాప్తంగా 40 ప్రాంతాలలో 80 సీసీ కెమెరాలతో పటిష్ట బందోబస్తు
- కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభిస్తున్న రాయలసీమ డిఐజి కోయ ప్రవీణ్, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్



మైదుకూరు, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): పోలీసు ఉన్నతాధికారులు రాయలసీమ డిజిపి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ల చేతుల మీదుగా గురువారం పట్టణం నందు కమాండ్ కంట్రోల్ రూమ్ లంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, పట్టణవాసుల భద్రత కోసం 20 లక్షల రూపాయల సొంత నిధులు కేటాయించి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డి ఐ జి కోయ ప్రవీణ్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టెక్నాలజీ వాడకంలో పోలీసు శాఖ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ వస్తుందని, కిఇన్విజిబుల్ పోలీస్ – విజిబుల్ పోలీసింగ్’ అనే డిపార్ట్మెంట్ నినాదంతో పోలీసులు కనిపించకన్నా వారి డ్యూటీ కనిపిస్తే చాలు అనే విధంగా నేడు మైదుకూరు పట్టణం నందు తమ పోలీసులు పహార కాస్తుంటారని అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు తన సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమాన్ని దగ్గరుండి దిగ్విజయంగా పూర్తి చేసిన డిఎస్పి రాజేంద్రనాథ్, సిఐ కే. రమణారెడ్డి, ఎస్సై చిరంజీవిని ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బందికి మౌలిక వసతులకు కొన్ని పరిమితులు పరిధులు ఉంటాయని, అలాంటి వాటిని అర్థం చేసుకొని తమకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ చేయూతనివ్వడం గొప్ప విషయమని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మైదుకూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వారం రోజుల్లో నివేదిక ఇవ్వండి

- ఆశ్రమ పాఠశాల నిధుల స్వాహా పై మంత్రుల ఆగ్రహం
- డీఈవో, ఏపీసీలకు మంత్రి పార్థసారథి సూచన
- నిధుల స్వాహా పై విజిలెన్స్ విచారణకు జిల్లా ఇన్చార్జి మంత్రి సుభాష్ ఆదేశం



మోపిదేవి నవంబర్20 (వుదయం ప్రతినిధి): మోపిదేవి లోని మత్స్యకారుల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నాడు నేడు నిధులు స్వాహా పై విజిలెన్స్ విచారణకు ఆదేశించిన జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్. నాడు నేడు నిధులు స్వాహా, పనులలో నిర్లక్ష్యం చేసిన ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గా సాగర్ పై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష ఏపీసీలకు రాష్ట్రమంత్రి పార్థసారథి సూచించారు. పాఠశాల నిధులలో పనులు జరగకుండా కొద్ది మొత్తం చొప్పున పలుసార్లు డ్రా చేసి వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారు. పాఠశాలలో పనులు జరిగాయ ? లేదా ? కనీసం పర్యవేక్షణ చేయరా! అంటూ డిఈఓ, ఏపీసీలపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# అభివృద్ధి, సుపరిపాలనకు పట్టం

బీహార్ 18వ శాసనసభ 243 స్థానాలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాని మోడీ సారథ్యంలోని అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) అంచనాలకు మించి అఖండ విజయం సాధించడం సుపరిపాలనకు, అభివృద్ధికి అనుకూలంగా ప్రజలిచ్చిన తీర్పు. ప్రతిపక్ష మహాగట్‌బంధన్ నేతగా బరిలో నిలిచి హెూరాహెూరీగా తలపడి ఈసారైనా ముఖ్యమంత్రి కావాలని ఉ ధృతంగా ప్రచారం సాగించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) యువనేత తేజస్వి యాదవ్ ఆశలు ఆడియా శలయ్యాయి. ఎన్‌డిఎను దీటుగా ఢీ కొట్టడానికి కుటుంబానికో ప్రభుత్వ ఉద్యోగం, ప్రతి మహిళ ఖాతాలో నెలనెలా రూ. 2500 నగదు జమ చేస్తామని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గట్టి ప్రయత్నాలు చేస్తామని, పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యమిచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి యువత జీవితాలలో వెలుగులు నింపుతామని ఆశలు రేపినా అధికార కూటమి ముందు వెలవెలపోవలసి వచ్చింది. ఇందుకు భాగస్వామ్య పక్షాల పనితీరు ప్రధాన కారణమని భావిస్తున్నారు.ప్రాచీన జాతీయ పార్టీగా ఎన్నో ఏళ్లు ఈ దేశాన్ని, వివిధ రాష్ట్రాల్లో ఏకఛత్రాధిపత్యం నెరపిన కాంగ్రెస్ గంగా మైదాన రాష్ట్రాలు యుపి, బీహార్, పశ్చిమబెంగాల్‌లో మండల్ రాజకీయాల కారణంగా ప్రాభవం కోల్పోయి, సంస్థాగతంగా కోలుకోలేనంత శిథి ల స్థాయికి చేరడం, అయినా చేవలేకపోయినా అత్యధిక స్థానాలు తీసుకుని మహాపరాజయం చెందడం ఈ ఎన్నికలలో మరింత స్పష్టమైనది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలలో పోటీచేసి 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి సర్దుబాటులో 51, స్నేహపూర్వక పేరుతో మరో 10 మొత్తం 61 స్థానాలలో పోటీ చేసి కేవలం 6 సీట్లే గెలవడం గట్‌బంధన్‌కు శరాఘాతమైనది. గత ఎన్నికల్లో వామపక్షాలు 16 స్థానాలు గెలిచి (సిపిఐ ఎంఎల్ 12, సిపిఐ 2, సిపిఎం 2) కాంగ్రెస్ కంటే మెరుగ్గా ఫలితాలు సాధించినా ఈసారి సిపిఎంఎల్ కేవలం 2, సిపిఎం భిభూతిపూర్ ఒక్క స్థానాన్ని గెలవగా, సిపిఐ ఒక్క స్థానం లో కూడా విజయం సాధించలేకపోవడం విచారకరం. యాదవ, ముస్లిం బంధంతో 32% ఓట్లకుతోడు అత్యంత వెనుకబడిన (ఇబిసి) కులాల ఓట్లు రాబట్టే వ్యూహంలో భాగంగా నిషదులలో 2.6% ఉన్న మల్లా ఉపకులం ఓట్ల కోసం ముకేశ్ సహానికి ఉప ముఖ్యమంత్రి హామీతో వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి)తో జట్టు కట్టినా ఆ పార్టీ ఒక్క సీటూ గెలవలేకపోయింది. సి.వి ముంబయిలో సినిమా సెట్ డిజైనర్‌గా పనిచేసే ముఖేష్ ఆరేడేళ్ల క్రితం బీహార్‌కు తిరిగి వచ్చి గత ఎన్నికల్లో ఎన్‌డిఎతో చేరి, డిప్యూటీ సిఎం పదవి హామీతో గట్‌బంధన్‌తో జట్టుకట్టినా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. గంగా తదితర నదీ పరీవాహక ప్రాంతాలలో పడవలు నడపటం, చేపలు పట్టడం వంటి వృత్తుల్లో ఉన్న కేవట్, మల్లా తదితర మత్స్యకారులు బీహార్ జనాభాలో 8 శాతం, ఇబిసిలలో గణనీయంగా ఉన్నా వారు ప్రధానంగా జెడి(యు), ఎన్‌డిఎ మద్దతుదారులు. ఇలా ప్రధాన భాగస్వామ్య పక్షాలు అధ్వాన ప్రభావం చూపడంతో 50 మంది యాదవులకు అసెంబ్లీ టికెట్లు ఇచ్చినా గట్‌బంధన్ మహా పరాజయాన్ని చవిచూడక తప్పలేదు. అయితే తేజస్వి నేతృత్వంలోని ఆర్‌జెడి గత ఎన్నికలలో 75 సీట్లు గెలిచి పెద్ద పార్టీగా నిలిచింది. ఈసారి 143 స్థానాలకు పోటీ చేసి కేవలం 25 సీట్లే గెలిచి, 50 సీట్ల కోల్పోయినా తన 23 శాతం ఓటు బ్యాంకును నిలబెట్టుకోగలగడం ఆ పార్టీకి కొంత ఊరట. బీహార్ వ్యవసాయ ప్రధాన నిరుపేద రాష్ట్రం. పట్టణ జనాభా కేవలం 11 శాతం. జీవాలు, పాడి పశువులు, మత్స్య పరిశ్రమపై ఆధారపడి మూడోవంతు రాష్ట్ర ప్రజలు మనుగడ సాగిస్తున్నారు. గట్‌బంధన్ గెలిస్తే 1990 నుండి -95 వరకు సాగిన లాలూ, రబ్రీదేవిల ఆటవిక పాలన మళ్లీ వస్తుందని ప్రధాని మోడీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజనాథ్‌సింగ్, ఆరోగ్య మంత్రి నడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభృత ఎన్‌డిఎ నాయకులు చేసిన భారీ ప్రచారం ఇబిసి కులాలు, మహా దళితులను భీతావహులను చేసింది. అదీగాక గత పదేళ్లకాలంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మహిళలు, నిరుపేదలకు అందాయి. పల్లె రోడ్లతోబాటు జాతీయ, రాష్ట్ర రహదార్లను అభివృద్ధి చేసి రాకపోకలను సుగమం చేయడాన్ని ప్రజలు హర్షించారు. 1000 కి.మీగా ఉన్న గ్రామీణ రోడ్లను 1,16,880 కి.మీకు విస్తరించారు. గత 12 ఏళ్లలో పల్లెల్లో వివిధ గృహనిర్మాణ పథకాల కింద పేదలకు 59 లక్షల ఇళ్లను నిర్మించారు. గతంలో నీళ్లు, విద్యుత్, రోడ్ల వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రజలు ఎన్నో ఆందోళనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2019లో జలజీవన్ మిషన్ ప్రారంభించింది. గతంలో కేవలం 2 శాతం ఇళ్లకు మాత్రమే రక్షిత మంచినీటి సరఫరా ఉండేది. గత ఆరేళ్లలో నితీశ్ ప్రభుత్వం 95.7 శాతం ఇళ్ళకు మంచినీటి సౌకర్యాలు కల్పించింది. అఖిలభారత స్థాయిలో రక్షిత నీటి సరఫరా 81.3%. జాతీయ సగటు కంటే తక్కువే అయినా బీహార్‌లో తలసరి విద్యుత్ వినియోగం గత 12 ఏళ్లలో 134 నుండి 363 యూనిట్లకు పెరిగి, 3 రెట్లు పెరిగింది. ఈ అభివృద్ధి కార్యక్రమాలేగాక మహిళా సాధికారతను పెంపొందించడం కోసం నితీశ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా, పట్టుదలగా కృషి చేస్తూనే ఉంది. 2006 లోనే పంచాయతీలలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వ్ చేసిన మొదటి రాష్ట్రం బీహార్. ఆ తర్వాత ఆ రిజర్వేషన్లను పురపాలక సంఘాలకు విస్తరింపజేశారు. బాలికల విద్యను ప్రోత్సహించడానికి నితీశ్ ప్రభుత్వం 2006లో బాలికలకు సైకిళ్లు కొనుగోలుకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు ఇచ్చింది. అదీగాక హైస్కూలు నుండి డిగ్రీ వరకు వివిధ స్థాయిలలో బాలికలకు లక్ష వరకు ప్రత్యేక స్కాలర్ షిప్‌లు ఇస్తూ వచ్చారు. ఇందువల్ల విద్యాభ్యాసం కొనసాగించే బాలికల సంఖ్య 67 శాతానికి పెరిగిందని గణాంకాలు ఘోషిస్తున్నాయి. సోషలిస్టు అయిన నితీశ్ 1973లో స్వర్గీయ మంజు కుమారిని వివాహమాడినపుడు వరకట్నం వద్దని విలువలు పాటించారు. గత ఎన్నికలలో ఒంటరిగా బరిలోకి దిగి జెడి(యు)పై పోటీ పెట్టి ఆ పార్టీ విజయావకాశాలు దెబ్బతీసిన చిరాగ్ పాశ్వాన్ లోక్‌జనశక్తి పార్టీ ఈసారి ఎన్‌డిఎ భాగస్వామిగా 29 స్థానాలకు పోటీ చేసి, 19 గెలిచి బీహార్‌లో 4వ పెద్ద పార్టీగా నిలిచింది. ఎల్‌జెపి, మహా దళిత నేత జితన్ రామ్ మాంజి భాగస్వాములుగా ఉన్నందున గత ఎన్నికల్లో 37% ఉన్న ఎన్‌డిఎ ఓట్లు 10 శాతం అంటే 47 శాతానికి పెరిగాయి. 2010 ఎన్నికలలో ఆర్‌జెడికి 22 స్థానాలు, ఎన్‌డిఎకు 206 స్థానాలు వచ్చాయి. 2020 ఎన్నికలలో 43 స్థానాలకే పరిమితమైన నితీశ్ జెడి(యు) ఈసారి రెట్టింపు (85) స్థానాలు గెలవడమేగాక, తన సుపరిపాలనతో మహిళలు, మహా దళితులు, అత్యంత వెనుకబడిన కులాలను బాగా ఆకట్టుకుని వాళ్ళు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొని ఎన్‌డిఎ 67% పైగా ఓట్లు సాధించడంలో ప్రశంసనీయ పాత్ర పోషించారు. అందుకే జెడి(యు) ఈసారి 5% ఓట్లు పెరిగి, ఓట్లు 23 శాతానికి పెరగడం గమనార్హం. నితీశ్ ఎక్కడా కులమత ఘర్షణలు జరగకుండా పాలనలో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టారు. మైనారిటీలకు రక్షణ కల్పించారు. నితీశ్ ప్రాబల్యాన్ని తగ్గించడానికి బిజెపి కుతంత్రాలు పన్ని చిరాగ్‌ను ఎగదోసినా, పెద్ద పార్టీగా బిజెపికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అప్పుడప్పుడు కొందరు కమల నేతలు సన్నాయి నొక్కులు నొక్కినా అందుకు సాహసించలేకపోయారు.

# శాస్త్ర పరిశోధనలో సిద్ధి పొందిన తాపసి సి.వి. రామన్

విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో అఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్ ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహెూన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తుల్లో సర్ సీవీ రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థిక శాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే... పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్ లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డ పైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తి సామర్ధ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. "నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు."విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమ్మైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ దైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గత మవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో



మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్దాంతం. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు. రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులప్కై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు.

అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమ్మైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు. అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ "రాయల్ సొసైటీ" సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు "సర్" బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్టాత్మకమ్మైన "ఫ్రాంక్లిన్ మెడల్" లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్ధ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. రామన్ నూటికి నూరుపాళ్ళు భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి స్కెన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్స్ రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్స్ లో, పారిశ్రామిక రంగం లోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణ పై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరు లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించారు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్నిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్స్ అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# మనవ జీవన విధానం పై టెలివిజన్ ప్రభావం



1996 నవంబర్ 21, 22 తేదీలలో ఐక్యరాజ్య సమితి మొదటి ప్రపంచ టెలివిజన్ ఫోరమ్‌ను నిర్వహించింది, దీనిలో ప్రముఖ మీడియా ప్రముఖులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో సమావేశమై నేటి మారుతున్న ప్రపంచంలో టెలివిజన్ గురించి పెరుగుతున్న ప్రాముఖ్యతను చర్చించారు. అందుకే నవంబర్ 21ని ప్రపంచ టెలివిజన్ దినోత్సవంగా ప్రకటించాలని మహాసభ నిర్ణయించింది. అప్పటి నుండి నవంబర్ 21 న ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. టీవీ అద్భుతమైన ఆవిష్కరణలలో ఒకటి. మానవ జీవన విధానం పై ప్రభావాన్ని సృష్టించిన ఏకైక ఎలక్ట్రానిక్ మీడియా ఇది. టెలివిజన్"' (దూర దర్శన్) అనునది సుదూర ప్రాంతాలకు ఒక మాధ్యమం ద్వారా చలన చిత్రాలను, ధ్వనిని ఒకేసారి గ్రహించగలిగే సాధనం. దీనిద్వారా దృశ్య, ధ్వని సమాచారాన్ని ఒకేసారి గ్రహించవచ్చు. ఇది నలుపు-తెలుపు, రంగుల్లో చిత్రాలను చూపించే సాధనం. టెలివిజన్ అనే పదమునకు మూలం లాటిన్, గ్రీకు పదాలు. "దూర దృష్టి" అనే అర్థం వచ్చే గ్రీకు పదం. టెలి అనగా దూరం, లాటిన్ పదం విజియో అనగా దృష్టి అని అర్థము.విద్యుత్ సహాయంతో వార్తల్ని పంపే టెలిగ్రాఫ్ కనుక్కోబడిన రోజుల్లోనే బొమ్మల్ని కూడా ఇలా పంపడానికి వీలవుతుందా అని అలెగ్జాండర్ బెయిన్ అనే స్కాట్?లాండ్ మనో వైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు ప్రయత్నిం చాడు. దీనికోసం 1842 లో ఇతడు రూపొందించిన చిన్ని యంత్రాన్ని బేక్?వెన్ అయిదేళ్ళ తరువాత మెరుగు పరచాడు. ఈ యంత్రంలో ప్రసారిణి, రిసీవర్ అనే రెండు స్థూపాలుంటాయి. దాదాపు అర్థ శతాబ్దం తరువాత ఆర్థర్ కార్న్ అనే జర్మన్ భౌతిక శాస్త్రజ్ఞుడు ఈ పద్ధతిని మెరుగు పరిచాడు. ప్రసారిణిలో సూదికి బదులు పోటో ఎలక్ట్రిక్ సెల్ ని ఉపయోగించాడు. ప్రసారం చేయాల్సిన బొమ్మ వివిధ భాగలపై క్రమంగా కాంతిని పడనించాడు. ఇలా చేయడాన్ని "స్కానింగ్" అంటారు. వివిధ భాగాల కాంతి తీవ్రతలకు అనుగుణంగా విద్యుత్ ప్రవాహంలో మార్పులు సంభవిస్తాయి. ఈ విద్యుత్తును రిసీవర్కి పంపిస్తారు. మారుతున్న విద్యుత్ కి అనుగుణంగా ఇక్కడ ఓ చిన్న దీపం వెలుగుతూ, దాని కాంతి తీవ్రతలో హెచ్చు తక్కువలు ఏర్పడతాయి. తిరుగుతున్న స్థూపం చుట్టూ అతికించ బడిన ఫొటోగ్రాఫీ కాగితంపై ఈ కాంతి పడినప్పుడు ప్రసారిణిలో వుండే బొమ్మలాంటి ప్రతిబింబం నిర్మించ బడుతుంది.ఇలాంటి పద్ధతి ఇప్పుడు కూడా వినియోగిస్తున్నారు. పోలీసు శాఖకీ, వార్తాపత్రికలకీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. వార్తలకు సంబధించిన పోటోలను వివిధ నగరాల నుండి వెలువడే పత్రికల్లో ఏక కాలంలో ముద్రించటానికి ఈ పద్ధతి బాగా ఉపకరిస్తుంది. అమెరికా లోని కొన్ని పత్రికా సంస్థలు ఈ పద్ధతి ద్వారా మొత్తం వార్తా పత్రికలనే పేజీల వారీగా ప్రసారం చేయటం 1950 నుంచి వాడుకలో ఉంది. స్కానింగ్ విధానము

దిశలో మొదటి ప్రయోగం 1883 లోనేజరిగింది. బెర్లిన్ విశ్వవిద్యాలయం లోని పోల్ నివ్ కో అనే విద్యార్థి కాస్త మొరటుగా ఉ ండే స్కానింగ్ సాధనాన్ని నిర్మించాడు. ముఖ్యంగా రెండు ఆవిష్కరణలు అతని ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేశాయి. మొదటికి టెలిఫోన్. సెలేనియం అనే లోహంపై సూర్యకాంతి పడి నప్పుడు దానిగుండా విద్యుచ్ఛక్తి మరింత సులువుగా ప్రవహిస్తుందనే విషయాన్ని కనుక్కోవడం రెండోది. దీని ఆధారంగానే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ నిర్మించబడినది. సెలేనియం పై పడే కాంతి తీవ్రతలలో తేడాలను బట్టి విద్యుత్ ప్రవాహం మారుతుంది. గనుక ఒక దృశ్యాన్ని ఈ సిద్ధాంతం ఆధారంగా ప్రసారం చేయాలని నివ్ కో ప్రయత్నించాడు.దృశ్యాన్ని చిన్నచిన్న భాగాలుగా చేసి, వాటిని ఓ క్రమ పద్ధతిలో వేగంగా స్కాన్ చేయాలి. వాటి కాంతి తీవ్రతల తేడాను బట్టి ప్రవహించె విద్యుత్ పరిమాణంలో మార్పులు ఏర్పడతాయి. రిసీవర్ లో ఈ విద్యుత్తుని మళ్ళీ కాంతిగా మారిస్తే, తెరపై తొలిదృశ్యాన్ని నిర్మించవచ్చు. ఈ సిద్ధాంతం ఆధారంగా నివ్కో నిర్మించిన పరికరానికి విద్యుత్ దూరదర్శిని అని పేరు పెట్టారు. క్రూక్స్ అనే శాస్త్రజ్ఞుడు నిర్మించిన కాథోడ్ కిరణ నాళాన్ని స్ట్రాన్?బర్గ్ విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ బ్రాన్ మెరుగుపరిచాడు. కిరణ నాళంలో ఒక వైపున వుండే తెరని కొన్ని రసాయనిక పదార్థాలతో పూస్తే దానిపై ఎలక్ట్రాన్ లు పడినపుడు కాంతివంతమైన చుక్కలు ఏర్పడతాయని బ్రాన్ కనుగొన్నాడు. బ్రాన్ నాళం అనబడే ఈ పరికరం 1897 లో తయారైంది. ఈ సూత్రం ఆధారంగానే జూలియన్ ఎల్?స్టర్, హాన్స్ గైటర్ అనే ఇద్దరు జర్మన్ శాస్త్రజ్ఞులు సెలేనియం కంటే అతి వేగంగా, సమర్థవంతంగా పనిచేసే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని నిర్మించారు.స్కాట్లండ్ కు చెందిన ఓ క్రైస్తవ మతాధికారి కొడుకు జాన్ లోగీ బెయిర్డ్ కొన్ని ఆకారాల్ని సుమారు మూడు మీటర్ల దూరందాకా ప్రసారం చేయడంలో కృతకృత్యులయ్యాడు. తరువాతి పరిశోధనల ఫలితంగా 1925 అక్టోబరు 2 వ తేదీన ఓ కంపెనీలో పనిచేసే అబ్బాయి ముఖాన్ని ప్రసారంచేయగా, ఈ చిత్రాన్ని పక్క గదిలోని రిసీవర్లో చూడటం జరిగింది. కొన్ని నెలల తర్వాత, అతడు తన పరికరాన్ని వైజ్ఞానిక సంఘ సభ్యులకూ, పత్రికా విలేఖరులకూ ప్రదర్శించాడు. అనేక విఘ్నాలు ఏర్పడినా పార్లమెంట్ వత్తిడి మూలంగా 1929 లో బి.బి.సి ప్రయోగాత్మకంగా టెలివిజన్ కార్యక్రమాల్ని ప్రసారం చేయటం మొదలుపెట్టింది.

టెలివిజన్ ప్రసారాల్ని క్రమంగా ప్రసారం చేయడం లండన్ లో 1936 నవంబర్ 2 వ తేదీన ప్రారంభమైనది. ఒక వారం ప్రసారం బెయిర్డ్ పద్ధతిలో జరిగితే మరుసటి వారం జ్యోరికిన్ పద్ధతిలో జరిగుతుండేవి. రెండు పద్ధతుల్ని మార్చి మార్చి వాడాక జ్యోరికిన్ పద్ధతినే తుదకు ఎన్నుకున్నారు. ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలో టెలివిజన్ కు అంకురార్పణ జరిగింది. యుద్ధం ముగిసిన తరువాత టెలివిజన్ రిసీవర్ ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1960 నాటికి దేశంలో మూడింట రెండు వంతుల జనాభా టెలివిజన్ కార్యక్రమాల్ని తిలకించటానికి వీలైంది. విన్న విషయాల కంటే కళ్లకు కట్టినట్టు చూసిన కార్యక్రమాల ప్రభావం మూలాన రేడియో తెరమరుగై, టెలివిజన్ విశ్వరూపం ధరించి ప్రపంచ మంతటా వ్యాపించటం మొదలైంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో ఇది కీలక సాధనం. సాంకేతిక ప్రగతి ఊహించలేని స్థాయికి ఎదిగింది. చేయిలో ఉంచుకోవటానికి వీలైన పరిమాణంలో టెలివిజన్ సెట్ ని 1952 లో తయారు చేశారు.మొదట నలుపు తెలుపు దూరదర్శినిలు మాత్రమే వచ్చాయి. కొంతకాలానికి రంగుల దూరదర్శిని వాడకంలోకి వచ్చింది.

పెద్ద సాధారణ టీవీ నుండి స్మార్ట్, సొగసైన టీవీ వరకు టీవీ అసాధారణమైన వృద్ధిని సాధించింది. టీవీ సిగ్నల్స్ కూడా అనలాగ్ నుండి డిజిటల్ గా మార్చబడ్డాయి. ఈ రోజు %ఎణ% (హై డెఫినిషన్) టీవీ, ఐపిటివి, మొబైల్ టివి మరియు 3 డి టివి ఉన్నాయి.ఈ రోజు టీవీ ప్రసారం, కమ్యూనికేషన్, కంప్యూటర్ల కలయికకు ఇది ఒక అద్భుతమైన ఉదాహరణ. వెబ్ బ్రౌజింగ్, వీడియో కాల్స్ మరియు సోషల్ నెట్‌వర్కింగ్ చేయవచ్చు.భారత దేశంలో 1959లో టివి ప్రవేశించగా, 1961 లో ఉపాధ్యాయుల కోసం టెలివిజన్ కార్యక్రమాలు ప్రవేశ పెట్టబడ్డాయి.1965 లో ఢిల్లీ ద్వారా ప్రతిరోజూ న్యూస్ బులెటిన్‌తో ఒక గంట సమయం, కొన్ని వినోద కార్యక్రమాలు కూడా ప్రారంభం అయినాయి.1967 లో కృషి దర్శనం, గ్రామీణ, రైతుల కోసం కార్యక్రమాలు ఉన్నాయి.

1972 లో టీవీ సేవలు ముంబైకి విస్తరించ బడ్డాయి.1975 నాటికి కలకత్తా, చెన్నై, శ్రీనగర్, అమృత్సర్, లక్నో వంటి నగరాల్లో కూడా టీవీ స్టేషన్లు ఉన్నాయి.1975-76లో ఉపగ్రహ బోధనా టెలివిజన్ ప్రయోగం 2,400 గ్రామాలకు తీసుకువచ్చింది.ఏప్రిల్ 1, 1976 న, దూరదర్శన్ ఆల్ ఇండియా రేడియో నుండి విడిపోయింది. దూరదర్శన్ భారత ప్రభుత్వం నిధులు సమకూర్చిన స్వతంత్ర ప్రజా సేవా ప్రసారకర్త.

భారత్‌లో టీవీ ప్రసారాలను 1972 లో ఢిల్లీ లో చిన్నగా భూస్థిత నెట్ వర్క్ ను ప్రస్తుతం దూదదర్శన్ ప్రారంబించి, 1984 నాటికల్లా కలర్ ప్రసారాలను ప్రవేశ పెట్టారు. రామాయణం, మహా భారత్, భారత్ ఏక్ ఖోజ్, రజని వంటి గొప్ప సిరీయళ్లను చూపారు. 1990 తరువాత అంతర్ జాతీయ చానల్స్ ఉపగ్రహ ప్రసారాలు ప్రారంబించినా1995 లో ప్రాంతీయ చానల్స్ రాకతో కేబుల్ టీ.వి వ్యవస్థ ప్రారంభమైయింది.

## మాసానాం మార్గశీర్షోహం"

బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ ఛందసామహమ్మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరః"వేదాలలో సామవేదాన్ని, ఛందస్సుల్లో గాయత్రీ ఛందస్సును, మాసాలలో మార్గశిర మాసాన్ని, రుతువులలో వసంత రుతువును" అంటూ సాక్షాత్తూ శ్రీ కృష్ణ పరమాత్ముడు భగవద్గీతలోని విభూతియోగంలో చెప్పిన శ్లోకమిది. కార్తికేయుడు, కాలభైరవుడు, దత్తాత్రేయుడు, వంటివారితో పాటు స్వయం భగవానుముఖతః ప్రకటితమైన శ్రీమద్భగవద్గీత అవతరించిన మాసం.

విభూతి యోగంలోనే "నక్షత్రాణ మహం శశీ" అన్నారు. చంద్రుడు తారా నాథుడు. "మాసాలలో మార్గశీర్షం- నక్షత్రాలలో చంద్రుడు"- మృగశిరా నక్షత్ర యుక్త పౌర్ణమాసి మార్గశీర్షం - ఈ మాసమునకు అధినాథుడు చంద్రుడు. మృగశిరా నక్షత్రమునకు కూడ చంద్రుడే అధినాథుడు. ఇంకే నక్షత్రానికి చంద్రుడు అధినాథుడు కాడు. నక్షత్రములు మృగశిరాదిగ నెలలు, మార్గ శీర్షమాదిగా లెక్కించెడివారు. అందువలన మార్గశిర మాసమునకు భగవానుడు ప్రాధాన్యత కలిగించారు.విషవత్తు అంటే రాత్రి దివసముల సమాన కాలము. మృగశిరా నక్షత్రముతో మనపూర్వ రుషులు విషువత్తు నిర్ణయం గావించారు. మృగశిరా విషువత్తుతో మొదలయ్యే కాలం మార్గశీర్షం.మార్గశిర మాసానికి ఇంకొక ప్రాముఖ్యం ఉంది. పరమ పవిత్రమైన గోదాదేవి వ్రతం ఆరంభించి ఉపనిషత్తుల్యములైన పాశురములను అనుగ్రహించినది. "మార్గళంగల్ మదినిఱైన్ద నన్నాళాల్ మార్గశిరము వచ్చినది. పూర్ణ చంద్రునితో కూడిన శుక్ల పక్షము - వైష్ణవ మాసము - మార్గశీర్షము అనగా భగవంతుని పొందుదారి- "నారాయణనే నమక్కే" అని శరణాగతి.భాగవతం దశమ స్కంధంలోనే భగవంతుని వెదకెడి ద్రోవలో హేమంతంలో ప్రథమ మాసంలో నందవ్రజ కుమారికలు భగవత్ ప్రసాదం "హవిష్యం భుంజానః" కాత్యాయనీ వ్రతం చేయుటకు పూనుకొన్నారని ప్రమాణం ఉన్నది.మార్గశిరం తొమ్మిదవ మాసం. మృగశిరా నక్షత్రంతో కూడిన పౌర్ణమి గల మాసం మార్గశిరం. మార్గశీర్షం పరమ పవిత్రం. నక్షత్ర మండలంలో మూడు నక్షత్రాలు శీర్షాకృతిని పోలి ఉన్నందున "మృగశీర్ష" అని పేరువచ్చింది. రాశి అధి పతి గురుడు, సూర్యచంద్రుల సమాగమమును సంతరించుకున్న ఈ మాసం విష్ణు ఆరాధనతో మోక్షదాయిని అయింది. ఒకప్పుడు మార్గశిరంలోనే సంవత్సరారంభం ఉండినట్లు వాడకంలో ఉంది. భాగవత దశమ స్కందంలో బమ్మెర పోతనామాత్యుడు, గోపభామలు "మార్గశీర్షవ్రతం" జరిపారని పేర్కొన్నాడు. కోటిసూర్య గ్రహణ స్నాన తుల్య ఫలాన్ని ఇచ్చే మార్గశిర శుక్ల ప్రతిపద, ఉమామహే శ్వర, అనంత తృతీయ, యోగ తృతీయ, నామ తృతీయ, అనబడే శుక్ల తృతీయ నాడు రంభావ్రతం, చవితి నాడు వినాయక చతుర్థి వ్రతం, పంచమి నాడు దక్షిణాత్యుల నాగపూజ, శివుని రెండవ కుమారుడు, కుమారస్వామి, కార్తికేయుడు స్కందుడు, గుహుడు, షణ్ముఖుడైన సుబ్రహ్మణ్య స్వామిని కొలిచే సుబ్బారాయుడి షష్టినాడు స్కంద వ్రతం, బ్రహ్మచారి పూజ, సర్పపూజ, సప్తమి సూర్య ఆరాధన, నందా సప్తమీ వ్రతం, అష్టమి నాడు కాల భైరవ పూజ, నవమి నాడు నందిని దేవి పూజ, దశమి నాడు ఆరోగ్య వ్రతం, మోక్షదైకాదశి, సౌఖ్య దైకాదళి అని పిలువబడే ఏకాదశి విష్ణు ఆరాధన, త్రయోదశి హనుమత్ వ్రతం, ద్వాదశి నాడు తెలుగు వారి ఇలవేలుపు అయిన వేంకటేశ్వరుని పుష్కరిణికి తీర్థదినంగా, త్రయోదశిన గోదావరి ప్రాంత హనుమజ్జయంతిగా, చతుర్దశి దత్తాత్రేయ ఆరాధన పౌర్ణమి నాడు దత్త జయంతి, చంద్రపూజ, యమా రాధన, కృష్ణపక్ష ద్వాదశి మల్లన్న ద్వాదశిగా, చతుర్ధశి మాస శివరాత్రి, వ్రత నిష్ఠాపరులకు ఆచరణలో ఉన్నాయి.

# విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

♦ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

♦ హసన్ పర్తి మండలం కోమటిపల్లి, చింతగట్టు లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

హనుమకొండ, నవంబర్ 20 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, చింతగట్టులోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా కోమటిపల్లి లోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ప్రతిరోజు ఎంతమంది చిన్నారులు కేంద్రానికి వస్తుంటారని అంగన్వాడీ టీచర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఒకటి నుండి ఐదో తరగతి వరకు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎలా చదువుతున్నారు, ఆంగ్ల భాషలో బోధిస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి. పాఠశాల విద్యార్థులతో ఆంగ్లంలోని పాఠ్యాంశాన్ని చదివించి దాని అర్థం తెలుసా అని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. ఆంగ్ల పాఠాన్ని ఉపాధ్యాయురాలు చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా చింతగట్టులోని ప్రాథమిక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, ఏ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో రోజు ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారని, ఆంగ్లంలో విద్యార్థులకు చదవడం రాయడం వచ్చా అని, అందరికీ యూనిఫామ్స్ ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను గణిత టేబుల్స్ గురించి అడిగారు. ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. గదిలో పాఠ్యాంశాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయుడితో విద్యార్థులకు ఏ మాధ్యమంలో పాఠ్యాంశాన్ని బోధిస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో విద్యార్థుల నమోదు చేస్తున్నారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠ్యాంశం అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశం చెప్పే ముందు ఉపాధ్యాయులు ముందస్తుగా సన్నద్ధం కావాలన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో మాట్లాడాలని, పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవాలన్నారు. పాఠ్యాంశంలోని ప్రతి వాక్యం అర్థం విద్యార్థులకు తెలిసి ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సబ్జెక్టులను మెరుగైన బోధనతో పాఠ్యాంశాలను అర్థవంతంగా వివరించాలని సూచించారు.

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

♦ ఆర్టిఏ సభ్యులు పోషల్ రాజేష్



నారాయణపేట టౌన్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట పట్టణం లోని పలు రహదారులకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి శ్రీకారం చుట్టేందుకు ప్రయత్నిస్తామని ఆర్టిఏ సభ్యులు పోషల్ రాజేష్ అన్నారు. జిల్లా హెడ్ క్వార్టర్ నారాయణపేట పట్టణంలో ట్రాఫిక్ ఎస్ఐతో కలిసి పలు ట్రాఫిక్ సమస్యలపై ముఖ్య రహదారులను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. పట్టణంలో ఉన్న చౌరస్తా కూడలిలో ముఖ్యంగా సరఫ్ బజార్, ఓల్డ్ బస్టాండ్, న్యూ బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా, సింగారం చౌరస్తాలలో పలు ట్రాఫిక్, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు సమస్యలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. దామరగిద్ద రహదారి, హైదరాబాద్ రహదారులను పరిశీలించారు. నారాయణపేట వ్యాపార సంఘాలు వారి యొక్క వ్యాపార కూడలి దగ్గర, దుకాణాల దగ్గర ద్విచక్ర వాహనాల పార్కింగ్ ను ఎక్కడపడితే అక్కడ ఉండడం సరికాదని వ్యాపారస్తులకు ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ కాంత్ సూచించారు. నిత్యం రవాణా చేసే వాహనాలకు డ్రైవర్ లుగా వెళ్లే వాహన డ్రైవర్లకు నిబద్ధత ప్రకారం అతివేగం ప్రమాదకరమని సూచించినట్లు ఆయన తెలిపారు . ఆటోల పార్కింగ్ వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ముఖ్యంగా మలుపుల దగ్గర, చౌరస్తా కూడలిలో స్పీడ్ బ్రేకార్లు, సైన్ బోర్డు ల కొరత ఉందని గుర్తించారు. రహదారి పక్కన ఉన్న స్కూళ్లను వారు గుర్తించి అక్కడ స్కూల్ జోన్ బోర్డులను నిర్మించాలని నిర్ణయించారు. అదేవిధంగా నారాయణపేట మున్సిపాలిటి పరిధిలోగల చెట్లు కూడా వేపుగా పెరిగి రోడ్డుపైకి వంగి ఉండడం చాలా చోట్ల తొలగించే ప్రయత్నం చేస్తామన్నారు. రోడ్డు భద్రత మహోత్సవ కార్యక్రమంలో వీటి గురించి తెలిపి వీటి సమస్యలను వెంటనే పరిష్కరించేలా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి దృష్టికి, కలెక్టర్ దృష్టికి, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ముందు జరగ బోయే రోడ్ సేఫ్టీ కార్యక్రమం లో వీటిపై ప్రతిపాదన చేసి ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, కాంగ్రెస్ నాయకులు మజీద్, సీతారాం రెడ్డి, జనార్ధన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని
- వీడియో కాన్ఫరెన్స్ ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం




గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, హోహోఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్ధవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్య క్రమం లో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ నర్సింగరావు, అడిషనల్ ఎస్పీ శంకర్, డిపిఓ నాగేంద్రం, ఎంపీడీవోలు, సంబంధ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- హసన్ పర్తి మండలం చింతగట్టులో తుది దశ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్



ఇందిరమ్మ ఇల్లును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

హనుమకొండ, నవంబర్ 20 (వుదయం జిల్లా ప్రతినిధి) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు లో జనగాని సంధ్యారాణి, రాజ్యలక్ష్మి అనే లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు తుది దశ కు చేరుకోగా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరికృష్ణ, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉన్నత శారద విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాల ఎదుట ధర్నా

## ఏబివిపి రాష్ట్ర ఎస్ ఎఫ్ డిసిఓ కన్వీనర్ వెంకటేష



అలంపూర్, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ శాంతినగర్ శాఖ ఆధ్వర్యంలో జులేకల్ గ్రామంలో ఉన్న శారద విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఉదయ్ అనే విద్యార్థి ని క్లాస్ టీచర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదని ఉద్దేశంతోనే విద్యార్థిని మోకాల మీద నడిపించగా రక్త గాయాలయ్యాయి విద్యార్థి నడవలేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నాడు. విషయం తెలుసుకున్న విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ ఎఫ్ డి సి ఓ కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ శారద విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించకుండా డొక్కు ఆటో లలో విద్యార్థులను పాఠశాలకు తీసుకుని వస్తున్నారు మరియు పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న ఉదయనే విద్యార్థిని క్లాస్ టీచర్ మోకాల మీద నడిపించింది. ఈ ఘటనకు కారణమైన క్లాస్ టీచర్లు మరియు పాఠశాల పై తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు 1. ఘటనకు కారణమైన క్లాస్ టీచర్ను వెంటనే సస్పెండ్ చేయాలి 2. విద్యార్థిని మోకాళ్ళ మీద నడిపించడానికి గల కారణాలను తెలియజెప్పాలి 3. పాఠశాలకు వెంటనే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో శాంతినగర్ నగర కార్యకర్తలు రామ్ గణేష్ పవన్ మరియు ఐజ నగర సంయుక్త కార్యదర్శి నరేష్ తిరుమలేష్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట కాదు ఇది దుమ్ము పేట



దమ్మపేట నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా దమ్మపేట లోని నెమలి పేట నుండి మందలపల్లి క్రాస్ రోడ్డు వరకు సెంటర్ డివైడర్ వర్క్ జరుగుతున్న నేపథ్యంలో గతవారంగా డివైడర్ మధ్యలోని మట్టి నింపే పనిలో భాగంగా ట్రాక్టర్లతో మట్టి తోలి, డివైడర్ పక్కన మట్టి పోయడం జరిగింది పోసిన మట్టిని మూడు రోజులు నాలుగు రోజుల తర్వాత తీసి డివైడర్ మధ్యలో పోయటం జరుగుతుంది కానీ దీనికి ఎటువంటి నిబంధనలు పాటించకుండా విపరీతమైన దుమ్ము ధూళితో వాహనదారులను మరియు దుకాణదారులను విపరీతమైన దుమ్ముతో దమ్మపేట నిండిపోయింది పెద్ద వాహనం ఏదైనా ముందుగా వెళుతుంటే షాపులు పైన మరియు వాహనాలకు దారి కనిపించక అనేక ఇబ్బందులు పడుతున్నారు మట్టి కుప్పలుగా పోసి మూడు రోజులకు తీయడం ద్వారా విపరీతంగా రోడ్డుపై మట్టితో నిండిపోయింది దీనిపై ప్రతిపక్షాలు గాని అధికారపక్షం కానీ నోరు మెదడం లేదు దమ్మపేట ప్రజలు దుకాణదారులు వాహనదారులు బహిరంగంగానే అధికారులను తిట్టడం జరుగుతుంది కొన్ని ప్రదేశాల్లో పనులు పూర్తి అయినా గాని రోడ్డుపై మట్టి ఇసుక రాళ్లు అలాగే వదిలేశారు దీనిపై పంచాయతీ అధికారులు గాని డివైడర్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ గాని రోడ్డుపై ఉన్న మట్టిని శుభ్రం చేయడం లేదు దీనిపై స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జారే ఆదినారాయణమరియు కాంగ్రెస్ నేతలు అధికారులు దీనిపై దృష్టి పెట్టి వెంటనే రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి దమ్మపేటను దుమ్ము పేట నుండి కాపాడవలసిందిగా పలువురు కోరుచున్నారు

# కనకదుర్గ కాటన్ మిల్ వద్ద సిసిఐ కొనుగోళ్ళ ను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



మధిర, నవంబర్20(వుదయం ప్రతినిధి): దెందుకూరు కనకదుర్గ కాటన్ మిల్ నందు గురువారం నాడు సిసిఐ ద్వారా కొనుగోలు చేస్తున్న పత్తి కొనుగోళ్ళను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు. పత్తి అమ్ముకోవడానికి వచ్చిన రైతులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయ అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మిల్లు యజమాని, కాటన్ ప్రోక్యుర్ ఆఫీసర్ తో మాట్లాడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తేమ శాతంలో కొంత వెసులుబాటు ఇవ్వాలని కోరారు. కాటన్ జిన్నింగ్ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది మరియు రైతులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గంట వెంకటేశ్వరావు తదితర రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు



నారాయణపేట నవంబర్ 20(వుదయం ప్రతినిధి): గ్రంథాలయాలు విజ్ఞాన బాండా గారాలని పుస్తకపఠనం ద్వారా జ్ఞానం పెరుగుతుందని చిన్ననాటి నుండే గ్రంథాలయంలో పుస్తకాలను చదవడం ద్వారా పోటీ పరీక్షలకు ఉపయోగకరమైనపుస్తకాలతోపాటు ప్రపంచం విషయాలను తెలుసు కోవచ్చునని జిల్లా కాంగ్రెస్ డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చేర్మెన్ వార్ల విజయకుమార్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, ముగ్గుల పోటీ, చిత్రలేఖనం దేశభక్తి పాటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులు హాజరై విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో మార్కెట్ చేర్మెన్ సదాశివా రెడ్డి, లై బ్రేరి కార్యదర్శి ఎం ప్రతాప్, మాజీ మార్కెట్ చేర్మెన్ బండి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షులు సలీమ్, మార్కెట్ డైరెక్టర్ శరణప్ప, ఆర్టిఏ సభ్యులు పోషల్ రాజేష్, గుండ్ మల్ మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, కోస్గి మాజీ సర్పంచ్ శ్రీలతనరేందర్, లైబ్రెరియాన్ శిల్ప, రాంమోహన్, శ్రీకాంత్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ద్వారా మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ఏపీఎం రమాదేవి.



ఖానాపురం, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): చైతన్య మండల సమైక్య ఆధ్వర్యంలో ఐకెపి ద్వారా శుక్రవారం ఉదయం 3 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మండలంలోని మూడు గ్రామాలలోని ఐకెపి ద్వారా శుక్రవారం ఉదయం 10 గంటలకు రాగంపేట, 10:30కు మంగళవారిపేట, 11:00 గంటలకు అయోధ్యనగర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఏపీఎం తెలుపుతూ, ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాలలోని నాయకులు మహిళా సంఘాలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఏపీఎం తెలిపారు.

# వేంసూర్ మండలంలో

- బాలల హక్కుల వారోత్సవాలు



సత్తుపల్లి నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా చౌడవరం హైస్కూల్లో సిడిపిఓ మెహరున్నిసా బేగం, వేంసూరు మండల సూపర్ వైజర్లు వసంత రాణి, కమల మరియు భవాని పిల్లలకు వారి యొక్క హక్కులు మరియు పరిశుభ్రత ఇంకా మొదలైన విషయాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా వేంసూర్ గ్రామంలో ఉన్న సెంటు జోసఫ్ మెర్సి హెూమ్ ను సందర్శించి అక్కడ పరిస్థితులు వసతులు అన్ని పరిశీలించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సిడిపిఓ మెహరున్నిసా బేగం, వేంసూరు మండల సూపర్ వైజర్లు వసంత రాణి, కమల మరియు భవాని పాల్గొన్నారు.

# ఈనెల 25న జూనియర్ వాలీబాల్ జట్ల ఎంపిక

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): ఖమ్మం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం వారి సహకారంతో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల బాలురు, బాలికల వాలీబాల్ జట్ల ఎంపిక ఈనెల 25వ తేదీ మంగళవారం ఉదయం 9:30 నుంచి కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీంట్లో పాల్గొనే బాలురు, బాలికలు 1/1/2008 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులని అన్నారు. ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రం ,పదవ తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఆరు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని కోరారు. ఈ టోర్నమెంట్ తదుపరి సిరిసిల్లలో 29 /11/ 2025 నుంచి 2/ 12 /2026 వరకు నిర్వహించబడతాయని తెలిపారు.

# ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 17 ఖోఖోలో మైనార్టీ గురుకుల విద్యార్థులు



మధిర, నవంబర్20(వుదయం ప్రతినిధి): 69వ ఎస్ జిఎఫ్ క్రీడల్లో భాగంగా అండర్17 ఖో ఖో విభాగంలో కల్లూరు లో జరిగిన ఉమ్మడి ఖమ్మం స్థాయి లో మధిర మైనార్టీ గురుకుల విద్యార్థులు షేక్ జావేద్, బి.నరసింహ స్టేట్ కి సెలెక్ట్ కావడం జరిగింది. ఈ.హరిచరణ్ స్టాండ్ బై సెలెక్ట్ అయ్యాడు. వీరి ఎంపిక పట్ల మధిర మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీమ్, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పిఈటీ .అనురాధ, పీడీ కె.సైదులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# రైస్ మిల్లు ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆహ్వానం



మధిర నవంబర్20,(వుదయం ప్రతినిధి): ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురం గ్రామంలో లంకెల మోహన్ రెడ్డి, పొట్లూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర మోడరన్ రైస్ మిల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నందిని దంపతులను గురువారం లంకెల మోహన్ రెడ్డి దంపతులు, పొట్లూరి శ్రీనివాస్ రెడ్డి దంపతులు హైదరాబాదులోని ప్రజా భవన్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అనంతరం డిప్యూటీ సీఎం దంపతులకు పట్టు వస్త్రాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధిర సాక్షి ఆర్సీ ఇన్చార్జి అట్లూరి సాంబిరెడ్డి పాల్గొన్నారు.

# విలీన గ్రామాల కార్మికులకు వేతనం పెంచాలంటూ కమిషనర్ కు లేఖ

♦ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



వేతనాలు పెంచాలంటూ కమిషనర్ కు లేక అందజేసిన బి ఆర్ టి యు నాయకులు

నర్సంపేట నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పురపాలక సంఘం పరిధిలో విలీనం అయిన గ్రామాలలో పనిచేస్తున్న సిబ్బందికి నర్సంపేట పురపాలక సంఘంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే వేతనం ఇవ్వాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు అన్నారు. తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (బిఆర్టియు అనుబంధం) సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ భాస్కర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ పురపాలక సంఘంలో విలీనమైన 8 గ్రామాలు మహేశ్వరం, రాముల్ నాయక్ తండ, పర్ష నాయక్ తండ, తండ, నాగుర్లపల్లి , మాదన్నపేట, ముగ్ధంపురం, రాజ పల్లె, ముతోజిపేట గ్రామాల నుండి 34 మంది సిబ్బంది కారోబార్లు, పంపు ఆపరేటర్లు, స్వీపర్లు తదితర విభాగాలలో పని చేస్తున్న కార్మికులను నర్సంపేట పురపాలక సంఘంలో విలీనం చేసుకొని పట్టణంలో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నారు. అయినా వారికి గ్రామపంచాయతీలో పనిచేస్తున్నప్పుడు ఇచ్చే 9500 వేతనమే ఇస్తున్నారని కాంట్రాక్టు లేబర్ కు ఇచ్చే 16600 ఇవ్వటం లేదని అన్నారు. కాంట్రాక్టు కార్మికులతో సమానంగా పనిచేసినప్పుడు వీరికి ఎందుకు సమాన వేతనం ఇవ్వరని ప్రశ్నించారు. దీనిపై యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సి డి ఎం ఏ కు మరియు జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులకు కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు గడ్డం సమ్మయ్య ,కార్మికులు పరశురాములు మహేందర్ శ్రీశైలం, శ్రీనివాస్, కృష్ణ ,యాకూబ్ ,రమేష్ వీరన్న, నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

# వుదయం కథనానికి స్పందన

.. నిర్మాణ పనులను అడ్డుకున్న ఎంపీడీఓ, ఎంపీఓ






నిజాంసాగర్, నవంబర్ 20(వుదయం ప్రతినిధి ): నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో మెంగారం లక్ష్మీ శ్రీనివాస్ దంపతులు గ్రామ కంఠం భూమిని ఆక్రమిస్తున్నారని స్థానిక ఎంపీడీఓ శివకృష్ణకు గత రెండు రోజుల క్రీతం వినతిపత్రం సమర్పించారు. ఈ విషయాన్ని వుదయం దినపత్రికలో వార్తను ప్రముకంగా ప్రచురించడం జరిగింది. దీంతో స్పందించిన మండలస్థాయి అధికారులు గురువారం మాగి గ్రామానికి చేరుకుని గ్రామస్థుల సమక్షంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. దంపతులు మెంగారం లక్ష్మీ శ్రీనివాస్‌లు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి గృహ నిర్మాణం చేపడుతున్నారని గుర్తించి వారికి హెచ్చరికలు జారీచేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు పూనుకున్న వారిపై చర్యలు చేపడతామని, తమ విచారణ పూర్తి అయ్యేంత వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని ఎంపీడీఓ హెచ్చరించారు. ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి భారతి తదితరులున్నారు.

# మండలాల ఎంపీడీఓలు మున్సిపల్ కమీషనర్ లతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతముగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.**



గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల పురోగతిపై కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో అన్ని మండలాల ఎంపీడీఓలు మున్సిపల్ కమీషనర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా పనుల పురోగతిని అడిగి తెలుసుకొని వంద శాతం ఇంటి నిర్మాణ పనుల లక్ష్యాలను చేరుకోవాలని, ప్రత్యేక చొరవ తీసుకుని వివిధ దశలలో ఉన్న వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన ఇసుక అందుబాటులో వచ్చినందున పనులను వేగవంతం చేసి జిల్లాను రాష్ట్ర స్థాయిలో టాప్ టెన్ లో నిలుపాలన్నారు. గద్వాల నియోజకవర్గంలో కొత్తగా 300 మంది లబ్ధిదారులకు ఎంపిక చేసి ప్రొసీడింగ్స్ అందించడం జరిగిందని, గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో రాకముందే మార్కెట్ పనులు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే మంజూరు అయి నిర్మాణాలకు ఆసక్తి చూపని 1197 మంది గృహాల స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతిపాదనలు అందజేస్తే అమోదించడం జరుగుతుందన్నారు. ఇట్టి పనులు అన్నింటిని సోమవారం వరకు పూర్తి చేయాలన్నారు. పురోగతిలో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రావు, డిపిఓ నాగేంద్రం, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్లు, ఏపీవో లు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు చూస్తే రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మే పరిస్థితిలో లేరు

- కొనుగోలు కేంద్రాల్లో పేరుకపోయిన ధాన్యం రాశులు.
- సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో ధాన్యం పోసి 10 రోజులు కావస్తుంది.
- మండల రైతుల ఆవేదన.







ఖానాపురం, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి):ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వ్యవసాయ శాఖ నిబంధనలు చూస్తే రైతులు పండించిన వరి ధాన్యమును కొనుగోలు కేంద్రాల్లో అమ్మే పరిస్థితి లేదని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు పేరుకపోయాయి. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యాడ్ ఆవరణలో వరి ధాన్యం పోసి 10 రోజులు కావస్తున్న నేటి వరకు కాంటాలు పెట్టిన దాఖలాల లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ పరిధిలోని ఈ నెల 10న సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణతో పాటు పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన, నేటి వరకు కాంటాలు ప్రారంభించిన దాఖలాలు లేవని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయమై మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ ను సంప్రదించగా వ్యవసాయ శాఖ నిబంధన మేరకు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యమును పోసిన రైతులు ధాన్యంను తూర్పాల పోసి చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేసుకున్న తర్వాతనే అట్టి ధాన్యమును ఆయా సెంటర్ల వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు టోకెన్లు ఇస్తారని ఏవో మండల రైతులకు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల నిబంధనలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముకునే రైతులు పాటించవలసినవి ఈ విధంగా ఉన్నాయి. 1) మట్టి పెల్లలు రా

# ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరగాలి



జన్నారం, నవంబర్ 20(వుదయం విలేకరి) ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా సక్రమంగా చేయాలని మిషన్ భగీరథ ఎస్ఈ రవీందర్ సూచించారు. గురువారం రోజున జన్నారం మండలంలోని బంగారు తండా సోనాపూర్ తండా కలమడుగు గ్రామపంచాయతీలోని గోండుగూడా గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా అందుతున్న నీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాలలో తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అని పరిశీలించి తాగునీటి పై ఆయా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తాగు నీటిని దుర్వినియోగం చేయకుండా ప్రతి ఒక్కరూ నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటేష్, ఏఈఈ నందన్ వర్మ పాల్గొన్నారు.

# మధుర స్మృతుల బాల్యం మరపులేనిది.

**ప్రతి ఒక్కరి జీవితంలో బాల్య దశ మరపురాని మధురస్మృతులతో సంతోషాన్ని కలిగిస్తుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.**



గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వారం పాటు నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు వేడుకలు గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ చదువుకోవడం బాలల హక్కు అని, బడి మానేసిన పిల్లలందరినీ పాఠశాలలో చదువుకునేలా విద్యార్థులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రపంచంలో నేడు చాలా చోట్ల కొంతమంది చిన్న పిల్లలు రకరకాల వేధింపులకు గురవుతున్నారని, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మొదట తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. చిన్నపిల్లల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉందని, ఎలాంటి కల్మషం లేకుండా నిస్వార్థంగా జీవించే వాళ్ళు ఎప్పటికీ సంతోషంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, కళా ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, జిల్లా ప్రొబిషన్ అధికారి పరుశురాం, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, సభ్యురాలు శైలజ, జువైనల్ జస్టిస్ బోర్డ్ సభ్యురాలు గ్రేసీ, డిసిపిఓ నరసింహా, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినీని అభినందించిన డీఈవో



మహబూబ్ నగర్ నవంబర్ 20(వుదయం ప్రతినిధి) హైదరాబాద్ లో ఈనెల 16వ తేదీన జరిగిన ప్రెసిడెంట్ కఫ్ ఆలిండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో కటాస్ లో మెరుగైన ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థి హఫ్సా బేగంను డీఈఐఓ కౌసర్ జహాన్ అభినందించారు. గురువారం కళాశాల ఆవరణలో విద్యార్థినికి శాలువాతో సత్కరించారు. ఆలిండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించడం సంతోషంగా ఉందన్నారు.

బాలికలు ఆత్మ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకోవాలని కోరారు. విద్యార్థినికి కరాటే శిక్షణ అందజేస్తున్న కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీని అభినందించారు.

# సాదారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**-వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం**



హనుమకొండ, నవంబర్ 20 (వుదయం జిల్లా ప్రతినిధి) : ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను పెంచాలని, సిజెరియన్లను తగ్గించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు ను డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ 12వారాలలోపు ప్రతి గర్భిణీ వివరాలను ఏఎన్ఎం లు నమోదు చేయాలన్నారు. గర్భిణీలకు తప్పనిసరిగా నాలుగుసార్లు చెకప్ కు వచ్చేలా ఏఎన్ఎంలు, ఆశా లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు ఎక్కువగా జరిగేవిధంగా వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెరగాలన్నారు. పరకాలలో ప్రతి నెలా కనీసం 50 ప్రసవాలు, కమలాపూర్ లో 15 ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీల నమోదు ,వారి చెకప్ లు తక్కువ నమెదు తక్కువ గా ఉన్న పీహెచ్సీ ల వైద్యాధికారులను అందుకు కారణాలు అడిగి తెలుసుకుని వాటిని అధిగమించి లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో 1,98,000 టీబీ వచ్చే అవకాశం ఉన్న ఎనిమిది రకముల ప్రజలకు గాను కు గాను 1,17,000 స్క్రీనింగ్ చేయడంతో పాటు 432 పోషణ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలుపగా వీలైనంత త్వరగా అందర్నీ స్క్రీనింగ్ చేసి ఎక్స్రే పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ప్రసూతిఆస్పత్రి, పరకాల,కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలు , పి హెచ్ సి లు సమన్వయం తో పనిచేయాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ లు ఎక్కువగా అవుతున్న ఆసుపత్రిల లో సీ సెక్షన్ ఆడిట్ నిర్వహించాలన్నారు. పోషణ లోపం ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించివారికి అవసరమైనచికిత్స అందించడంతోపాటు తల్లిదండ్రులకు పోషకాహారం సంబంధించిన సూచనలు తెలియజేయాలన్నారు ఈ సమావేశంలో హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, అదనపు డీఎంహెచ్ వో డాక్టర్ మదన్ మోహన్ రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహాన్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, టీబీ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్తేదార్ అహ్మద్, మంజుల, డెమో అశోక్ రెడ్డి, పీహెచ్సీ ల వైద్యాధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని జన్మదిన వేడుకలు....

జనాకర్షణ నాయకునికి వెల్లువిరిసిన జన్మ దిన శుభాకాంక్షలు.....
సాదా...సీదా నడవడిక.... వెనుకకు అడిగేయాని నైజం... మాట ఇస్తే ఎంతటి త్యాగానికి ఐనా సిద్ధం మయ్యే జనం మెచ్చిన నాయకుడు ఎర్నేని.....
సినిమా హాల్ బాబు గా జనం లో అభిమానం.....
పేదల పెన్నిధి గా ప్రజా సేవా కే జీవితం అంకితం చేసిన నాయకునికి అభినందనలు.....
దేవాలయం లో పూజలు.... ఎర్నేని యువ సేన సేవా కార్యక్రమాలు.....
కేక్ కట్ చేసి అభినందనలు అందుకున్న ఎర్నేని......



కోదాడ నవంబర్ 20(వుదయం) : కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు జన్మ దిన వేడుకలు గురు వారా కోదాడ పట్టణం లోని ఆయన నివాసం లో ఎర్నేని యువ సేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యువ సేన ఆధ్వర్యం లో దేవాలయం లో పూజలు నిర్వహించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్ వేడుకల్లో భారీగా పాల్గొని పూల మాలలు బొకే లతో ఎర్నేని కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 5దశాబ్దాలు గా రాజకీయాల్లో ఉంటూ కోదాడ పట్టణ అభివృద్ధి కి బాబు చేసిన కృషి నీ కొనియాడారు. సర్పంచ్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ తో పాటు పార్టీ లో పలు పదవులు చేపట్టి తన దైన శైలి లో పద వులు నిర్వహించి పదవులకు వన్నె తెచ్చారని కొనియాడారు. సినిమా హాల్ బాబు గా జనం లో ఆయన కు ఎంతో అభిమానం ఉందని కోదాడ పట్టానికేకే కాక నియోజక వర్గంలో వ్యాప్తంగా పేరుపొందిన నాయకుడు బాబు అన్నారు. సాదా సీదాగా ఉంటూ , పట్టువదలనీ నైజం, మాట ఇస్తే తప్పకుండా , సహాయం చేసి ప్రజల అభిమానం పొందారని కొనియాడారు. ఎప్పుడు జనంతో మమేకమై జనం మనిషి గా ఉన్న బాబు నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్య లతో ఉండాలని ఆకాక్షించారు. పేదల పెన్నిధి గా, రైతు గా ఎర్నేని వ్యక్తిత్వం ను కొనియాడారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎం నేడే



భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 20 (వుదయం ప్రతినిధి )ఆర్టీసీ సంస్థ ప్రయాణికుల సౌకర్యార్థం డిపోల వారీగా ప్రతినెల డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా కొత్తగూడెం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. ఆర్టీసీ శ్రేయోభిలాషులు, విద్యార్థిని విద్యార్థులు ,వ్యాపార వర్గాలు మరియు అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సంప్రదించవలసిన నెంబర్ 9959225959

## గంజాయి మొక్కలు స్వాధీనం నిందితుడు అరెస్ట్



ఆసిఫాబాద్, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలంలోని శివగూడ గ్రామం, బాబేఝరి గ్రామపంచాయతి పరిధిలో నిషేధిత గంజాయి సాగు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ , ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ల ఆదేశాల మేరకు, కెరిమెరి ఎస్సై మధుకర్ తన సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు.దీనిలో భాగంగా టెకం రాజు శివగూడ గ్రామ నివాసి వద్ద 14 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మొక్కల అంచనా విలువ సుమారు రూ. లక్ష నలభై వేలు ఉంటుందన్నారు.ఈ ఘటనపై నిందితుడిపై సంబంధిత చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసినట్లు కెరిమెరి ఎస్సై మధుకర్ తెలిపారు.జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని ఎస్సై మధుకర్ హెచ్చరించారు.

## డాక్టర్ సంపత్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు..సంకాపురం రాముడు



అలంపూర్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)గురువారం రోజు హైదరాబాద్ లోని వారి నివాసం నందు అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే,ఏఐసిసి కార్యదర్శి,చత్తీస్ గడ్ ఇంచార్జ్ శ్రీ డా.ఎస్.ఎ.సంపత్ కుమార్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పుష్పగుచ్ఛం అందజేసి మా ప్రియమైన మాజీ శాసనసభ్యులకు జన్మదిన శుభాకాంక్షలు! మీరు ప్రజా సేవలో చూపించే అంకితభావం నిజంగా ప్రశంసనీయం ఈ రోజు మీకు సంతోషాన్ని,ఆనందాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను ఈ పుట్టినరోజు మీకు అద్భుతమైన ఆరోగ్యం,ఆనందం శాంతిని తీసుకురావాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో మీ అన్ని లక్ష్యాలు నెరవేరాలని ఆశిస్తున్నాము మీ నాయకత్వం మాకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం మీ పుట్టినరోజు సందర్భంగా మీరు మరింత బలం, జ్ఞానం సంతోషంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను మన ప్రాంత అభివృద్ధికి మీరు చేస్తున్న కృషికి కృతజ్ఞతలు. మీరు మరిన్ని సంవత్సరాలు ఇలాగే ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటూ మరోసారి పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈ జన్మదిన దినోత్సవంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి, చిన్న తాండ్ర పాడు స్టార్ అధినేత వినోద్ కుమార్ కె కె నాగరాజు గోపాల్ కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం పేర గోల్ మాల్.. ప్రజలను మోసం చేస్తున్న అధికారులు



(గద్వాల నవంబర్ 20 వుదయం ప్రతినిధి) గద్వాల ద్విచక్రవర్గంలోని కేటి దొడ్డి మండ లము కొండాపురం గ్రామానికి చెందిన గాజుల కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 2023లో జరిగిన ఎన్నికల మేనిఫెస్టోలో గృహ జ్యోతి పేరుతో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ గృహస్తునుకి ఉచితంగా 200 వందల యూనిట్ల కరెంటును అందిస్తామని, గృహజ్యోతి పథకం పేరు 2024 మార్చి 1 నుంచి అమలులోకి తెచ్చిన ప్రభుత్వం నేడు గృహజ్యోతి పథకంహామీ కేవలం కాగితాలకే పరిమితమైందని సామాన్య ప్రజలతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారని చెప్పడం జరిగింది. ఉచిత విద్యుత్ వాగ్దానం గంగలో తొక్కేసి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని,ప్రజా పాలన అప్లి కేషన్లలో డేటా ఎంట్రీ లో ఆధార్-కస్టమర్ ఐడి లింకులను తప్పుడు ఎంట్రీ చేసేది వారే ఇలా ప్రజలపై భారం మోపేది వారే చివరకు ఓట్లు వేసి మోసపోయేది మాత్రం మాలాంటి సామాన్య ప్రజలకు తప్ప గృహ జ్యోతికి సంబంధిం చిన సమస్యలు తీరడం లేదని మండల అధికారులు పట్టించుకోక పోవడం అర్హులైన సామాన్య ప్రజలకు మాత్రం అధికారులు ముందుండి జేబులను ఖాళీ చేయిస్తు టారు.ఈ సమస్యల నుండి అధికారులు స్పందించి కేటి దొడ్డి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు విద్యుత్ శాఖ అధికారులు కలెక్టర్ స్పందించి ఉచిత కరెంటు అందే విధంగా చూడాలని పత్రికా ముఖంగా కోరడమైనది.

## జూదం కార్యకలాపాలపై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్




ఆసిఫాబాద్, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి)కొమురం భీ ఆసిఫాబాద్ జిల్లాలో జూద కార్యకలాపాలపై కఠిన చర్యలకు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం గురువారం రోజు సాయంత్రం ప్రత్యేక దాడులు నిర్వహించారు.ఆసిఫాబాద్ మండలం గూడెంఘాట్, తుంబపల్లి గ్రామంలో అక్రమంగా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి మొత్తంగా రూ. 9,600/- నగదు, 52 ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితులను మరియు స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.పట్టుబడ్డ వ్యక్తులు:బోయిని భీమయ్య, కొమ్మ మల్లేశ్, పోలగాని కుమార్ వీరు గూడెంఘాట్, తుంబపల్లి కి చెందిన వారు.తప్పించుకున్న వ్యక్తి:పోలగాని సంతోష్,గూడెంఘాట్, తుంబపల్లి.జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ"జిల్లాలో అక్రమ జూద కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. ఇలాంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కొనసాగుతుంది. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని" అన్నారు.ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ రాజు కందూరి, హోంగార్డ్ శేఖర్, స్పెషల్ పార్టీ పోలీస్ కానిస్టేబుల్స్ రాజ్‌కుమార్, కళ్యాణ్, మోసిన్ లు పాల్గొన్నారు.

## జన్నారం పట్టణాన్ని అభివృద్ధి చేయాలి




జన్నారం, నవంబర్ 20(వుదయం విలేకరి) జన్నారం పట్టణాన్ని అభివృద్ధిపరచాలంటూ మండల మున్నూరు కాపు సంఘ నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను కోరారు. గురువారం రోజున వారు ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి జన్నారం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్,రహదారికి ఇరువైపులా మురుగు కాలువల నిర్మాణం వెంటనే చేపట్టి జన్నారం మండలాన్ని అభివృద్ధి చేయాలంటూ వినతి పత్రం అందజేశారు. అలాగే మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాశెట్టి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు లెక్కల మల్లయ్య,సంఘ నాయకులు నాసాని శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్, కస్తూరి భూమన్న, బొడ్డు రాజన్న, భూతం శ్రీనివాస్, పూదరి నరసయ్య, అప్పాలా జలపతి, పూదరి చంద్రమోహన్ లు ఉన్నారు.

### ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ ల పంపిణీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి

గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఇన్చార్జ్ డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కిరణ్మయి చేతుల మీదుగా గురువారం ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా లో మొత్తం 604 మంది ఆశా కార్యకర్తలకు 1212 చీరలు, ఒక్కొక్కరికి రెండు చీరలు చొప్పున పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ద్వారా, వారి వారి పీహెచ్సీల యందు త్వరలో ఆశల అందరికీ యూనిఫామ్ అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసూనారాణి, డిప్యూటీ డెమో మధుసూదన్ రెడ్డి, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, రామాంజనేయులు డిడిఎం గద్వాల అర్బన్ హెల్త్ సెంటర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రయివేట్ స్కూల్ టీచర్ నిర్వాకం.. 3 ఏళ్ళ బాలుడికి గాయాలు



అలంపూర్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలం జూలకల్లు గ్రామంలో ప్రైవేటు పాఠశాలలో ఓ టీచరు తాను అడిగిన ప్రశ్నకు జవాబు ఇవ్వలేదని ఓ టీచరు 3వ క్లాస్ బాలుడిని మోకాళ్లపై నడిపించింది. హృదయ విషాదకర ఈ ఘటన వడ్డేపల్లి మండలం జూలకల్ గ్రామంలో జరిగింది. కొంకలకు చెందిన టీజీ ఉదయ్ కుమార్ జూలకల్లు గ్రామంలోని శారద విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నాడు. అడిగిన ప్రశ్నకు జవాబివ్వలేదని మంగళవారం మండే ఇసుకలో నడిపించడంతో గాయాలయ్యాయి. బుధవారం తండ్రి రంగన్న ఫిర్యాదుతో విచారణ చేపట్టినట్లు ఎంఈఓ నరసింహ తెలిపారు.

### ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ లో గద్వాల విద్యార్థుల ప్రతిభ



గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2025లో గద్వాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17, 18, 19న నిర్వహించిన తెలంగాణ ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో వుషు యుద్ధ కళల పోటీలలో గద్వాల జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలోని కేటగిరి 2 లో సిద్రతుల్ ముంతహా 2 సిల్వర్, అబ్రాజ్ 1 గోల్డ్, 1 సిల్వర్, ఉమర్ 2 గోల్డ్ బహుమతులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా సబ్ జూనియర్ అండర్ 12లోని సండ (ఫైట్) విభాగంలో యాహ్యా అలీ ఖాన్ 1, సబ్ జూనియర్ అండర్ 14 లో మహమ్మద్ సాద్ (బ్రాంజ్), హసనుద్దీన్, ఎండి ఉమర్ (సిల్వర్), ఎండి సాద్ (గోల్డ్) పథకాలు సాధించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

### పొనకల్ సహకార సంఘానికి ఉత్తమ అవార్డు



జన్నారం, నవంబర్ 20(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని పొనకల్ సహకార సంఘానికి ఉత్తమ అవార్డు లభించింది. 72వ ఆలిండియా కో-ఆపరేటివ్ సహకార వారోత్సవాలు పురస్కరించుకొని హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పొనకల్ సహకార సంఘానికి రాష్ట్రస్థాయి అవార్డు లభించింది.దీంతో పాక్స్ చైర్మన్ అల్లం రవి, సీ ఈ ఓ కావటి రాజన్న లు తెలంగాణ సహకార సంఘం యూనియన్ డి సి ఓ సంజీవరెడ్డి,డిసిసిబి చైర్మన్ భూక్యా వెంకన్న,ఎండి అన్నపూర్ణ చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డును అందజేశారు.

## యాస్పిరేషన్ బ్లాక్ ప్రగతి పై సమీక్షించిన నీతి అయోగ్ సీఈఓ





నారాయణపేట నవంబర్ 20(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లాలోని యాస్పిరేషన్ బ్లాక్ పరిధిలోని నర్వ మండలంలో సూచించబడిన వివిధ విభాగాల ప్రగతి పై గురువారం నీతి అయోగ్ సీ ఈ ఓ సుబ్రహ్మణ్యం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. నీతి అయోగ్ సీఈఓ అధ్యక్షతన జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ హాజరు కాగా, నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 47వ కార్యదర్శుల సాధికార కమిటీ సమావేశం నర్వ బ్లాక్ ఇన్నోవేషన్ క్యాటగిరి ప్రాజెక్ట్ ప్రతిపాదనల గురించి వీసీ లో చర్చించారు. వీసీ ద్వారా జరిగిన ఈ సమావేశంలో నర్వ బ్లాక్ లో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, ఉద్యానవన, పశువైద్య విభాగాలలో 12 ప్రతిపాదనలను సమర్పించగా, విద్యా రంగం నుంచి 2 ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. అందులో స్పార్క్- స్కూల్ ప్రోగ్రామ్ ఫర్ ఏ ఐ రెడీనెస్, నాలెడ్జ్ (ప్రాథమిక పాఠశాలల్లో ఏ ఎక్స్ ఎల్ డిజిటల్ ల్యాబ్‌ల స్థాపన),శ్రీ పునరుత్పాదక, పర్యావరణ అనుకూల ఆహారం కోసం సోలార్ (నర్వ కేజీబీవీ లో సౌరశక్తితో పనిచేసే వంటగది) కోసం మొత్తం రూ.1.2 కోట్లు మంజూరు చేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రాజెక్ట్ పూర్తి వివరాలను వెల్లడించారు. వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, యాస్పిరేషన్ బ్లాక్ సమన్వయ కర్త బాలాజీ పాల్గొన్నారు.

## వీరాపూర్ లో అట్టహాసంగా గృహప్రవేశాలు



కరీంనగర్, నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గురువారం అట్టహాసంగా గృహ ప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమాలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి పథకం కింద వీరాపూర్ ను పైలెట్ గ్రామంగా ఎంపిక చేశామని, అందులో భాగంగానే సొంత ఇల్లు లేని నిరుపేదలకు వందశాతం గృహాలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం నలుగురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహాల్లో సుఖశాంతులతో ఆనందకరమైన జీవితం గడపాలని, అన్ని శుభాలే చేకూరాలని ఎమ్మెల్యే అభిలషించారు."సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ" బెజ్జంకి మండలానికి 21విడుతలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. గురువారం వీరాపూర్ గ్రామాలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు బైర సంతోష్, పులి సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు



ధర్మపురి నవంబర్ 20 (వుదయం విలేకరి): పట్టణంలో గురువారం బోయవాడలో లయన్స్ క్లబ్ లయన్ చుక్క. భీంరాజ్ ఆధ్వర్యంలో డయబెటిక్ స్క్రినింగ్ (షుగర్) టెస్ట్ క్యాంపు నిర్వహించగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని షుగర్ పరీక్షలు చేయించుకున్నారు.ఈ క్యాంపుకు సహకరించిన లయన్ డా.రామ కృష్ణ, లయన్, డా.శ్రీనివాస్, అధ్యక్షులు రవి, సెక్రటరీ సర్జరావ్ ట్రెసరర్ శ్రీనివాస్, జి. శ్రీనివాస్, వెంకటేశ్వర్ రావు, హరినాథ్ లకు బోయవాడ వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పూజారికి గాయాలు




జన్నారం, నవంబర్ 20 (వుదయం విలేఖరి) జన్నారం మండలంలోని పైడిపల్లి హనుమాన్ గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రంలోని కేతేశ్వర కంకాలమ్మ ఆలయ పూజారి రేగుంట భూమయ్యకు తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. ఆలయ పూజారి భూమయ్య రోజులాగే మండల కేంద్రంలోని కంకాలమ్మ ఆలయంలో పూజలు చేసి స్వగ్రామమైన లక్షెట్టిపేటకు గురువారం ఉదయం తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు తన మెడలో ఉన్న టవల్ ద్విచక్ర వాహన టైరులో ఇరుక్కోవడంతో ఒక్కసారిగా ఆయన కింద పడిపోయాడు.దీంతో ఆయన తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం అయింది.స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో పూజారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## శక్తి పీఠం సురభి గోశాలలో ఘనంగా కార్తీక దీపోత్సవం



నారాయణపేట నవంబర్ 20(వుదయం ప్రతినిధి)శక్తిపీఠం ఆధ్వర్యంలో కార్తిక అమావాస్యను పురస్కరించుకొని శక్తి పీఠం సురభి గోశాలలో కార్తిక దీపోత్స కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు పూజ,హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ కృష్ణయాజుర్వేద స్మార్త పండితులైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావాసు అగ్నిహోత్రి పురోహిత్ చేతులమీదుగా వేదమంత్రాలతో పూజ, హవనాది కార్యక్రమలు నిర్వహించారు. అనంతరం శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా స్వామి శాంతానంద పురోహిత్ విచ్చేసిన భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనం అందించారు. 7 గంటల నుండి సామూహిక కార్తిక దీపోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు స్వామి వారు తీర్థ ప్రసాద ఫలావితరణ ఇచ్చి భక్తులందరికి ఆశీర్వచనములు అందించారు.

## అయిజ సింగిల్ విండో అధ్యక్షుడికి ప్రశంసా పత్రాన్ని అందజేసిన రాష్ట్ర సహకార యూనియన్ కార్యాలయం


Certificate Of Appreciation

The Telangana Cooperative Union Extends its sincere Appreciation to

Sri / Smt. P.Madhusudhan Reddy, PACS Ieeja, Jogulamba Gadwal Dist

in recognition of your outstanding dedication, exceptional performance and valuable contributions towards the Cooperative Sector.

Your commitment and unwavering support in advancing the goals and values of the Cooperative movement have made a lasting impact and are truly appreciated.

With heartfelt gratitude for outstanding support and active participation in promoting the spirit of cooperation. Your selfless service and dedication have greatly enriched our Cooperative community and inspired others to work together for a better future.

JR/Managing Director

Telangana Cooperative Union Ltd, Hyd



అలంపూర్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని తక్కువ సమయంలో అన్ని ప్రమాణాలతో కూడిన అభివృద్ధిని సాధించిన సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డిని గురువారం నాడు హైదరాబాదు గన్ ఫౌండ్రిలోని రాష్ట్ర సహకార యూనియన్ కార్యాలయంలో శాలువా జ్ఞాపిక ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండోచైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రితం 6 గురు సిబ్బందితో ఆర్థిక ఇబ్బందుల్లో 4 నెలలకు ఒకసారి జీతాలు తీసుకుంటూ ఉన్న సింగిల్ విండోను మాకార్యదర్శి మల్లేష్ సిబ్బంది ఉమ్మడి కృషి వల్ల అభివృద్ధి సాధ్యమైందన్నారు ప్రస్తుతం 23 మంది సిబ్బందితో ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సూపర్ మార్కెట్ వ్యాపారాలు అలాగే స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు తక్కువ వడ్డీతో రైతులకు అందజేస్తూ ఈ ఐదు సంవ త్సరాల్లో ఉద్యో గుల జీతభత్యాలు రవాణా హమాలి ఆఫీస్ నిర్వహణ తదితర అన్ని ఖర్చులు పోగా మొత్తం ₹:2 కోట్ల 18 లక్షల రూపాయల నగదు లాభాల్ని ఆర్జించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అభివృద్ధి చెందిన 15 సొసైటీల్లో ఒకటి గా అయిజ ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం సింగిల్ విండో నిలిచిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు తమ పాలకవర్గం పదవి బాధ్యతలు స్వీకరించే నాటికి ఒక్క కోటి 25 లక్షలు ఇన్ బ్యాలెన్స్ రైతుల నుంచి వసూలు చేసిన సొమ్ము బ్యాంకుకు చెల్లించక పోయిన సొమ్ము) క్లియర్ చేశామన్నారు అలాగే అప్పటికే రెండు కోట్ల 81 లక్షల రూపాయల నష్టాల్లో ఉన్న సొసైటీని ఆనష్టాన్ని ప్రస్తుతం ₹: 25 లక్షల రూపాయలకు తగ్గించామని ఇది తమ పాలకవర్గం మొత్తం సిబ్బంది సమిష్టి కృషి వల్లనే సాధ్యమైందని అందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు.


### పాగుంటా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు





గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) కార్తీక మాసం చివరి రోజు కార్తీక అమావాస్య సందర్భంగా కేటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయాన్నికి గురువారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అఖండ భజనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కన్నుల పండువగా స్వామీ వారి కళ్యాణోత్సవంఅమవాస్య సందర్భంగా పాగుంటా శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాతః కాల పూజలు, అభిషేకం, దీక్షా హోమం, శాంతి హోమం పూర్ణాహుతి, చక్ర స్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అలివేల మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా మంగళ హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమాని నిర్వహించారు.

### ఉద్యోగుల కరువు భత్యం విడుదల చేయాలి




గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు బకాయి ఉన్న అయిదు విడతల కరువు భత్యాన్ని ప్రభుత్వం వెంటనే అందించాలని పీఆర్టీయు తెలంగాణ సంఘం జిల్లా అధ్యక్షుడు తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శి యోగెందర్ లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన మేరకు డిసెంబర్ 9నుంచి నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవంలో పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్చేశారు. అదే విధంగా పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని పీఆర్సీని ప్రకటించాలని, ఉపాధ్యాయుల పాలిట గుదిబండగా మారిన టెట్ నుండి 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయించాలని కోరారు. అలా కాని పక్షంలో మినిమం క్వాలిఫైయింగ్ మార్కులను తగ్గించాలని 35% మార్కులను క్వాలిఫైయింగ్ మార్కులు గా గుర్తించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

### మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



జన్నారం, నవంబర్ 20(వుదయం విలేకరి) మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇలియాస్ అన్నారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులుగా ఎండి ఇలియాస్ నియామకం అయ్యారు.ఈ సందర్భంగా గురువారం రోజున మంచిర్యాలలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ వచ్చేది బీసీల రాజ్యమే అని అన్నారు.నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పినందుకు తీన్మార్ మల్లన్న, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ కొమ్ముల ప్రవీణ్, జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# బిజినెస్



## దేశంలోనే తెలంగాణకు రెండో స్థానం.. లేటెస్ట్ డేటా రిలీజ్

హైదరాబాద్ సహా పలు కీలక నగరాలు రాష్ట్రాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నాయి. తాజాగా ఓ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. త్రీ-వీలర్ వెహికల్స్ విక్రయాల్లో తెలంగాణ ఈ ఘనత సాధించింది. పరిశ్రమల సమాఖ్యా సియామ్ తాజాగా విడుదల చేసిన డేటా ప్రకారం త్రీ-వీలర్ కేటగిరీలో అత్యధికవిక్రయాలు జరిపిన రెండో రాష్ట్రంగా నిలిచింది. ఇక మొత్తంగా చూసుకుంటే ప్యాసింజర్ వెహికల్స్, కమెర్షియల్ వెహికల్స్ సేల్స్‌లో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరం 2025-26లోని జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ప్రయాణికుల, వాణిజ్య వాహనాల విక్రయాల డేటాను సియామ్ విడుదల చేసింది. ఈ రెండు కేటగిరీల్లోనూ మహారాష్ట్ర అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. రెండో త్రైమాసికంలో దేశం మొత్తం 10.39 లక్షల ప్రయాణికుల వాహనాలు విక్రయమయ్యాయి. ఇందులో పశ్చిమ రాష్ట్రాల్లో 3.44 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ తెలిపింది. ప్రయాణికుల వాహనాల కేటగిరీ సేల్స్ పరిశీలిస్తే మహారాష్ట్ర 1,31,822 యూనిట్లతో (12.7 శాతం మార్కెట్ వాటా) అగ్రస్థానంలో ఉంది. రెండో స్థానంలో ఉత్తర్ ప్రదేశ్ 1,00,481 యూనిట్లు (9.7 శాతం వాటా), మూడో స్థానంలో గుజరాత్ 87,901 యూనిట్లు (8.5 శాతం), కర్ణాటక 76,422 యూనిట్లతో నాలుగో స్థానం, కేరళ 69,609 యూనిట్లతో ఐదో స్థానంలో ఉన్నాయి. వాణిజ్య వాహనాల విషయానికి వస్తే 2.40 లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయి. అందులో మహారాష్ట్ర 37,091 యూనిట్లతో అగ్రస్థానంలో ఉంది. 22,491 యూనిట్లతో గుజరాత్ రెండో స్థానం, 19,009 యూనిట్లతో ఉత్తర్ ప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. నాలుగో స్థానంలో తమిళనాడు (18,508), ఐదో స్థానంలో కర్ణాటక (16,743) నిలిచాయి. ఇక బైకులు, స్కూటీల వంటి టూ-వీలర్ సెగ్మెంట్‌కి వస్తే మొత్తం 55.62 లక్షల యూనిట్లు విక్రయమయ్యాయి. ఈ కేటగిరీలో మాత్రం 6,92,869 యూనిట్లతో ఉత్తర్ ప్రదేశ్ తొలి స్థానంలో నిలిచింది. 6,29,131 యూనిట్లతో మహారాష్ట్ర రెండో స్థానానికి పరిమితమైంది. మూడో స్థానంలో గుజరాత్ 4,45,722 యూనిట్లుతో నిలిచింది. ఇక సెప్టెంబర్ త్రైమాసికంలో ఆటో రిక్షాల వంటి త్రీ-వీలర్ వాహనాల సేల్స్ విషయానికి వస్తే దేశవ్యాప్తంగా మొత్తం 2.29 లక్షల వాహనాలు విక్రయమయ్యాయి. ఇందులో దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధికంగా 77,000 యూనిట్లు సేల్ అవడం గమనార్హం.



## ఆడ పిల్లల పేరుపై రూ.3.25 లక్షల కోట్లు జమ



ఆడ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సుకన్య సమృద్ధి యోజన పథకంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. దేశవ్యాప్తంగా పదేళ్ల లోపు వయసు గల ఆడ పిల్లల పేరుపై 4 కోట్లకు పైగా సుకన్య యోజన ఖాతాలు తెరిచారని, వాటిల్లో ఇప్పటి వరకు రూ.3.25 లక్షల కోట్లకు పైగా డిపాజిట్లు చేసినట్లు వెల్లడించారు.భారతీయ సంప్రదాయంలో ఆవులను జీవితం, శ్రేయస్సు, కరుణకు చిహ్నంగా పరిగణిస్తారని అన్నారు. ఎందుకంటే అవి ఈ కుటుంబాల ఆర్థిక, పోషక, సామాజిక శ్రేయస్సుకు సహాయ పడతాయన్నారు. 'పదేళ్ల క్రితం ఆడ పిల్లలకు ఆర్థిక భరోసా కల్పించడం, విద్య కోసం కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన ప్రారంభించింది. ఈ స్కీమ్ ద్వారా మన కుమార్తెలకు అత్యధికంగా 8.2 శాతం వడ్డీ లభిస్తోంది. ఇప్పటి వరకు సుకన్య సమృద్ధి యోజన కింద 4 కోట్లకు పైగా ఖాతాలు తెరిచారు. ఆయా బ్యాంకు అకౌంట్లలో 3.25 లక్షల కోట్లకుపైగా రూపాయలు జమ చేశారని తెలిస్తే మీరు చాలా సంతోషపడతారు.' అని ప్రధాని మోదీ అన్నారు. ఆధ్యాత్మిక గురువు శ్రీ సత్య సాయి బాబాకు ప్రధాని మోదీ నివాళులర్పించారు.ఆయన బోధనలు, సేవలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అనుచరులకు మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా గురువు జ్ఞాపకార్థం రూ.100 నాణెం, పలు స్టాంపులను కూడా పీఎం మోదీ విడుదల చేశారు. పది సంవత్సరాల ఆడ పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని లాంచ్ చేసింది. అమ్మాయిల ఉన్నత చదువులు, పెళ్లి ఖర్చులు తల్లిదండ్రులకు భారం కాకుండా ఈ స్కీమ్ ద్వారా మంచి వడ్డీ రేటు కల్పిస్తున్నారు. ఇందులో కనీస పెట్టుబడి రూ.250 ఉండగా గరిష్ఠంగా ఏడాదికి రూ.1.50 లక్షలు ఇన్వెస్ట్ చేయవచ్చు. 21 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ ఉంటుంది. ఈ స్కీమ్ ద్వారా ట్యాక్స్ బెనిఫిట్స్, అత్యధిక వడ్డీ, పాక్షిక విత్ డ్రా వంటివి లభిస్తాయి. పాప తల్లిదండ్రులు, సంరక్షకులు ఈ ఖాతా తెరవాల్సి ఉంటుంది. ఒక పాప పేరుపై ఒకే అకౌంట్ ఉండాలి. పోస్టాఫీసు లేదా బ్యాంకుల్లో అకౌంట్ తీసుకోవచ్చు. 15 సంవత్సరాల పాటు ఇందులో ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. 21 సంవత్సరాల తర్వాత మెచ్యూరిటీ అవుతుంది. పాప 10వ తరగతి తర్వాత లేదా 18 ఏళ్ల వయసు దాటిన ఉన్నత విద్య కోసం 50 శాతం వరకు విత్ డ్రా చేసుకోవచ్చు. ఒక వేళ 18 ఏళ్ల అకౌంట్ క్లోజ్ చేసి మొత్తం డబ్బులు తీసుకోవచ్చు. ప్రస్తుతం ఇందులో 8.20 మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను కేంద్రం సమీక్షిస్తుంది.

## అనిల్ అంబానీకి మరో భారీ షాక్..



ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌నకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరో గట్టి షాక్ ఇచ్చింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, తాజాగా రూ.1400 కోట్ల విలువైన ఆస్తులను ప్రొవిజనల్ గా అటాచ్ చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.9000 కోట్లకు చేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈడీ తాజాగా జప్తు చేసిన ఆస్తులు నవీ ముంబై, చెన్నై, పూణె, భువనేశ్వర్‌లలో ఉన్నట్లు సమాచారం. అనిల్ అంబానీ నేతృత్వంలోని కంపెనీలలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఈడీ కొంత కాలంగా విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగానే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదే కేసులో గతంలో ఈడీ సుమారు రూ.7500 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసి న విషయం తెలిసిందే. ఇప్పుడు అదనంగా మరో రూ.1400 కోట్ల ఆస్తులను జప్తు చేయడంతో దర్యాప్తు మరింత ముమ్మరమైనట్లు స్పష్టమవుతోంది. ఈ కేసులో విచారణ ఇంకా కొనసాగుతోందని, జప్తు చేసిన ఆస్తుల స్వరూపం, అక్రమ లావాదేవీలతో వాటికున్న సంబంధాలపై త్వరలో మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశం ఉందని ఈడీ వర్గాలు పేర్కొన్నాయి.

## ఈసారి రెపో రేటులో 25 బేసిస్ పాయింట్ల కోత ఉండొచ్చు



వచ్చే నెలలో జరగబోయే భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఎంపీసీ సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ప్రముఖ మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది.ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. కాబట్టి ఆర్‌బీఐ డిసెంబర్‌లో జరిగే సమావేశంలో కీలక రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఫలితంగా ఆర్‌బీఐ నుంచి బ్యాంకులు తీసుకునే రెపో రేటు 5.25 శాతానికి దిగి వస్తుంది. ఈ నిర్ణయం తర్వాత ఆర్‌బీఐ అప్రమత్త వైఖరిని అనుసరించవచ్చని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. తర్వాత మళ్లీ కీలక రేట్లలో కోత నిర్ణయంపై తొందరపడకపోవచ్చు. కానీ, తదుపరి చర్యలు తీసుకునే ముందు ఆర్థిక వ్యవస్థ వృద్ధి, ద్రవ్యోల్బణ తీరును నిశితంగా పరిశీలిస్తుందని తెలిపింది. ఇదే సమయంలో ప్రభుత్వం ఖర్చుల విషయంలో జాగ్రత్త వహించాలని మోర్గాన్ స్టాన్లీ సూచించింది. క్రమంగా కేంద్రం తన రుణ భారాన్ని తగ్గించుకోవాలని, ఇదే సమయంలో పెద్ద ప్రాజెక్టులలో భారీగా పెట్టుబడులు కూడా కొనసాగించడం అవసరమని పేర్కొంది. దీనివల్ల దేశ ఆర్థికవ్యవస్థ వృద్ధిని స్థిరంగా కొనసాగించవచ్చని వెల్లడించింది.

## యాషెస్ తొలి టెస్ట్‌కు ఇంగ్లాండ్ రెడీ..

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాషెస్.. సిరీస్‌కు వేళైంది. నవంబర్ 21 నుంచి పెర్త్ వేదికగా తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.ఏ టెస్టు మ్యాచ్‌కైనా.. ఒకటి రెండు రోజులు ముందుగానే తుది జట్టును ప్రకటించే అలవాటు కొనసాగిస్తున్న ఇంగ్లాండ్.. ఈసారి కూడా అదే పని చేసింది. రెండు రోజుల ముందే పెర్త్ టెస్ట్ కోసం 12 మంది సభ్యులతో కూడిన తుది జట్టును ప్రకటించింది.ఈ మ్యాచ్ కోసం 12 మంది సభ్యులతో కూడిన తుది జట్టును ఇంగ్లాండ్ బుధవారం అంటే నవంబర్ 19న రివీల్ చేసింది. అయితే ఈ జట్టులో ఆ జట్టు యువ సంచలనం, ఐపీఎల్‌లో ఆర్సీబీ ప్లేయర్ జాకబ్ బెథెల్‌కు చోటు దక్కలేదు. స్టార్ పేసర్ మార్క్ వుడ్ గాయం నుంచి పూర్తిగా కోలుకొని తుది



జట్టులోకి వచ్చేశాడు. గత కొంతకాలంగా ఫామ్‌లో లేని ఓలీ పోప్ కూడా ఈ జట్టులో స్థానం సంపాదించాడు. పోప్ స్థానంలో బెథెల్‌కు ఛాన్స్ వస్తుందని అంతా భావించినా.. ఈసీబీ మాత్రం పోప్‌పైనే నమ్మకం ఉంచింది. ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ సైతం ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే ప్లెయింగ్ లెవెన్ మాత్రం ఇంకా ఖరారు కాలేదు. పెర్త్ పిచ్ పేసర్లకు అనుకూలిస్తుందనే అంచనాలు ఉన్నాయి. దీంతో బషీర్.. బెంచ్‌కే పరిమితం కావొచ్చు. భారతకాలమానం ప్రకారం ఈ మ్యాచ్ నవంబర్ 21న ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. కాగా ఇటీవల యాషెస్ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా.. ఇంగ్లాండ్‌పై ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. 2015 నుంచి యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్ విజేతగా నిలవలేదు. మరీ ముఖ్యంగా 2 దశాబ్దాలుగా ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ గెలవలేదు. మరి ఈసారి ఇంగ్లాండ్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందో.

## షాయి హోప్ సూపర్ సెంచరీ వృథా.. విండీస్‌పై కివీస్ థ్రిల్లింగ్ విక్టరీ

వెస్టిండీస్ కెప్టెన్ షాయి హోప్ (109 నాటౌట్) అద్భుతమైన శతకంతో చెలరేగినా జట్టును మాత్రం గెలిపించుకోలేకపోయాడు. న్యూజిల్యాండ్‌తో నేపియర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో కరీబియన్ జట్టు ఓటమి చవిచూసింది.వర్షం కారణంగా 34 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచులో.. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. బ్యాటర్లు ఒక్కొక్కరే పెవిలియన్‌కు క్యూ కట్టడంతో ఒకానొక దశలో 86/5తో ఆ టీం పీకల్లోతు కష్టాల్లో మునిగిపోయింది. ఇలాంటి సమయంలో కంట్రోల్డ్ ఎగ్రెషన్ చూపించిన హోప్.. 42 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. ఆ తర్వాత మరింతగా రెచ్చిపోయిన అతను 66 బంతుల్లోనే శతకం పూర్తిచేశాడు. అతని పోరాటంతో వెస్టిండీస్ 247/9 పరుగుల స్కోరు



సాధించింది. ఛేజింగ్‌లో కివీస్ ఓపెనర్లు డెవాన్ కాన్వే (90), రచిన్ రవీంద్ర (56) ఆ టీంకు అదిరే ఆరంభం అందించారు. అయితే ఆ తర్వాత వచ్చిన యంగ్ (11), చాప్‌మన్ (0), బ్రేస్‌వెల్ (11) ఫెయిలవడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. ఇలాంటి సమయంలో టామ్ లాథమ్ (39 నాటౌట్)కు జతకలిసిన కివీస్ సారథి మిచెల్ శాంట్నర్ (34 నాటౌట్) చెలరేగాడు. రెండు సిక్సులు, 3 ఫోర్లతో ధనాధన్ ఇన్నింగ్స్ ఆడి, మరో మూడు బంతులు మిగిలుండగానే న్యూజిల్యాండ్‌ను విజయతీరాలకు చేర్చాడు. షాయి హోప్‌కు వన్డేల్లో ఇది 19వ అంతర్జాతీయ సెంచరీ. దీంతో వెస్టిండీస్ తరపున అత్యధిక వన్డే శతకాలు చేసిన బ్యాటర్‌గా లెజెండ్ బ్రయాన్ లారా రికార్డును హోప్ సమం చేశాడు. ఈ జాబితాలో యూనివర్స్ బాస్ క్రిస్ గేల్ 25 సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు.

## రోహిత్ స్థానానికి ఎసరు పెట్టిన న్యూజిలాండ్ ప్లేయర్



ఇటీవల నంబర్ వన్ ర్యాంక్‌కు చేరిన హిట్ మ్యాన్..ా జాగా రెండో ప్లేసుకు పడిపోయాడు. న్యూజిలాండ్‌కు చెందిన డేరిల్ మిచెల్.. రోహిత్ ప్లేసును ఆక్రమించాడు. వన్డే బ్యాటర్లలో టాప్ ప్లేస్‌కు చేరుకున్న రెండో న్యూజిలాండ్ బ్యాటర్‌గా నిలిచాడు. ప్రస్తుతం న్యూజిలాండ్, వెస్టిండీస్ జట్ల మధ్య వన్డే సిరీస్ జరుగుతోంది. ఇందులో భాగంగా తొలి వన్డేలో మిచెల్ అద్భుత సెంచరీతో అదరగొట్టాడు. 118 బంతుల్లో 119 పరుగులు స్కోరు చేశాడు. తన కెరీర్‌లో ఏడో వన్డే సెంచరీని కొట్టాడు. దీంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో మిచెల్.. 782 రేటింగ్ పాయింట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. రోహిత్ శర్మ కన్నా ఓ పాయింట్ ఎక్కువ సాధించాడు. ఫలితంగా వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరాడు. ఇక వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరిన రెండో బ్యాటర్‌గా డేరిల్ మిచెల్.. రికార్డు క్రియేట్ చేశాడు. అంతకుముందు 1979లో న్యూజిలాండ్ బ్యాటర్ గ్లెన్ టర్నర్ కివీస్ తరఫున తొలిసారి ఈ ఫీట్ సాధించాడు. తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో అఫ్ఘానిస్థాన్ బ్యాటర్.. జర్దాన్ మూడో స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగు, విరాట్ కోహ్లీ ఐదో ప్లేసులో కొనసాగుతున్నారు. టాప్-10లో ఉన్న మరో టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఓ స్థానం మెరుగుపర్చుకొని 8వ స్థానానికి చేరుకున్నాడు. మిగతా భారత బ్యాటర్లలో కేఎల్ రాహుల్ (16), అక్షర్ పటేల్ (89), హార్దిక్ పాండ్యా (92) టాప్-100లో చోటు దక్కించుకున్నారు.

## భారత్ అంటే అందుకే అంత ప్రేమ..

అంతర్జాతీయ క్రికెట్ వేదికలపై భారత్‌కు మద్దతుగా నిలిచే ప్లేయర్లలో ఇంగ్లండ్ మాజీ ప్లేయర్ కెవిన్ పీటర్సన్ ఒకడు. ఈ విషయంలో అతనిపై తాజాగా ట్రోలింగ్ జరిగింది.ఎప్పుడూ టీమిండియాను సపోర్ట్ చేస్తాడంటూ అతనిపై సోషల్ మీడియాలో విమర్శలు



వచ్చాయి. వీటికి సూటిగా బదులిచ్చిన పీటర్సన్.. తనకు భారత్‌లో ఎప్పుడూ విమర్శలు, అగౌరవం ఎదురుకాలేదని వెల్లడించాడు. తనకు భారత్‌లో లభించే గౌరవం వల్లనే తను భారత్‌కు మద్దతిస్తానని చెప్పుకొచ్చాడు.'నేను ఎప్పుడూ ప్రో-ఇండియాగా ఎందుకు కనిపిస్తానని చాలామంది అడిగారు. నా సమాధానం చాలా సింపుల్. 20 ఏళ్లలో డజన్ల సార్లు నేను భారత్ వెళ్లా. ఇన్నిసార్లలో ఒక్కసారి కూడా అక్కడ అగౌరవం, వెన్నుపోటు వంటి నెగెటివిటీ, చెడ్డవిషయాలు నేను ఎదుర్కోలేదు. ప్రతిసారీ కేవలం ప్రేమ, దయ, మద్దతు, అభిమానం, గౌరవం మాత్రమే ఎదురయ్యాయి. జీవితాంతం ఉండిపోయే స్నేహితులను అక్కడే పొందా. వాళ్లు నా కుటుంబంగా, సోదరులుగా మారారు' అని పీటర్సన్ వివరించాడు. గౌరవం అనేది కష్టపడి సాధించాల్సిందేనని, తను ఏళ్ల తరబడి మంచి క్రికెట్ ఆడి ఆ గౌరవాన్ని పొందానని చెప్పాడు. భారత్‌పై అయినా, ఐపీఎల్‌లో అయినా తన ఆటతోనే ఈ గౌరవం పొందానన్నాడు. అలాగే ఒక దేశంలోని ప్రజలు మన జీవితాంతం పాజిటివ్ అనుభవాలే అందించినప్పుడు, వారికి ఆ ప్రేమను పదింతలు పొందుతారని వివరించాడు. 'భారత్ ముందుగా తన మనసును నాకిచ్చింది. కాబట్టి నా మనసు ఎప్పుడూ భారత్‌కు ఇస్తూనే ఉంటా. ఎప్పటికీ రుణపడి ఉంటా' అని పీటర్సన్ వెల్లడించాడు. ఈ పోస్టు ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇండియన్ అభిమానులు కేపీపై మరోసారి తమ అభిమానాన్ని ఈ పోస్టుకు కామెంట్లు పెట్టి చాటుకుంటున్నారు.

# చక్కని ఆరోగ్యం

## వీరికి తేనె విషంతో సమానం..!

మారుతున్న లైఫ్‌స్టైల్, ఆహారపు అలవాట్ల కారణంగా జనాలు అనేక రకాల ఆరోగ్య సమస్యలను ఎందుర్కొంటున్నారు. అందులో డయాబెటీస్ ఒకటి. ఈ వ్యాధిగ్రస్తులు చక్కెరను తిన కూడదు.. అందుకని వీరు చక్కెరకు బదులు ప్రత్యామ్నాయాల కోసం ఎక్కువగా తేనెను తీసుకోవడం స్టార్ట్ చేశారు. అదే కాకుండా తీనే మన ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేస్తుంది.. అయితే ఇది అందరికీ మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి తేన ప్రమాదకరమని అంటున్నారు. తేనే మన ఆరోగ్యానికి అనేక రకాలుగా మేలు చేసినప్పటికీ వృద్దులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనికి దూరంగా ఉండాలని, వీలైనంతా తక్కువగా తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఎందుకంటే తేనెలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ ఉంటుంది ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఇది మదుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిది కాదు. తేనె, తేనెటీగ పుప్పొడి లేదా



ఏదైనా ఇతర తేనెటీగల సంబంధిత ఉత్పత్తులకు అలెర్జీలు లేదా హైపర్సెన్సిటివిటీ ఉన్నవారు తేనెను నివారించాలి.అలాగే ఇతర ఆరోగ్య సమస్యలకు యాంటీకోగ్యు లెంట్, యాంటీప్లేట్‌లెట్ మందులు తీసుకునేవారు కూడా తేనెను తినకూడదు. ఎందుకంటే ఇది రక్తస్రావం ప్రమాదాన్ని పెంచుతుంది. ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనె ఇవ్వడం అస్సలు ఇవ్వకూడదు. ఎందుకంటే ప్రాసెస్ చేయని తేనెలో తేనెటీగ కుట్టడం, చిన్న కీటకాలు, పురుగుమందులు, రసాయనాలు ఉండవచ్చు, ఇవి పిల్లలలో వాంతులు, వికారం, జ్వరానికి కారణమవుతాయి. కాబట్టి పిల్లలకు తేనెను ఇచ్చేముందు వైద్యులను సంప్రదించండి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం, పురుషులు రోజుకు తేనె వంటి 9 టీస్పూన్ల (36 గ్రాములు) వరకు స్వీటెనర్లను తీసుకోవచ్చు. అలాగే మహిళలు రోజుకు 6 టీస్పూన్ల (24 గ్రాములు) వరకు స్వీటెనర్లను తీసుకోవచ్చు. ఎవరూ అంతకు మించి తేనె తినకూడదని వైద్యులు చెబుతున్నారు.

## చింతపండు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

చింతపండు గురించి చెప్పగానే నోరు ఊరుతుంది. కానీ తీపి, పుల్లని చింతపండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని మీకు తెలుసా? అవును, మీరు విన్నది నిజమే. చింతపండును పోషకాహార నిధి అని కూడా పిలుస్తారు. చింత పండులోని పోషకాలు శరీరానికి అనేక ప్రయోజనాలను అందించడంలో సహాయపడ తాయి. చింతపండును ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఈ సమస్యల నుండి శరీరాన్ని రక్షించుకోవచ్చు. చింతపండు గురించి చెప్పగానే నోరు ఊరుతుంది. కానీ తీపి, పుల్లని చింతపండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని మీకు తెలుసా? అవును, మీరు విన్నది నిజమే. చింత పండును పోషకాహార నిధి అని కూడా పిలుస్తారు. చింతపండులో ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, ఫోలేట్, విటమిన్ సి, విటమిన్లు ఎ, ఇ, కె, బి6, భాస్వరం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫైటోకెమికల్స్, యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందించ దంలో సహాయపడతాయి. చింతపండును ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఈ సమస్యల నుండి శరీరాన్ని రక్షించుకోవచ్చు.చింతపండులో హైడ్రాక్సి సిట్రిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎంజైమ్స్‌ను గ్రహించి కొవ్వు చేరకుండా నివారిస్తుంది. అందువల్ల శరీర బరువు కంట్రోల్‌లో ఉంటుంది. చింతపండు గుజ్జులో ఉండే ఫైబర్ శరీరంలో ఇంఫ్లమేషన్ నివారించి అజీర్ణం, గ్యాస్టిక్ సమస్యలను తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. చింతపండులో ఉండే టార్టారిక్ యాసిడ్ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది శరీరంలో ఉండే హానికారక ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. చింతపండులో యాంటీ-బ్యాక్టీరియల్ మరియు యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంపై ఏర్పడే గాయాలను రూపుమాపడంతో సమర్థవంతంగా పని చేస్తాయి. చింతపండులో ఉండే పొటాషియం రక్తపోటు, హార్ట్‌బీట్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. తద్వారా



గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. చింతపండు రోజూ తీసుకుంటే రక్తహీనత సమస్యను తగ్గించుకోవచ్చు. చింతపండులో ఉండే పోషకాలు రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్‌ను పెంచి ఎర్రరక్తకణాల వృద్ధికి సహాయపడతాయి. చింతపండులో ఉండే యాంటీ సెప్టిక్ గుణాలు ఆస్తమాను నిరోధిస్తాయని తాజా పరిశోధనల్లో తేలింది. ముఖ్యంగా అలెర్జిక్ ఆస్తమాను నివారించడంలో బాగా ఉపయోగపడుతుంది. చింతపండులో ఫైబర్ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించి సీజనల్ వ్యాధులైన జలుబు, దగ్గు బారిన పడకుండా మనల్ని కాపాడతాయి.


## ఇమ్యూనిటీ బూస్ట్ చేసే సీక్రెట్ వెపన్స్!



చలికాలం వచ్చిందంటే చాలు... ఒక్కసారిగా జలుబు, దగ్గు, జ్వరాలు లైన్ కట్టినట్టు వస్తాయి. ఎందుకంటే ఈఋతువులో మన రోగనిరోధక వ్యవస్థ కాస్త బలహీనపడుతుంది.కానీ భయపడాల్సిన పని లేదు! కొన్ని సీజనల్ పండ్లను మీ రోజువారీ ఆహారంలో జోడించడం ద్వారా ఇమ్యూనిటీని గట్టిగా నిల్పొని, ఈ వైరస్‌లను సులువుగా తరిమికొట్టవచ్చు. నిపుణులు ఈ మహమ్మారి కాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.విటమిన్ సి బాంబులుగా పనిచేసే నారింజ, కివీ, దానిమ్మ పండ్లు ఈ సీజన్‌లో మీ బెస్ట్ ఫ్రెండ్స్. ఒక్కో నారింజ తిన్నా రోజంతా కావాల్సిన విటమిన్ సి దాదాపు పూర్తిగా లభిస్తుంది. కివీలో అయితే విటమిన్ సి నారింజ కంటే దాదాపు రెట్టింపు ఉంటుంది! దానిమ్మలోని యాంటీఆక్సిడెంట్స్ శరీరంలోని హానికర ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేస్తాయి. ఈ మూడింటితో పాటు రోజూ ఒక యాపిల్ తింటే ఫైబర్, విటమిన్స్ రెండూ సమపాళ్లలో లభిస్తాయి.చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా ఉంటుంది కాబట్టి విటమిన్ డి లోపం సహజంగానే వస్తుంది. ఈ లోపం ఇమ్యూనిటీని మరింత దెబ్బతీస్తుంది. కాబట్టి ఉదయం 15-20 నిమిషాలు సూర్యరశ్మి తగిలేలా గడపడం, వైద్యుడి సలహాతో విటమిన్ డి సప్లిమెంట్స్ తీసుకోవడం మంచిది. ఇది మీ శరీరాన్ని వైరస్‌ల నుంచి బలమైన కవచంలా కాపాడుతుంది. అంతేకాదు, రోజంతా వేడి వేడి నీళ్లు సిప్ చేస్తూ ఉండటం, అల్లం-తులసి జావ, టమాటా సూప్, చికెన్ సూప్ లాంటివి తాగితే శరీరం హాయిగా వేడెక్కుతుంది, గొంతు కూడా సేద తీరుతుంది. ఈ చిన్న చిన్న అలవాట్లతోనే ఈ చలికాలంలో డాక్టర్ దగ్గరకు పరుగులు పెట్టకుండా ఆరోగ్యంగా, ఉల్లాసంగా గడపొచ్చు!

## కాలేయం ఆరోగ్యానికి ఒక కప్పు కాఫీ

బీపీ, షుగర్ మాదిరిగానే ఫ్యాటీ లివర్ సమస్య కూడా ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తోంది. కాలేయంలో కొద్దిగానే కొవ్వు ఉంటుంది. కానీ ఈ కొవ్వు, కాలేయం మొత్తం బరువులో పది శాతానికి మించి ఉంటే దాన్ని ఫ్యాటీ లివర్‌గా పరిగణిస్తారు.ఇది తీవ్రమైన సమస్యలను కలిగిస్తుంది. ప్రస్తుత లైఫ్‌స్టైల్, చెడు ఆహార అలవాట్లు, అధిక మోతాదులో మద్యం తీసుకోవడం, ఊబకాయం, డయాబెటిస్.. ఫ్యాటీ లివర్‌కు ప్రధాన కారణం అని నిపుణులు అంటున్నారు.ఫ్యాటీ లివర్ రెండు రకాలు.. మద్యపానం కారణంగా వచ్చే.. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్, మద్య పానం కారణంగా వచ్చే ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్‌తో పాటు, మద్యం తాగకపోయినా వచ్చే నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్. ముఖ్యంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ నిశ్శబ్దంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో 'ద లివర్ డాక్' పేరుతో ప్రసిద్ధి పొందిన హెపటాలజిస్ట్ డా. సైర్యాక్ అబ్బీ ఫిలిప్స్ కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ఆయన చెప్పిన చిన్న చిన్న ఆహార, జీవనశైలి మార్పులు పాటిస్తే, ఫ్యాటీ లివర్‌ను నియంత్రించడం, తిరిగి ఆరోగ్యంగా మార్చుకోవడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ఆహారం, జీవనశైలి లివర్ ఆరోగ్యానికి ఎంతో కీలకం. లీవర్‌లోని కొవ్వు సామర్థ్యం అయిన 5 శాతానికి మించి కొవ్వు పేరుకుపోయినప్పుడు ఫ్యాటీ లివర్ అభివృద్ధి చెందుతుంది. కాలక్రమేణా ఇది పోషకాలను ప్రాసెసింగ్, టాక్సిన్ తొలగింపు, రక్తంలో చక్కెర నియంత్రణ వంటి జీవక్రియ విధులకు అంతరాయం కలిగిస్తుంది. మన డైట్‌లో అనారోగ్యకరమైన ఆహారాన్ని దూరం పెట్టి, పోషకాహారం తీసుకుంటే ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చని డాక్టర్ ఫిలిప్స్ అన్నారు. కొన్ని ఆహారాలు ఫ్యాటీ లివర్ ముప్పును పెంచుతాయని డాక్టర్ ఫిలిప్స్ అన్నారు. స్వీట్స్, చక్కెర పానీయాలు ఎక్కువగా తీసుకుంటే లివర్‌లో కణాలలో ఇన్సులిన్ నిరోధకత, కొవ్వు నిల్వ పెరుగుతుంది. ఇది నాన్‌ఆల్కహాల్ ఫ్యాటీలివర్ వ్యాధి ముప్పును గణనీయంగా పెంచుతుంది. భారతీయ వంటకాల్లో కొబ్బరి నూనె, పామాయిల్, వెన్న, నెయ్యి ఎక్కువగా వాడుతుంటాం. అయితే, వీటిలోని సంతృప్త కొవ్వులు లివర్‌లో కొవ్వు పేరుకునేలా చేస్తాయి. లివర్ పనితీరును దెబ్బతీస్తాయి. వీటిని తక్కువగా తీసుకుంటే లివర్ ఆరోగ్యానికి మంచిది అని డా. ఫిలిప్స్ సూచించారు. ఆల్కహాల్ లివర్ దెబ్బతినడానికి అతిపెద్ద కారణాలలో ఒకటిగా ఉంది. ఆల్కహాల్ తక్కువగా తీసుకున్నా లివర్ ఆరోగ్యాన్ని దిగజారుస్తుందని నిపుణులు అంటున్నారు. లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి, ఫ్యాటీ లివర్ ముప్పును తగ్గించుకోవడానికి ఆల్కహాల్‌ను పూర్తిగా విడిచిపెట్టడమే మంచిది అన్నారు. బ్లాక్ కాఫీ లివర్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని డాక్టర్ ఫిలిప్స్ అన్నారు. ఇది లివర్ పనితీరుకు మద్దతు ఇస్తుందని, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తుందని, వాపును తగ్గిస్తుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి. యాంటీఆక్సిడెంట్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలతో సమృద్ధిగా ఉన్న బ్లాక్ కాఫీ ఇన్సులిన్ సెన్సిటివిటీని, మొత్తం జీవక్రియ సమతుల్యతను మెరుగుపరుస్తుంది. రోజూ ఒక కప్పు బ్లాక్‌కాఫీ తాగితే నాన్ ఆల్కాహాలిక్ ఫాటీ లివర్, ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ ముప్పును తగ్గించుకోవచ్చు.



ఆరోగ్యం గ్యారంటీ!

## చలికాలంలో అల్లం టీ మ్యాజిక్..

చలికాలం ప్రారంభమైంది.. రోజురోజుకీ చలి తీవ్రత పెరిగిపోతుంది. ఈ సీజన్‌లో ఒంట్లో వేడిని పెంచే ఆహారం తీసుకోవడం ఎంతో అవసరం. అందులోనే శరీరానికి మేలు చేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. చలికాలం ప్రారంభమైంది.. రోజురోజుకీ చలి తీవ్రత పెరిగిపోతుంది. ఈ సీజన్?లో ఒంట్లో వేడిని పెంచే ఆహారం తీసుకోవడం ఎంతో అవసరం. అందులోనే శరీరానికి మేలు చేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న రోజుల్లో ఉదయాన్నే అల్లం టీ తాగితే శరీరంలో వేడి స్థిరంగా ఉంటుంది. ఇది సాధారణ డ్రింక్ మాత్రమే కాదు, ఒక పవర్‌ఫుల్ నేచురల్ రెమెడీ. అల్లంలో జింజరాల్స్, షోగాల్స్ అనే కాంపౌండ్లు యాంటీ-ఆక్సిడెంట్స్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ ప్రాపర్టీస్ ఉంటాయి. చీదీ× రిసెర్చ్ ప్రకారం, అల్లం యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ-నాయూసియా ఎఫెక్టస్‌తో శరీరాన్ని రక్షిస్తుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సీజనల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతాయి. అల్లం టీ రోజూ తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. అల్లం శరీరంలో వేడిని పెంచడమే కాదు, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు సాధారణం. అల్లం టీలోని జింజరాల్స్ గొంతు నొప్పి, దగ్గును తగ్గించి, శ్వాసకోశ సమస్యలను అరికడతాయి. అల్లం యాంటీ-మైక్రోబయల్ ప్రాపర్టీస్‌తో బాక్టీరియా, వైరస్‌లను చంపుతుంది. రోజూ ఒక కప్ అల్లం టీ తాగితే, ఫ్లూ, జలుబు రిస్క్ 30% తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అల్లంలోని విటమిన్ సి, మెగ్నీషియం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.చలికాలంలో మెటబాలిజం తగ్గుతుంది. గ్యాస్, జీర్ణక్రియ సమస్యలు పెరుగుతాయి. అల్లం జీర్ణరసాలను పెంచి, గ్యాస్‌ను తగ్గిస్తుంది. అల్లం గట్ హెల్త్‌ను మెరుగుపరచి ఉబ్బరం, వికారాన్ని తగ్గిస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ ఎంప్టీయింగ్‌ను వేగవంతం చేస్తుంది. చలికాలంలో హెవీగా ఉండే ఆహారం జీర్ణం చేయడానికి సహాయపడుతుంది.చలికాలంలో రక్తనాళాల్లో బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. అల్లం రక్త ప్రసరణను మెరుగుపరచి, ఆక్సిజన్ సరఫరాని పెంచు తుంది. అల్లం ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గించి, క్లాట్ ఫార్మేషన్ సమస్యను తగ్గిస్తుంది. తరచుగా అల్లం తీసుకోవడంవల్ల రక్తపోటు తగ్గుతుంది. అల్లం శరీరాన్ని వేడిగా ఉంచి, లెథర్జీని అరికడుతుంది. గ్రీన్ టీతో కలిపి అల్లంని తీసుకుంటే చలికాలంలో ఎండ్యూ రెన్స్ పెరుగుతుంది, ఇది థర్మల్ సెన్సేషన్‌ను మెరుగుపరుస్తుంది, శరీరంలో శక్తి స్థాయిల్ని పెంచు తుంది. అల్లం మెన్స్ట్రువల్ క్రాంప్స్, మసల్ సోర్‌నెస్, ఆస్తి యోఆర్థెటిస్ పెయిన్‌ను తగ్గిస్తుంది.



## హెడ్ మసాజ్ చేయించుకునే వారు ఈ విషయాలు తెలుసుకోండి !

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు మన పెద్దలు. కానీ ఇప్పటి జనరేషన్ వాళ్లు ఎవరు కూడా ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టడం లేదు. నచ్చిన ఫుడ్ తినుకుంటూ, ఇష్టం వచ్చిన పనులు చేసేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.ఇక మరి కొంతమంది ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఇలాంటి నేపథ్యంలోనే హెడ్ మసాజ్ తరచూ చేసుకునే వారికి వైద్యులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తల మసాజ్ నిత్యం చేసుకోకూడదని సూచనలు చేస్తున్నారు. దానివల్ల మెదడుపై ఎఫెక్ట్ పడుతుందట. హెడ్ మసాజ్ అనేది చాలా సున్నితమైన అంశం. ఆ మసాజ్ చేసుకునేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు వైద్యులు. కొబ్బరి, ఆర్గాన్ లాంటి నూనెలతో హెడ్ మసాజ్ చేసుకుంటే, మంచి ప్రయోజనం ఉంటుందని అంటున్నారు. మెడకు అతిగా ఒత్తిడి చేయకుండా మసాజ్ చేయించుకోవాలట. మెడపై ఒత్తిడి పెంచితే నాడీ వ్యవస్థ దెబ్బ తినే ప్రమాదం ఉంటుందట. ఇక వైద్యుల సూచనల ప్రకారం, హెడ్ మసాజ్ చేయించుకుంటే తలనొప్పి, ఒత్తిడి, ఆందోళన లాంటి సమస్యలను తరిమికొట్టవచ్చని చెబుతున్నారు. రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుందట. మానసిక స్థితి బాగుంటుందట. జుట్టు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా జుట్టు రాలడం తగ్గిపోతుందని వైద్యులు సూచనలు చేస్తున్నారు.



# సినిమా

## కొత్త మూవీ ప్రకటించిన కళ్యాణి ప్రియదర్శన్




'లోకా చాప్టర్ 1: చంద్ర'తో ఒక్కసారిగా ఫుల్ క్రేజ్ పెంచేసుకున్న హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్.. ప్రజెంట్ బ్యాక్ టు బ్యాక్ మూవీస్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఈ క్రమంలోనే తాజాగా మరో కొత్త ప్రాజెక్టును ప్రకటించింది. మాయ, మానగరం, మాన్స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్ వంటి వరుసగా ఆరు విజయవంతమైన చిత్రాల తర్వాత పొటెన్షియల్ స్టూడియోస్ తమ ప్రొడక్షన్ నెంబర్ 7ను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ఈ చిత్రంలో కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. నాన్ మహాన్ అల్లా ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రలు పోషించనున్నారు. నూతన దర్శకుడు ధీరవియం ఎస్ఎన్‌దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కి జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు. పొటెన్షియల్ స్టూడియోస్ బ్యానర్ పై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. దీనికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్‌లు త్వరలో అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

## కథ చెబుతానని ముద్దు పెట్టుకున్నాడు



నాగిని సీరియల్‌తో భాషతో సంబంధం లేకుండా తెలుగు ప్రేక్షకుల్లో కూడా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది నటి మౌనీ రాయ్. ఇప్పుడు వెండి తెరపై కూడా మెరుస్తూ మెప్పిస్తుంది.ఇదిలా ఉంటే.. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ తనకు ఎదురైన ఓ దారుణ అనుభవాన్ని పంచుకుంది. 'నాకు 21 ఏళ్ల వయసు ఉన్నప్పుడు సినిమా ఆఫర్ల కోసం ముంబైకి వెళ్లాను. అక్కడ ఓ డైరెక్టర్ నాకు కథ చెబుతానని పిలిచి బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు. ఆ సంఘటన నన్ను చాలా కాలం వెంటాడింది. అలా ఎన్నో కష్టాలు, ఒత్తిడి, ట్రోలింగ్స్ ఎదుర్కొని ఈ రోజు ఈ స్టేజ్‌లో నిలబడ్డాను' అని తెలిపింది. అయితే ఆ డైరెక్టర్ పేరు మాత్రం ప్రస్తావించలేదు. కాగా.. మౌనీ రాయ్ బాలీవుడ్‌లో ప్రసిద్ధ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. అలాగే కెజిఎఫ్ సినిమాలోని ఒక పాటతో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఈ బ్యూటీ.. సినిమాలు, సీరియల్స్, స్పెషల్ సాంగ్స్‌తో పాటు ఫ్యాషన్ ఐకాన్‌గా కూడా సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ సంపాదించింది.

## అది నా నంబరు కాదు



ఇటీవలే వాట్సప్‌లో తన పేరు, ఫొటో వినియోగిస్తూ ఓ వ్యక్తి ఫొటోగ్రాఫర్లను మోసం చేస్తున్నాడని.. అలాంటి ఫేక్ అకౌంట్‌ల నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ నటి అదితిరావు హైదరి విజ్ఞప్తి చేశారు. తాజాగా మరో నటి శ్రియ శరణ్ కూడా ఈ నకిలీ వాట్సప్ బారినపడ్డారు. ఆమె ఈ విషయాన్ని ఇన్‌స్టాలో ఓ పోస్ట్ ద్వారా తెలిపారు. ఈ పోస్ట్‌కి "ఈ వ్యక్తి ఎవరో నాకు తెలియదు. దయచేసి ఇలాంటి వారితో చాట్ చేసి మీ విలువైన సమయాన్ని వృథా చేసుకోకండి. ఇలా జరగడం నాకు బాధగా ఉంది. ఇది నేను కాదు.. ఈ నంబర్ నాది కాదు. దురదృష్టం ఏంటంటే.. ఈ వ్యక్తి నా సన్నిహితులతో సహా నేను అభిమానిస్తూ కలిసి వర్క్ చేయాలనుకునే వారికి కూడా మెసేజ్‌లు చేస్తున్నాడు. చాలా వింతగా అనిపిస్తుంది. ఇలా చేయడానికి మీ సమయాన్ని ఎందుకు వృథా చేసుకుంటున్నారు?" అంటూ శ్రియ అందరూ అప్రమత్తంగా ఉండాలనే వ్యాఖ్యల్ని జోడించారు.

## 'పాంచ్ మినార్'పై హైప్ పెంచేస్తున్న హీరో కామెంట్స్



రామ్ కడుముల దర్శకత్వంలో రాబోతున్న లేటెస్ట్ క్రైమ్ కామెడీ నటిస్తున్న ఈ మూవీని గోవింద రాజు ప్రజెంట్ చేస్తుండగా కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై మాధవి, ఎంఎస్ఎం రెడ్డి నిర్మిస్తున్నారు. ఇందులో నుంచి ఇప్పటికే రిలీజైన సాంగ్స్, టీజర్, ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ రాగా.. పాజిటివ్ అంచనాల మధ్య ఈ మూవీ నవంబర్ 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ మీడియాతో ముచ్చటిస్తూ సినిమా విశేషాలు పంచుకున్నారు. 'సినిమాని ఈ ఏడాదిలోనే మొదలుపెట్టాం. ఇది ప్రాపర్ క్రైమ్ కామెడీ. కథ నుంచి బయటికి వెళ్లకుండా జానర్‌కి తగ్గట్టు ప్రతి సీన్‌లోనూ మంచి ఫన్ ఉంటుంది. స్క్రీన్ ప్లే చాలా ప్రత్యేకంగా ఉంటుంది. నాకు కథ వినగానే చాలా నచ్చింది. నిర్మాతలు సినిమాకి కావలసిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూర్చారు. మేము అనుకున్న దాని కంటే చాలా బెటర్‌గా వచ్చింది. పాంచ్ మినార్ ఈ సినిమాలో ఒక కీలక మలుపులో వినిపించే పదం. దాంతో కథ ఇంకో మలుపు తిరుగుతుంది. వినడానికి చాలా క్యాచీగా ఉండే పదం కావడంతో అదే టైటిల్‌గా పెట్టాం. ఉద్యోగం సంపాదించే క్రమంలో ఈజీగా డబ్బులు సంపాదించాలనుకునే ఓ కుర్రాడు ఎలాంటి పరిస్థితుల్లో ఇరుక్కున్నాడు అనేది కథ. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఎంత నలిగిపోతుందంటే చూసే వాళ్ళకి అంత నవ్వొస్తుంది. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్ స్టోరీ. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల ప్రతి కథలో ఒక కొత్తదనం ఉంటుంది. ఏదో కొత్త పాయింట్ చెప్పారు అనే ఫీలింగ్ క్రియేట్ చేస్తుంది. ఈ సినిమాల్లో కూడా అలాంటి ఒక కొత్తదనం ఉంది.

## 'రాజు వెడ్స్ రాంబాయి' మూవీ బంపర్ ఆఫర్..

అఖిల్ రాజ్, తేజస్వి రావు జంటగా నటించిన లేటెస్ట్ మూవీ రాజు వెడ్స్ రాంబాయి. ఓ పల్లెటూరిలో జరిగిన రియల్ లవ్ స్టోరీని దర్శకుడు సాయిలు కంపాటి చాలా గ్రాండ్ గా తెరకెక్కించారు.డాక్టర్ నాగేశ్వరరావు పూజారి సమర్పణలో వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మాణంలో ఈ సినిమా వస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్డేట్స్ మంచి హైప్ తీసుకువచ్చాయి. ఇక నవంబర్ 21వ తేదీన ఈ మూవీ రిలీజ్ కానుంది. ఇలాంటి నేపథ్యంలో ప్రముఖ




ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ కీలక ప్రకటన చేసింది. తమ సంస్థలో వస్తున్న రాజు వెడ్స్ రాంబాయి సినిమా టికెట్ ధరను రూ.99 గా నిర్ణయించింది. సింగిల్ స్క్రీన్ థియేటర్స్ లో ఈ ధర అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేసింది. మల్టీప్లెక్స్ థియేటర్స్ లో రూ.105 గా టికెట్ ధర నిర్ణయించినట్లు ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ వెల్లడించారు. హైదరాబాద్ లో తాజాగా రాజు వెడ్స్ రాంబాయి సినిమాకు సంబంధించిన ఓ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఈ విషయాన్ని అధికారికంగా సాయికృష్ణ ప్రకటన చేశారు. పైరసీని అరికట్టేందుకు మొదటి నుంచి ఈటీవీ విన్ పోరాటం చేస్తోందని తెలిపారు. అందుకే జనాలందరూ పైరసీ మానేసి, థియేటర్ కు వెళ్లేందుకు సినిమా టికెట్ల ధరలు తగ్గించినట్లు స్పష్టం చేశారు.

## మంచి ఆర్టిస్టు రిటైర్ అవుతున్నారు

క్యారెక్టర్ ఆర్టిస్టు తులసి గారు డిసెంబర్ 31 తర్వాత సినిమాలకు స్వస్తి చెబుతానని, ఇకపై నటించబోనని, సాయిబాబా సేవలో కాలం గడుపుతానని ప్రకటించడం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. అసలే ఇప్పుడు నటీమణుల కొరత తీవ్రంగా ఉంది. యాక్టింగ్ చేయడం, చేయకపోవడం ఆవిడ వ్యక్తిగత నిర్ణయమే అయినప్పటికీ మరికొంత కాలం కొనసాగి ఉండాలని మూవీ లవర్స్ అభిప్రాయపడుతున్నారు.



ఇటీవలే విడుదలైన లవ్ ఓటీపీ, కృష్ణలీలలో తులసి నటించారు. ఈవిడ గురించి ఎందుకు ప్రత్యేకంగా చెప్పాల్సి వచ్చిందో తెలియాలంటే తులసి నేపథ్యం అర్థం చేసుకోవాలి.మూడు నెలల వయసప్పుడే 1967లో జీవన తరంగాలులో తులసి మొదటిసారి కనిపించారు. తరువాత ఆరేళ్ళ వయసొచ్చాక తమిళ సినిమా అరంగేట్రంతో చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చారు. చిల్లరకొట్టు చిట్టెమ్మతో తొలి అడుగు పడగా కె విశ్వనాథ్ వరసగా ఇచ్చిన రెండు అవకాశాలు సీతామాలక్ష్మి, శంకరాభరణం బాలనటిగా ఆమె కెరీర్ ని గొప్ప మలుపు తిప్పాయి. అక్కడి నుంచి చాలా హిట్ మూవీస్ చేశారు,. కోతల రాయుడు, న్యాయం కావాలి, ముద్దమందారం, రామదండు, త్రిశూలం, శుభలేఖ వగైరాలు మంచి పేరు తీసుకొచ్చాయి. చంద్రమోహన్ కాంబినేషన్ లో హీరోయిన్ గా నటించిన ముచ్చటగా ముగ్గురు లాంటి సక్సెస్ లు ఆ టైంలోనే దక్కాయి. తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ కలిపి సుమారు మూడు వందలకు పైగా సినిమాలు చేసిన తులసి హీరో హీరోయిన్ల తల్లిగా వదినగా చాలా పాత్రలు చేసి ఇప్పటి ఆడియన్స్ కి దగ్గరయ్యారు తులసి భర్త కన్నడ దర్శకుడు శివమణి.

## హిట్టు 'భాగ్యం' ఇవ్వాల్సింది ఆంధ్రకింగే

హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు అవకాశాలకు లోటు లేదు. ఆఫర్లు వస్తున్నాయి. ఏ ముహూర్తంలో దర్శకుడు హరీష్ శంకర్ మిస్టర్ బచ్చన్ ఛాన్స్ ఇచ్చాడో కానీ అది డిజాస్టర్ అయినా సరే అమ్మడికి మాత్రం దశ తిరిగింది. పెద్ద బ్యానర్లు, స్టార్ హీరోలు తనవైపు చూడటం మొదలుపెట్టారు. అందులో భాగంగానే విజయ్ దేవరకొండ కింగ్డమ్ దొరికింది. భారీ బడ్జెట్ తో సితార సంస్థ నిర్మించిన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలు అందుకోలేదు. ఫ్లాప్ ముద్ర పడింది. తాజాగా విడుదలైన దుల్కర్ సల్మాన్ కాంత సైతం టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎదురీదుతోంది. తమిళంలో ఓకే అనిపించుకున్నా తెలుగులో మాత్రం నిరాశపరిచింది. ఇప్పుడు ఇదే నెలలో రామ్ తో కలిసి ఆంధ్రకింగ్ తాలూకాలో భాగ్యశ్రీ బోర్సే మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ట్రైలర్ చూస్తే నమ్మకం పెట్టుకోవచ్చు అనేలాగే ఉంది. రామ్, ఉపేంద్రల మధ్య ఫ్యాన్ హీరో ఎమోషన్ తీసుకున్న దర్శకుడు మహేష్ బాబు ఏదో కొత్త ప్రయత్నమైతే చేశాడు. సంగీత దర్శకులు వివేక్ మెర్విన్ పాటలు మెల్లగా చొచ్చుకుపోతున్నాయి. చాలా గ్యాప్ తర్వాత రామ్ ఎనర్జీ పూర్తి స్థాయిలో తెరమీద కనిపిస్తోందని ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. కథ పరంగా ఆంధ్రకింగ్ ఉపేంద్ర అయినప్పటికీ తాలూకా అనే పదం రామ్ ని ఉద్దేశించిందే. తన పాత్రే హైలైట్ గా ఉంటుందని చెబుతున్నారు.



ఇక భాగ్యశ్రీ బోర్సేకు తగిన ప్రాధాన్యం దక్కిందని, రామ్ పోషించిన సాగర్ పాత్రకు ఆమెకు మధ్య పెట్టిన లవ్ స్టోరీ కథలో కీలక భాగం పోషిస్తుందట. దీని సక్సెస్ మీద చాలా నమ్మకం పెట్టుకున్న భాగ్యశ్రీకి కాంత ఫలితం నిరాశపరిచిన మాట వాస్తవం. కాకపోతే అందులో ఫస్ట్ హాఫ్ కే హత్యకు గురయ్యే క్యారెక్టర్ అయినప్పటికీ ఉన్నంతలో బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇవ్వడానికి దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ అవకాశం కలిగించాడు. కర్నూలులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో రామ్ మాట్లాడుతూ అందం అభినయం రెండూ ఉన్న నటిగా తన గురించి ఓ రేంజ్ లో ఎలివేషన్లు ఇచ్చాడు. మరి హిట్టు భాగ్యం ఆంధ్రకింగ్ కలిగిస్తాడో లేదో చూడాలి.

# మొంథా తుఫానులో చంద్రబాబు సన్నద్ధత అపూర్వం

- ♦ వరదలు, తుఫానులో పునరావాస కేంద్రాల నిర్వహణ భేష్
- ♦ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఉత్తమ సేవ చేశారు
- ♦ మొంథా తుఫాన్ పోరాట యోధులను సత్కరించిన ఎమ్మెల్యే
- ♦ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కార్తీక వన సమారాధన



అవనిగడ్డ నవంబర్20 (వుదయం ప్రతినిధి): మొంథా తుఫాను సన్నద్ధతలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన శ్రద్ధ అపూర్వమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డ మండలం పులిగడ్డలోని ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో మొంథా తుఫాన్ పోరాట యోధులకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో సన్మానం, కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా తుఫాన్లు, వరదలు ఎదుర్కొంటున్న అవనిగడ్డ నియోజకవర్గంలో తాజా తుఫాన్ సమయంలో తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరూ అభినందనీయులు అన్నారు. గత ఏడాది వచ్చిన భారీ వరదలు, తాజా తుఫాను సమయాల్లో ప్రభుత్వ అధికారులు పునరావాస కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించటానికి ప్రధాన కారణం కూటమి ప్రభుత్వ తోడ్పాటు అని తెలిపారు. గతంలో శిబిరాల నిర్వహణకు అధికారులు ఇబ్బంది పడేవారని, కానీ కూటమి ప్రభుత్వం ముందుగా నిధులు కేటాయించి, అధికారులకు సంపూర్ణ సహకారం అందించటంతో అన్ని పునరావాస శిబిరాలలో అప్పుడు వరద బాధితులు, ఇప్పుడు తుఫాన్ బాధితులు ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. జిల్లాలో సమర్ధవంతుడైన కలెక్టర్ డీకే బాలాజీ ఉండటంతో, ఆయన తన యంత్రాంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని తుఫాన్ సహాయక చర్యల్లో ఎక్కడా ఇబ్బంది లేకుండా చేశారన్నారు. 1969లో వచ్చిన పెను తుఫానులో అవనిగడ్డలో జరిగిన నష్టాన్ని మండలి వెంకట కృష్ణారావు ఫోటోలు తీయించి, విజయవాడ పంపి పత్రికల్లో ప్రచురింపచేయటంతో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు దివిసీమకు వచ్చినట్లు తెలిపారు. 1977ఉప్పెన సమాచారం కూడా అతి కష్టం మీద పత్రికలకు అందించినట్లు తెలిపారు. అభివృద్ధి చెందిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన ప్రసార మాధ్యమాల ద్వారా ఇప్పుడు సమాచారం వేగంగా చేరుతోందన్నారు. మచిలీపట్నం ఆర్డీఓ కే.స్వాతి మాట్లాడుతూ ఉద్యోగులు చేసిన పనిని గుర్తించి సత్కరించే ఎమ్మెల్యే దగ్గర పనిచేయటం తమ అదృష్టం అన్నారు. మచిలీపట్నం డిఎస్పి రాజా మాట్లాడుతూ తుఫానులో ప్రభుత్వ యంత్రాంగం ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని శ్రద్ధగా పనిచేయడంతోనే మంచి పేరు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆర్డీఓ కే.స్వాతి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆకుల శివరామ ప్రసాద్, చల్లపల్లి మండల ప్రత్యేక అధికారి, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆర్.సీ.ఆనంద్ కుమార్, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ అయ్యా నాగరాజు, నాగాయలంక మండల ప్రత్యేక అధికారి ఆర్.ప్రతిభ, కోడూరు మండల ప్రత్యేక అధికారి ఫణి ధూర్జటి, మోపిదేవి మండల ప్రత్యేక అధికారి హాజీ బేగ్, విద్యుత్ శాఖ డీఈఈ నడకుదుటి సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు కే.నాగమల్లేశ్వరరావు, సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ద్రోణవల్లి వనజాక్షి, ముప్పిరిశెట్టి హరనాథ్, విజయప్రసాద్, జే.సౌజన్య కిరణ్మయి, ఎంపీడీఓలు మరియాదేవి, సుధాప్రవీణ్, డీ.సుబ్బారావు, ఆనంద కుమారి, కే.ఎం.చంద్రశేఖర్, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్, ఎంఈఓలు టీవీఎం రాందాస్, జీ.ఎన్.బీ.గోపాల్, లతో పాటు పలువురు ఎంఈఓలు, ఏఈఈలు, వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అనంతరం అందరితో కలిసి ఎమ్మెల్యే కార్తీక వన భోజనం చేశారు.


# లేపాక్షిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- • మంత్రి కందుల దుర్గేష్
- • లేపాక్షికి యునెస్కో శాశ్వత గుర్తింపునకు చర్యలు తీసుకుంటామని, త్వరలో లేపాక్షి ఉత్సవాలు జరుపుతామని వెల్లడి
- • పుట్టపర్తి, లేపాక్షి, కదిరిలోని ప్రఖ్యాత ఆలయాలను టెంపుల్ సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామని హామీ
- • 16 నెలల కాలంలో పర్యాటక రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని స్పష్టం



లేపాక్షి నవంబర్ 20 వుదయం (ప్రతినిధి): లేపాక్షిని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని,యునెస్కో గుర్తింపును శాశ్వతం చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని చారిత్రక లేపాక్షి క్షేత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికంగా కొలువై ఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అద్భుత కళా, శిల్ప సంపదతో అలరారుతోన్న లేపాక్షి క్షేత్రం యునెస్కో తాత్కాలిక వారసత్వ కట్టడాల జాబితాలో చోటు దక్కించుకుందన్నారు. ఇక్కడ దాదాపు 450 -500 ఏళ్ల క్రింద నిర్మించిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయం అద్భుత శిల్ప కళా నైపుణ్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆలయం అణువణువులోనూ అద్భుత గాథ ఇమిడి ఉందన్నారు. పురాణ, ఇతిహాసాలను తెలియజెప్పే విధంగా నాటి శిల్పకళా నైపుణ్యంతో చెక్కిన శిల్ప సౌందర్యం అందరికీ అద్భుత అనుభూతిని కల్పిస్తుందన్నారు. ఇలాంటి ప్రాంతాలను కేవలం సందర్శించడమే కాదు అనుభూతిని ఆస్వాదించే స్థాయిలో పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఎన్నో అద్భుత కట్టడాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని అద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, కదిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, పుట్టపర్తి సత్యసాయిబాబ నిలయంతో పాటు స్థానికంగా ఉండే ప్రకృతి సౌందర్య ప్రదేశాలనన్నింటిని కలిపి టెంపుల్ సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. ఒకరోజు దర్శనానికి వచ్చే పర్యాటకుడు రెండు మూడు రోజులు ఉండేలా చేయాలన్నదే పర్యాటక శాఖ లక్ష్యమన్నారు. ఈ క్రమంలో పర్యాటకులకు వసతి కల్పనకు హోటల్స్, రిసార్ట్స్ ను పీపీపీ విధానంలో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. పలు పర్యాటక ప్రాంతాల్లో ఎకో, టెంపుల్, హెలీ, అగ్రి,అడ్వెంచర్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన సీఐఐ సమ్మిట్ లో రూ.17 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించామని, గడిచిన 15 నెలల కాలంలో రూ. 12 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని మొత్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యాటక రంగంలోనే దాదాపు రూ.30 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రపంచంలోనే ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామన్నారు.

భారతీయ శిల్పకళా వైభవానికి, విజయనగర సామ్రాజ్య నిర్మాణ నైపుణ్యానికి లేపాక్షి క్షేత్రం నిలువెత్తు నిదర్శనమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మీడియాతో ముఖాముఖిలో తెలిపారు. ప్రధానంగా ఆలయ ప్రాంగణంలోని అద్భుతమైన ఏకశిలా నంది విగ్రహం, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గాలిలో వేలాడే స్తంభం,ఆలయ పైకప్పుపై వేసిన అపురూపమైన కుడ్య చిత్రాలు మన పూర్వీకుల గొప్ప సాంకేతిక పరిజ్ఞానాన్ని, కళాత్మక వారసత్వాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించాయని పేర్కొన్నారు. ఈ విలువైన చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించి పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పర్యాటక రంగానికి ఏటా రూ.7 కోట్ల రెవెన్యూ ఇచ్చే హరిత రిసార్ట్స్ స్థానంలో రుషికొండ లాంటి రాజప్రాసాదాన్ని కట్టి పర్యాటక శాఖ రాబడిని దెబ్బతీశారన్నారు. పైపెచ్చు తాము అదనంగా ఏటా కోటి రూపాయలు విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ క్రమంలో పీపీపీ విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసి ఆదాయాభివృద్ధికి



బాటలు వేస్తున్నామన్నారు. అదే క్రమంలో యువతకు ఉపాధి కల్పనకు చొరవ తీసుకుంటున్నామన్నారు. గడిచిన ఐదేళ్లలోని ప్రభుత్వం లేపాక్షి ఉత్సవాలను జరపలేదని తాము త్వరలోనే లేపాక్షి ఉత్సవాలను జరుపుతామన్నారు. ఇప్పటికే తాము పర్యాటకులను ఆకర్షించేలా ఫ్లెమింగో ఫెస్టివల్,అరకు బెలూన్ ఫెస్టివల్, బీచ్ ఉత్సవాలు, విజయవాడలో దసరా ఉత్సవాలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం పుట్టపర్తిలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వలమైన భవిష్యత్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

# మంత్రి నాదెండ్ల చొరవతో- రైతు సమస్య పరిష్కారం

- • ధాన్యం కొనుగోలు సమస్యతో రైతు ఇక్కట్లు
- • సమాచారం అందిన వెంటనే మంత్రి ఎంట్రీ
- • కదిలిన యంత్రాంగం...ఒక్క రోజులో సమస్య పరిష్కారం
- • ఆశ్చర్యం, ఆనందంలో రైతాంగం



అమరావతి నవంబర్20 (వుదయం ప్రతినిధి):రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతు సమస్యల పరిష్కారంపై తనదైన ముద్ర వేశారు. మంత్రి తీసుకున్న చొరవకు యావత్ గ్రామం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలైందంటే అతిశయోక్తి కాదు. కృష్ణాజిల్లా, మొవ్వమండలం, భట్లపెనుమర్రు గ్రామంలో ఒక చిన్న రైతు తాను పండించిన ధాన్యం అమ్ముకునే ప్రక్రియలో అధికారుల సహాయ సహకారాలు లభించక నిన్న తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు. కోతకోసిన ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలి? అనే ఆలోచనలతో అటూ, ఇటూ తిరిగారు. ఈ క్రమంలో తన కష్టాన్ని ఒక వ్యక్తికి చెప్పుకున్నారు. సదరు వ్యక్తి రైతు కష్టాన్ని మంత్రి టీమ్ సభ్యులకు చేరవేశారు. ఈ విషయం ఈరోజు ఉదయం మంత్రి దృష్టికి వాట్సాప్ ద్వారా వెళ్లింది. ఈరోజు ఉదయం 10:15నిమిషాలకు సదరు రైతుకు నేరుగా మంత్రి నుండి ఫోన్...దెబ్బకు రైతు ఖంగుతిన్నాడు. నాకు మంత్రి ఫోన్ చేయడం ఏంటి? అని ఆశ్చర్యానికి గురయ్యాడు. ఇంతకీ అసలు ఏం జరిగింది అంటే..... జాతీయపతాక రూపశిల్పి శ్రీ పింగళి వెంకయ్య జన్మించిన గ్రామం భట్లపెనుమర్రు గ్రామం. ఈ గ్రామానికి చెందిన చలసాని చంటిబాబు అనే చిన్నరైతు 14ఎకరాల్లో వరి పండించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటను మెషీన్లతో కోయించడం ప్రారంభించారు. నిన్న సుమారు 7 ఎకరాల పంట కోయించి, ధాన్యాన్ని ఇంటికి తరలించుకున్నారు. ధాన్యాన్ని రైతు సేవా కేంద్రానికి చేరవేస్తానని, దానిని కొనుగోలు చేయాలని అడగ్గా గ్రామ వ్యవసాయ సహాయక ఉద్యోగి ప్రస్తుతానికి గోనె సంచులు లేవని జవాబిచ్చారు. లారీలు కూడా రావడం లేదని సమయం పడుతుందని సూచించారు. రైతుకు ఏం చేయాలో దిక్కుతోచలేదు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తితో తన సమస్యను పంచుకుని బాధపడ్డారు. ఈ విషయం ఏదో ఒక విధంగా మంత్రి టీమ్ దృష్టికి చేరింది. మంత్రికి ఈ రైతు సమస్య ఈ రోజు ఉదయం వాట్సాప్ ద్వారా చేరింది. రైతు వివరాలన్నీ మంత్రి పరిశీలించి... సదరు రైతు చలసాని చంటిబాబుకి మంత్రి స్వయంగా ఫోన్ చేశారు. మీ సమస్య ఏంటి అండి? అని అడిగారు. రైతు తన గోడు మొత్తం వెళ్లబుచ్చారు. మీరు అధైర్యపడొద్దు..మీకు నేను ఉన్నానని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి మాట్లాడిన అరగంటలో జిల్లా యంత్రాంగం మొత్తం సదరు రైతు చలసాని చంటిబాబుకి వరుసగా ఫోన్లు చేసి సార్ మీ దగ్గరకు వస్తున్నాం... మీ ధాన్యం మొత్తం మేము కొంటాం అని చెప్పడం ప్రారంభించారు. మండల తహసీల్దార్ ఆగమేఘాల మీద గ్రామానికి చేరుకుని రైతు పంట, కావాల్సిన గోనె సంచుల వివరాలు మొత్తం తెలుసుకుని ఈరోజే ధాన్యాన్ని సేకరించేందుకు అవసరమైన చర్యలన్నీ చేపట్టారు. మంత్రికి తన కష్టాన్ని చెప్పుకున్నానని....అధికారులే తన దగ్గరకు వచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని సాటి రైతులకు సదరు రైతు చంటిబాబు చెప్పడం....అధికారులు తన వద్దకు వచ్చి ఇస్తున్న మర్యాదను చూసి గ్రామంలోని రైతాంగం మొత్తం ఆశ్చర్యంలో తలమునకలయ్యారు. ఇదేంట్రా బాబు.....గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు ఇలా వణికిపోతున్నారంటూ ఒకరికొకరు చర్చించుకోవడం మొదలైంది. ఒక సామాన్య రైతు తన కష్టాన్ని మంత్రికి చెబితే...సమస్య ఇలా గంటల వ్యవధిలో పరిష్కారం అయిపోతుందనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు మంత్రి చొరవను అభినందిస్తున్నారు. తమకు ఏ కష్టం వచ్చినా మంత్రి ఉన్నారనే ధైర్యంతో పంటలను ధైర్యంగా కోపిస్తున్నారు. తన కష్టం ఇట్టే పరిష్కారం అవ్వడంతో రైతు చలసాని చంటిబాబు ఆశ్చర్యంలో, ఆనందంలో తలమునకలవుతున్నారు. మంత్రికి ఏమిచ్చినా రుణం తీర్చుకోలేను. చలసాని.చంటిబాబు, రైతు మంత్రి నాదెండ్ల మనోహర్ నాకు ఫోన్ చేస్తారని కలలో కూడా ఊహించలేదు. నేను మంత్రిని మాట్లాడుతున్నాను అనగానే నా ఆనందానికి అవధులు లేవు. నా కష్టం మొత్తం మంత్రికి చెప్పిన తర్వాత...మంత్రి ఇచ్చిన ధైర్యాన్ని మాటల్లో చెప్పలేను. ఏ కష్టం ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పండి...మీకు నేనున్నానంటూ ఒక మంత్రి నాలాంటి చిన్న రైతుకు భరోసా ఇవ్వడం గతంలో మా గ్రామంలో జరగలేదు. జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామ అధికారులు మొత్తం నా దగ్గరకు వచ్చి నా ధాన్యం మొత్తం కొంటామని నాకు అండగా నిలిచారు. నిన్నటి వరకు నా ధాన్యం ఎలా అమ్ముకోవాలి అనే బాధతో, దిగులుతో ఉన్నాను. 24గంటలు తిరిగేలోపు నా ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందంటే నమ్మలేకపోతున్నాను. నా సమస్యపై స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ కి ఏమిచ్చినా రుణం తీరదు. మా కుటుంబం తరపున, మా గ్రామం తరపున మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు.

# పులివెందుల దివ్యాంగుల అలింకో ఉపకరణాల వైద్యశిబిరం విజయవంతం

- ♦ దివ్యాంగుల స్వతంత్ర జీవితానికి వరం
- ♦ సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి



పులివెందుల, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి): అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు కృత్రిమఅవయవాలు, త్రిచక్ర వాహనాలు, శ్రవణయంత్రాలు తదితర సహాయ ఉపకరణాలు వరం లాంటివని, ఒక ప్రదేశం నుండి మరోప్రదేశానికి సంచరించడానికి, ఇతరులతో కమ్యూనికేషన్ కొరకు, తమదైనందిన జీవిత వ్యవహారాలు నెరవేర్చుకునేందుకు సహాయ ఉపకరణాలు ఎంతో ఆసరాగా నిలుస్తాయని, ముఖ్యంగా పాఠశాలస్థాయి విద్యార్థులకు ఇతర విద్యార్థులతో సమానంగా విద్యనార్జించేందుకు ఇవి ఎంతగానో ఉపకరిస్తాయని, ప్రతి విభిన్నప్రతిభావంతుడైన విద్యార్థి ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యకు చేరుకోవాలని సమగ్ర శిక్ష, సహిత విద్యావిభాగం కడప జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి పేర్కొన్నారు. భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారి సంస్థ (అలింకో ) సహకారంతో సమగ్ర శిక్ష, సహిత విద్యావిభాగం ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని రమణప్పసత్రం ప్రాథమిక పాఠశాలలో 18 సంవత్సరాలలోపు దివ్యాంగ విద్యార్థులకు ఏర్పాటుచేసిన సహాయ పరికరాల నిర్ధారణ శిబిరానికి అధ్యక్షత వహించిన రమణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులతో కలిసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. అలింకో కాన్పూర్ కు చెందిన వైద్య నిపుణులు దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన సహాయ పరికరాలకు అర్హులైన వారిని గుర్తించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అర్హులైన దివ్యాంగులకు అతి త్వరలో సహాయ పరికరాల పంపిణీ శిబిరం ఏర్పాటు చేసి ఉపకరణాలను అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈవైద్యశిబిరానికి పులివెందుల నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలోని 200 మందికి పైగా, పాఠశాల విద్యార్థులయిన దివ్యాంగులు, వారికి విద్యాబోధన చేస్తున్న భవిత స్కూల్ రిసోర్స్ టీచర్లు( ఐఈ ఆర్పిలు) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అలింకో సంస్థ వైద్యనిపుణులు, సమగ్ర శిక్ష సహితవిద్య జిల్లా కోఆర్డినేటర్ రమణమూర్తి, పులివెందుల మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడు, దివ్యాంగుల ప్రత్యేక విద్యా సహాయకులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, సమగ్ర శిక్ష సిబ్బంది మమత, నరసయ్య, వివిధ మండలాల సహిత విద్యా రిసోర్స్ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి శత జయంతి ఉత్సవాల్లో భాగస్వామిని కావడం పూర్వ జన్మ సుకృతం

- ♦ మంత్రి కందుల దుర్గేష్
- ♦ పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఘన స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్, సహచర మంత్రులు



పుట్టపర్తి ,నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించే క్రతువులో మంత్రి కందుల దుర్గేష్ భాగస్వామి అయ్యారు. ఏపీ ప్రభుత్వం సత్యసాయి శత జయంతి ఉత్సవాల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలో మంత్రి కందుల దుర్గేష్ సభ్యుడు కావడంతో పరిశీలన బాధ్యతలు చేపట్టి భక్తులకు అందుతున్న ఏర్పాట్లను సహచర మంత్రులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా 23వ తేదీ వరకు పుట్టపర్తిలోనే ఉండి భక్తులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించనున్నారు. మానవాళిలో అధ్యాత్మికత, శాంతి, సమాజసేవను పెంపొందించేందుకు శ్రీ సత్యసాయి చేసిన ప్రయత్నాలను భావితరాలకు అందించే కార్యక్రమంలో పాలు పంచుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు శాంతి భవన్ లో సహచర మంత్రులు ఎస్. సవిత, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్ లు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,పరిటాల సునీత, స్థానిక ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం మంత్రులంతా కలిసి సత్యసాయి బాబ శత జయంతి ఉత్సవాలకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. అనంతరం దగ్గరుండి వేడుకల ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంత్రి కందుల దుర్గేష్ ను ఆప్యాయంగా పలకరించి సంభాషించుకున్నారు. అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంత్రి దుర్గేష్ ను కోరి వినతి పత్రం అందించారు. దారిలో వెళుతుండగా పెదపల్లి గ్రామంలో అయ్యప్ప భక్తులు మంత్రి దుర్గేష్ ను కలిసి ఘనంగా సత్కరించారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ సంతకాల సేకరణ



ఆత్మకూర్ రూరల్ నవంబరు 20 వుదయం ప్రతినిధి ఆత్మకు రూరల్ మండలం రావులకొల్లు గ్రామంలో వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం రావులకొల్లు గ్రామంలో గురువారం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కళ్లగుంట పద్మారెడ్డి, శ్రీను, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ మార్కెట్లో అమ్ముతున్న పాలు దాదాపుగా కల్తీ పాలు అని తేలింది.

ఆత్మకూరు నవంబర్ 20 వుదయం ప్రతినిధిభారతదేశం లో విక్రయించే పాలలో 68.7శాతం కల్తీ జరుగుతుంది వీటిని వాడటం వలన WHO 2025నాటికీ 87శాతం మంది క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చెప్పింది. కల్తీ పాలను నియంత్రించకపోతే భారతదేశం క్యాన్సర్ బారిన పడటం కాయంకేవలం సిటీ లలోనే కాదు ప్రతి పల్లెటూరు లలో ఈ కల్తీ పాల వ్యాపారం చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. యూరియా, పెట్రోలియమ్ ప్రోడక్ట్ లతో తయారు చేస్తున్నారు అక్రమ సంపాదన ధ్యేయం.తనిఖీ చేసిన అధికారులకు కొంత సొమ్ము ముట్ట చెప్పడంతో అధికారులు మౌనం వహిస్తున్నారు.అధికారులె కాదు సామాన్యులు కూడా వీటిని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది.అసలు ఎన్ని పాలిచ్చే గేదెలు.



ఆవులు ఉన్నాయి ఎన్ని పాలు ఉత్పత్తి అవుతున్నాయి ఇన్ని పాలు ఎలా వస్తున్నాయి అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

## ఆత్మకూరును అన్ని రంగాల్లో అభివృద్ధిని అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా. దేవదాయ శాఖ మంత్రి.



ఆత్మకూరు నవంబరు 20 వుదయం న్యూస్ ప్రతినిధి. అధునాతన హంగులతో నిర్మించనున్న మినీ బైపాస్ రోడ్ పనులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్వయంగా పరిశీలించారు.ఆత్మకూరు కు పూర్వ వైభవం కోసం, యువత కలలను సాకారం చేసే దిశగా నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం రామనారాయణరెడ్డి మున్సిపల్ డ్రింకింగ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై విజ్ఞప్తులను స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వారాంత ప్రజా అభ్యర్ధనల స్వీకరణ కార్యక్రమం (PGRS) నిర్వహించారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను మంత్రి స్వయంగా స్వీకరించి, వారికి సంబంధించిన సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో. ఆత్మకూరు ఇన్చార్జి తాళ్ల గిరి నాయుడు, ఆర్డిఓ బీ పావని, నియోజకవర్గ అధికారులు నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఏపీ ఎన్ జి జి ఓ సోసియేషన్ ప్రెసిడెంట్ గా జె.రామసుబ్బయ్య యాదవ్



ప్రొద్దుటూరు, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి) :ప్రొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్ జి జి ఓ సోసియేషన్ ప్రెసిడెంట్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన జె.రామసుబ్బయ్య యాదవ్ ఏకగ్రీవముగా ఎన్నికైన సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రముఖ నాయకులు ఆయన స్వగృహమునకు వెళ్లి శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేసి దుశ్శాలువ, పుష్పగుచ్ఛముతో ఘనంగా సత్కరించి సంబంధిత ఉద్యోగుల హక్కుల సాధన కొరకు నిరంతరము కృషి చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి పదవులు పొందాలని ఆకాంక్షించడమైనది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ,వెంకట కృష్ణయ్య యాదవ్ రాష్ట్ర గౌరవ సలహాదారులునాగమల్ల శంకర్, కడప జిల్లా ఉపాధ్యక్షులు. కాలే దేవానంద్,ముఖ్య సలహాదారులు కురువ పుల్లయ్య,కమిటీ సభ్యులు తెల్లదాల వెంకటరమణ యాదవ్,పెద్దన్న యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో వృద్ధ శరణాలయం ప్రారంభం

ప్రొద్దుటూరు, నవంబర్ 20,(వుదయం ప్రతినిధి) : ప్రొద్దుటూరు మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలలో వున్న వృద్ధ బ్రాహ్మణుల సౌకర్యార్థం అన్ని వసతులు, అత్యంత ప్రేమాప్యాయతలతో సనాతన సాంప్రదాయ ఆచార వ్యవహారాలను పాటిస్తూ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు వారి సౌజన్యంతో శ్రీ అన్నపూర్ణేశ్వరి వృద్ధ శరణాలయం ను స్థానిక టీచర్స్ కాలనీ యందు శుక్రవారం ఉదయం 9 గంటలకు దండపాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శ్రీ కామరాజు దండపాణిచే ప్రారంభిస్తున్నందులకు సంతోషిస్తూ, బ్రాహ్మణ బంధువులందరూ హాజరై తమ అమూల్యమైన సలహాలు, సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయవలసిందిగా కోరిన యీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘం, ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షుడు జీవకళ ధనుంజయశర్మ, కోశాధికారి తాటిపాటి రామగోపాలశర్మ, కార్యదర్శి మైదుకూరు సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మన కడప – స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని పునఃసమీక్షించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి) : కడప నగరంలో "మన కడప – స్వచ్ఛ కడప" కార్యక్రమాన్ని పునఃసమీక్షించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి.కడప కార్పొరేషన్, 28వ డివిజన్ మాచుపల్లి బస్టాండ్ పరిధిలో నిన్న నిర్వహించిన "మన కడప – స్వచ్ఛ కడప" కార్యక్రమం తర్వాత, ఈ రోజు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి మరలా ఆ ప్రాంతాన్ని సందర్శించి శుభ్రత, పౌరసౌకర్యాల నిర్వహణపై పునఃసమీక్ష చేశారు.ఈ సందర్శనలో భాగంగా నిన్న గుర్తించిన చెత్త నిల్వలు, డ్రైనేజ్ క్లాగింగ్, వీధుల శుభ్రత మరియు ఇతర సమస్యలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. అలాగే, ప్రాంతంలో ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు చర్యలను కూడా మాధవి రెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, భవిష్యత్తులో ఇలా అక్రమంగా నిర్మాణాలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.స్థానికులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ, మున్సిపల్ సిబ్బందికి అవసరమైన చోట్ల మరింత శ్రద్ధతో శుభ్రత పనులు కొనసాగించాలని సూచించారు. కడప నగరాన్ని శుభ్రమైన, ఆరోగ్యవంతమైన, అభివృద్ధి దిశగా నిలపడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, "మన కడప – స్వచ్ఛ కడప" కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని మాధవి రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటికరణ మానుకోవాలి

ఆత్మకూరు నవంబర్ 20 వుదయం ప్రతినిధి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం, మానుకోవాలని వైఎస్సార్సీపీ ఆత్మకూరు నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి అన్నారు.జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో బుధవారం పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా అందచేస్తున్న వైద్యం, విద్య రెండింటిని ప్రైవేట్ పరం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు ఆలోచనను మానుకోవాలన్నారు.




సామాన్య ప్రజలకు ఉచిత వైద్యంతో పాటు ఉచిత వైద్య విద్యను అందచేయాలన్న లక్ష్యంతో వైఎస్సార్సీపీ హయాంలో జగనన్న రాష్ట్రంలో సుమారు 17 ప్రభుత్వ వైద్యకళాశాలలను ఏర్పాటు చేశారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని ప్రైవేట్ పరం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యతో పాటు పేదలకు వైద్యాన్ని దూరం చేయాలని చూస్తోందన్నారు.

ప్రజల గొంతును గవర్నర్ కు తెలియచేయాలన్న లక్ష్యంతో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి సంపూర్ణ మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు.

## కుష్ఠు వ్యాధి గురించి అవగాహనా సమావేశం



**డాక్టర్ సాయిచారిత రెడ్డి**

చిలమకూరు, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి) : కుష్ఠు వ్యాధి గ్రస్థులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం చిలంకూరు గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కుష్ఠు వ్యాధి గురించి అవగాహనా సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిలమకూరు వైద్యాధికారి డాక్టర్ సాయిచారిత రెడ్డి నిర్వహించారు. చర్మం పై స్పర్శ లేని మచ్చలు, చేతులనుండి వస్తువులు జారిపోవడం, కనుబొమ్మలు, కనువెంట్రుకలు రాలిపోవడం, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, కాళ్లకు చెప్పులు జరిపోవడం లక్షణాలని,మైకొబాక్టీరియం లేప్రే అనే బాక్టీరియా వలన, వ్యాధి గ్రస్తుడు తుమ్మటం, దగ్గటం వలన వాప్తి చెందుతుందని, లక్షణాలు బయట పడటానికి 3 నుంచి 5 సంవత్సరాలు పడుతుందని తెలిపారు. అంగవైకల్యం రాకుండా మల్టీ డ్రగ్ ట్రీట్మెంట్ ద్వారా చికిత్స ఉందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగమునిరెడ్డి, హెడ్ మాస్టర్ పద్మనాభయ్య, హరికృష్ణ టీచర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, హెల్త్ సూపెర్వైజర్ రవిశంఖరరెడ్డి, సచివాలయం ఆరోగ్య కార్యకర్త గంగా భవాని, శోభ రాణి, ఆశ కార్యకర్త పాల్గొన్నారు

# పోలవరం నిరాశ్రితుల సమస్యలు పరిష్కరించాలి





తెలుగు యువత అధికార ప్రతినిధి గడియస్ రంజిత్ కుమార్ చింతూరు,

నవంబర్ 20 వుదయం : పోలవరం నిరాశ్రితుల సమస్యల పరిష్కరించాలంటూ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని విజయవాడలో వారి క్యాంప్ కార్యాలయంలో కలిసి పోలవరం విలీన మండలాలు కూనవరం మండలం కరకగూడెం పంద్రాజుపల్లి కొత్తూరు గ్రామాలలో ఉన్నపోలవరం R&R ప్యాకేజ్ సమస్యమరియు పోలవరం ప్రాధాన్యత జాబితాలో గ్రామాలను కలిపే అంశంపై మంత్రి కి సోదాహరణంగా వివరించడం జరిగింది ముఖ్యంగా కరకగూడెం గ్రామం గోదావరి వరద ముంపులో ఉంది ప్రతి సంవత్సరం వచ్చేగోదావరి వరదలకు ఈ గ్రామం మునుగుతున్నఈ గ్రామాన్నిపోలవరం కాంటూరు లో ప్రాధాన్యత జాబితాలో చేర్చలేదని వెంటనే ఈ గ్రామాన్ని ప్రాధాన్యత జాబితాలో చేర్చి R&R ప్యాకేజ్ వర్తించేలా చెయ్యాలని కోరడం జరిగింది అదేవిధంగా చినార్కూర్ పంచాయతీలో ఉన్న పంద్రాజుపల్లి గ్రామం పోలవరం మొదటి కాంటూరు 41.15 జాబితాలో ఉన్నప్పటికీ 323 పిడిఎఫ్ లకు 323 పిడిఎఫ్ లు జాబితాలోకి వచ్చినా 235 ఇంటి నివాసాలకు గాను 153 ఇంటి నివాసాలకు మాత్రమే ఇంటి విలువ పరిహారంవారి ఖాతాల్లో జమ అవ్వడం జరిగింది మిగిలిన 83 ఇంటి ఆవాసాలను ఈ 41.15 జాబితా లోకి చేర్చకపోవడం వలన ఇంటి విలువ పరిహారం నిరాశ్రితుల ఖాతాల్లోకి జమ అవ్వలేదు దీని వలన తరచూ గోదావరి శబరి నదులకు వరద వచ్చినప్పుడు ముంపుకు గురి అవుతున్నారు కాబటి మిగిలిన 83 ఇళ్లకు ఇంటి విలువ పరిహారం ఇచ్చి ఆక్కడి నిరాశ్రితులను ఆదుకోవాలని మంత్రి గారిని కోరడం జరిగింది కొండ్రాజుపేట పంచాయతీలో వాల్ ఫర్ పేట గ్రామంలో 58 ఇంటి ఆవాసాలకు 50 ఇళ్లకు ఇంటి విలువ పరిహారం ఇవ్వడం జరిగింది మిగిలిన 8 కుటుంబాలను కొత్తూరు గ్రామంలో కలపడం వలనవరద ముంపుకు గురి అయ్యే ఈ 8 ఇళ్లకు పరిహారం రాక ఇబ్బంది పడుతున్నారని ఈ 8 ఇళ్లకు ఇంటి విలువ పరిహారం వచ్చేలా చెయ్యాలని మంత్రి ని కోరడం జరిగింది ఈ సమస్యలు విన్నమంత్రి రామానాయుడు వెంటనే స్పందించి ఈ 41.15 కాంటూరులో ఉన్న గ్రామాలలో ఉన్న R&R ప్యాకేజ్ సమస్యను తక్షణం పరిష్కారం అయ్యేలా చెయ్యాలని అధికారులకు ఆదేశిస్తూ పోలవరం ప్రాధాన్యత జాబితాలో కరకగూడెం గ్రామాన్ని చేర్చేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది

ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ నూప వెంకన్నబాబు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు కరక రాజులు కరకగూడెం గ్రామ కమిటీ అధ్యక్షుడు కరక సాంబు పాల్గొన్నారు అదేవిధంగా పంద్రాజుపల్లి గ్రామం నుండి కట్టం రమేష్ గొర్రె కన్నయ్యబొడ్డు రమేష్ బొగ్గ వీరబాబు పండ రాము తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సుభిక్షం కోసం గద్దె



విజయవాడ 20 వుదయం న్యూస్ బ్యూరో:– కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ శుక్రవారం ఉదయం మొఘలరాజ్‌పురం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ పురోహితుల ఆశీస్సులు తీసుకున్న ఆయన మాట్లాడుతూ——ప్రజల అభ్యున్నతే తమకు ప్రధాన ధ్యేయమని, కార్తీకమాసం పవిత్ర ఘడియల్లో చేసే శివారాధన రాష్ట్రానికి శాంతి, శ్రేయస్సులు తెస్తుందనే నమ్మకం ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ఒక ఆదర్శ సమాజం ఏర్పడే విధంగా కృషి

**ఎన్ఎస్ మొహిద్దీన్**



ప్రొద్దుటూరు, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి) : స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలో గురువారం ఉదయం జమాఅతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో, స్థానిక జిన్నారోడ్ లోని జమాఅత్ కార్యాలయం లో పత్రిక విలేఖరుల సమావేశంలో జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు ఎన్ఎస్ మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో స్వార్థం పెరిగిపోవడంతో ప్రజలకు తమతమ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి అని , ఇరుగు పొరుగు వారి గురించి ఆలోచించే వారు కరువయ్యారని తెలిపారు .కనుక ఈ దృష్ట్యా జమాఅతె ఇస్లామిహింద్ "పొరగు వారి హక్కులు" అనే నినాదంతో 21-11-2025 తేదీ నుండి 30-11-2025 తేదీ వరకు 10రోజుల ఒక దేశ వ్యాప్త ఉద్యమం నిర్వహిస్తున్నది అని తెలిపారు.ఈ పదిరోజులు తమ క్యాడర్ డోర్ టు డోర్ కార్యక్రమాలు, కరపత్రాలు ద్వార వాల్ పోస్టర్ల ద్వార ,సోషల్ మీడియా ద్వార , లఘు చిత్రాల ద్వార పొరుగు వారి హక్కులను తెలపడం జరుగతుందని తద్వారా ఒక ఆదర్శ సమాజం ఏర్పడే విధంగా కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉద్యమ కరపత్రాలను, వాల్ పోస్టర్లు, ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో జమాఅత్ పట్టణ అధ్యక్షులు జనాబ్ షఫివుల్లాహ్, కడప జిల్లా అధ్యక్షులు జనాబ్ రహమతుల్లాహ్, స్థానిక ఉద్యమ కన్వీనర్ అబ్దుసమద్ , తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయండి...

కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) దేశ నిర్మాణ దిశగా యువతలో స్ఫూర్తిని నింపుతున్న సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ కోరుట్ల కు సంబంధించిన తేదీ 22 11 2025 ఉదయం 9 గంటలకు కోరుట్ల మినీ స్టేడియం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బయలుదేరి నంది కమాన్ చౌరస్తా కార్గిల్ చౌరస్తా శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ గాంధీ రోడ్ మీదుగా కోరుట్ల మినీ స్టేడియం ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగుతుంది

## సిఎం మాటల్లో వాస్తవం లేదు..పచ్చి అబద్ధాలు

**కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి**



వేంపల్లె, నవంబర్ 20, (వుదయం ప్రతినిధి) సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ఏపి సిఎం చంద్రబాబు మాటల్లో వాస్తవం లేదని, పచ్చి అబద్ధాలని కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. జిల్లా పర్యటన సందర్భంగా సిఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. ప్రధానమైన మూడు హామీలు ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఆర్థిక సహాయం, అలాగే ఆడబిడ్డ నిధి కింద 19–59 ఏళ్ల మధ్య ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ల ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 17 నెలలైన అమలు చేయలేదన్నారు. వీరిని నమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని, ఇంత వరకు అతిగతి లేదన్నారు. అయితే సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని, ప్రతి హామీని అమలు చేశామని చెప్పడం విడ్డూరం కాక మరేమిటి అని ప్రశ్నించారు. అంతేకాకుండా రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, ఈ పరిస్థితుల్లో తనకు సహకరిస్తే రైతులు మీసం మెలివేసేలా చేస్తానని సిఎం చంద్రబాబు చెప్పడం విడ్డూరమన్నారు. రైతు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సున్నావడ్డీ, పావలావడ్డీ పథకాన్ని నీరుగార్చారన్నారు. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని, యూరియా కొరత తీవ్రంగా ఉందని వాపోయారు. సబ్సిడీ విత్తనాలు సకాలంలో అందడం లేదని, వ్యవసాయం దండగ అనే పరిస్థితి నెలకొందన్నారు. అన్నదాత సుఖిభవ పథకం పంచ పాండవులు మంచం కోళ్లలా తయారైందన్నారు. ఆ పథకంతో ఆర్థిక పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా రైతులు, ప్రజలకు, వివిధ వర్గాలకు న్యాయం చేయాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని సూచించారు.

## ఏలూరు జిల్లా జాప్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ

ఏలూరు నవంబర్ 20 వుదయం ప్రతినిధి: జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ( జాప్ ) ఏలూరు జిల్లా కమిటీ ని సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్ కె.నరసింహారావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నారాయణ, డి మధుబాబు , జనరల్ సెక్రటరీగా డి సాయి మనోజ్, జాయింట్ సెక్రటరీలుగా కానుమోలు సుబ్రహ్మణ్యం, ఎల్ ఎల్ ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ గా సోమేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి రాఘవయ్య , ఎంపిక కాగా మరో నలుగురు ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా నియమితులయ్యారు. ఎంపికైన కార్యవర్గమంతా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘపటిష్టతకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, క్షేత్రస్థాయిలో విలేకరులు పడే ఇబ్బందులు తొలగించడానికి కృషి చేస్తామని, తెలిపారు. అనంతరం సభ్యుల హర్షాతి రేఖాల మధ్య కేకు కట్ చేసి ఒకరికి ఒకరు అభినందనలు తెలియజేశారు. తమ ఎన్నికకు ఆమోదం తెలిపిన, సహకరించిన జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కి, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ కి కృతజ్ఞతలు తెలియజేశారు.



Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.